Published from Tirupathi

PRGI NO:APTEL/25/A2316

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




**తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా దుర్గమ్మ**

అలంకృత అమ్మవారిని దర్శించుకునేందుకు క్యూలైన్లలో భక్తులు

2

తిరుపతి | సంపుటి:01 | సంచిక:19 | మంగళవారం | సెప్టెంబరు 23, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :12 | వెల: 3 రూ

Tirupathi | Vol.No.01 | Issue No.19 | Tuesday | 23 September 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 12 | Rs 3\-

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru , Tirupathi Circulated at AndhraPradesh & Telangana



నా తెలంగాణా అని నడి వీధుల్లోకి వచ్చింది... నేడు నా మరణం ఆసన్నమైంది అంటోంది.. నాకెవ్వరూ న్యాయం చేయలేదని నలిగిపోయింది...కుమిలిపోతుంది... నా మరణాన్ని నేటి రాజకీయాల కోసం వాడద్దని అంటూ... నేను నిరామయంలో వెళ్లే పరిస్థితి లేదంది.. నా త్యాగం నిలువెళ్ల గాయలని నింపిందని ... బ్రతికి ఉన్నప్పుడు పరామర్శ లేదు... చచ్చాక చావును వాడుకో వద్దని హితవు పలుకుతూ... ఇదే చివరి అక్షరాలంటూ ఆవేదన తో... మాజీ డీఎస్పీ నళిని లేఖ...

# తెలంగాణ తల్లిలో మార్పులు తెచ్చారు..

## తెలంగాణ కోసం తల్లడిల్లిన తల్లిని ఏమార్చారు...



(రామమోహన్ రెడ్డి)

తెలంగాణ తల్లి కన్న బిడ్డల కోసం తన బిడ్డలను లెక్క చేయక ఎన్నో తిప్పలు పడి తనువు చాలించే స్థాయికి వచ్చింది ఓ తల్లి.నాలుగు కోట్ల తెలంగాణ బిడ్డల కోసం నమ్మి అప్పగించిన ఉద్యోగం కూడా పక్కన బెట్టి న్యాయం కోసం నడి వీధుల్లో కి వచ్చింది ఓ నారీ శక్తి.నాటి ,నేటి రాజకీయ నాయకుల నయవంచన ఆలోచన చేయకుండా కష్ట పడి సాధించి తెచ్చుకున్న ఉద్యోగాన్ని నామ మాత్రం గా వదిలి నా తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కావాలని అంటూ గల్లీ నుంచి ఢిల్లీ వరకు నిద్రలేని రాత్రులు గడిపి నిలువెల్ల గాయాలపాలై నేడు ఆనాటి స్మృతులను గుర్తుచేసుకుని జ్ఞానం వైపు ఉన్నా గతం తాలూకు బాధ ఆవేదన,నయవంచన, నాటి పాలకుల స్వార్థం అన్ని ఆమె ఆనందమైన ,అందమైన జీవితాన్ని అవిరిచేసాయి.ఆమె కుటుంబానికి తీరని వ్యధను తెచ్చిపెట్టినా కూడా ఆధ్యాత్మిక వైపు అడుగులు వేసి యజ్ఞబ్రహ్మ అని తనకు తాను మార్పు చెంది ఈ రోజు మృత్యువుతో పోరా మహా మృత్యంజయ మహా మంత్రాన్ని జపిస్తూ ఈ మానవ సమాజంలో ఉంది.

మిగతా 2లో




# క్రమశిక్షణ,నిబద్ధతతోనే ఈ స్థాయి...

❖ఐదు వేళ్ల సిద్ధాంతమే ఈ విజయం.. ❖వరుణ్, వర్సల ప్రణాళికలు ఎంతో ఉపయోగం... ❖అమరావతిలో అద్భుత నిర్మాణానికి భూమిపూజ చేశాం.. ❖విశాఖ తీరాన మరో హోటల్ నిర్మాణం జరుగుతోంది... ❖వ్యాపారం తో పాటు సేవా కార్యక్రమాలు ఉన్నాయి.. ❖వైద్యం కూడా అందు బాటులో ఉంది.. ❖ఉచితం అంటే దుర్వినియో గం ఆవుతుందని .. ❖మా లక్ష్యం 2050 కి 25 వేల కోట్ల టర్నోవర్... ❖మీడియా సమావేశంలో వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభుకిషోర్,ఎండి వరుణ్,వర్స

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ: క్రమశిక్షణ నిబద్ధతతోనే 75 వసంతాల సుదీర్ఘంగా ప్రయాణం సాగుతోందని వరుణ్ గ్రూప్ చైర్మన్ ప్రభు కిషోర్ అన్నారు.సోమవారం విజయవాడ నోవాటేల్ హోటల్ లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన తమ సంస్థ 76 వసంతాల వేడుక వివరాలను పంచుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన తండ్రి కేశవరావు చౌదరి 1950వ సంవత్సరంలో జెటూర్, రాయల్ ఎంఫీల్డ్ తో పద్మజ ఆటోమొబైల్స్ ప్రారంభించిన సంస్థ క్షమేపి ఎదుగుతూ ఎన్నో ఆటంకాలు,

మిగతా 2లో

# పాలనలో డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్

2




సాంకేతికతతోనే ప్రజలకు పాలన మరింత చేరువ

వాట్సప్ గవర్నెన్స్ ద్వారా ఏపీలో 751 పౌరసేవలు

విశాఖలో జరిగిన 28 వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సులో సీఎం చంద్రబాబు

## విజయవాడ,విశాఖ మెట్రో రైల్ టెండర్లలో పాల్గొనేందుకు జాయింట్ వెంచర్స్ కు అవకాశం

❖ప్రీ బిడ్డింగ్ మీటింగ్ కు హాజరైన కాంట్రాక్ట్ సంస్థల నుంచి వచ్చిన వినతిపై ఈ నిర్ణయం ❖ఫేజ్ -1 లో విశాఖలో 46.23 కిమీ,విజయవాడలో 38 కిమీ మేర మెట్రో సివిల్ పనులకు అంతర్జాతీయ టెండర్లు పిలిచాం ❖విశాఖ మెట్రో టెండర్లకు అక్టోబర్ 10,విజయవాడ మెట్రో టెండర్లకు అక్టోబర్ 14 వ తేదీ గడువు

2

## సామాన్య భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

అమ్మవారిని దర్శించుకున్న రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత



ప్రజాభూమిప్రతినిధి, విజయవాడ:- రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న స్త్రీ శక్తి పథకం విజయవంతంగా అమలవుతున్న నేపథ్యంలో ఈ ఏడాది భక్తుల సంఖ్య 20 లక్షల వరకు ఉండవచ్చని రాష్ట్ర హోం శాఖ మంత్రి వంగలపూడి అనిత అన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్స వాల్లో భాగంగా తొలి రోజు బాలా త్రిపుర సుందరి దేవిగా దర్శనమిచ్చిన

మిగతా 2లో

# కనకదుర్గమ్మ క్షమించమ్మా...!



మీడియా అంటే అంత చులకన అయ్యిందా... ఎవరు అసలు... ఎవరు నకిలీ.. అమ్మవారి పాసులలో అంతా సక్రమంగా జరిగిందా...

ఆయన ప్రసాదం అందరికేనా. ..కొందరికేనా..



అక్కడ ఆయనదే ఆధిపత్యం.. అనాదిగా ఆయనే బాస్... ఆయనను ప్రశ్నిస్తే అహం డెబ్బతింటది...ఆయన చేసిందే శాసనం

ఆయ్యా కలెక్టర్ గారు...ఈ అన్యాయం చూడలేరా... ప్రసాదమా నీకు రారు సాటీ మరెవ్వరూ... పేరు ఒకరిది...పెత్తనం ఒకరిది.. సమాచార శాఖ అంటే ఇలానే ఉంటుందా... సీపీ గారు పరిశీలించండి సారు ఓ సారి...

(రామమోహన్ రెడ్డి)

దేవుడు వరమిచ్చిన పూజారీ వరమివ్వలేదన్న చందంగా బెజవాడ సమాచార శాఖ అధికారుల తీరు ఉందని చెప్పక తప్పడం లేదు. ఎందుకిలా అనవలసి వచ్చిందని అంటే విజయవాడ కనకదుర్గమ్మ దసరా శరన్నావాత్రి ఉత్సవాలు రాష్ట్ర పండుగగా అత్యంత వైభవంగా నిర్వహించ తలపెట్టారు రాష్ట్ర ప్రభత్వ పెద్దలు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేసానుసారం జిల్లా కలెక్టరేట్ డా లక్ష్మీశ, నగర పోలీసు కమిషనర్ రాజశేఖర్ బాబు లు అనేక పర్యాయాలు దుర్గమ్మ దర్శనానికి వచ్చే భక్తులకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా ఏ వ్యవస్థ నుండి సమస్యలు తలెత్తకుండా ఉండేందుకు అహర్నిశలు కృషి చేస్తూనే ఉన్నారు .మీడియా పై కూడా ఎంతో విశ్వాసం ఉందని అమ్మవారి ఉత్సవాలు ఘనంగా జరిగేలా మీడియా పాత్ర కీలకమని పదే పదే చెప్పుక రావడం జరిగింది.కానీ మీడియా లో ఎవరు అసలు,ఎవరు నకిలీ అన్న కోణంలో సమాచార శాఖ అధికారుల చేతివాటం పై ఉన్నతాధికారులు క్షుణ్ణంగా పరిశీలన చేయలేక పోయారు.

మిగతా 2లో

# అడుగడుగునా పాపాలే..!

చేస్తున్నావా దానం..అదొక ప్రదర్శనంనీ గొప్పకి నిదర్శనం ఇచ్చేటప్పుడు ఓ ఫోటో నలుగురూ చూస్తున్నారా లేదా అంటూ నువ్వు చూస్తావు అటో ఇటో..అదోఅందులోనూ కైంకర్యంఏం జరిగినా..ఎంత మింగినాదేవుడు రాడనేగా ధైర్యం..!ఇదేనా పారంపర్యం?జన్మంతా డబ్బు యావవ్యాపారమైనా..వ్యవహారమైనా.. ఉద్యోగమైనా..గ్రాసం ఎలాగైనాచేసేది మోసమేనా..?పొద్దున లేస్తే దగాపొద్దు పొడిస్తే చీకటిబజారు ఎగాదిగా.. సంపాదనే ముందు అనుబంధాలు నిర్లక్ష్యం..అన్నను ముంచైనా తమ్ముడిని తుంచైనాకోటాని మించి నీ వాటాతీరా ఆస్తి వచ్చాకఅమ్మకి నాన్నకే చెప్పేస్తావు టాటా..వారికి వృద్ధాశ్రమంనీ బ్రతుకు పాపతా పాల..పటాటోపాల మిశ్రమం..! నువ్వు చేస్తున్నది ఉద్యోగమాఅధర్మానికి ఊడిగమా..పని చేస్తే లంచం.. ఆ సొమ్ముతో రక్తసిక్తం కాదానీ కంచం..?తొడిగేది నల్లకోటున్యాయానికి లోటుఅవతలోడు నడిరోడ్డుపై నలుగురిని చంపేసినాశిక్ష తప్పించేస్తానని తీసుకుంటావు వకాల్తాఅక్కడి నుంచి న్యాయదేవతనేకొట్టించేస్తావు బోల్తాఆ సొమ్ము నీకు అరిగేదాఆపై ఎన్ని గుడులకువెళ్ళినా నీ పాపం తరిగేదా?పవిత్రమైనది వైద్యవృత్తిఇప్పుడు వైద్యం రోగికి పీక మీద కత్తి..లక్షలు మింగి ఆపరేషన్అవసరం లేకపోయినాభయం పెంచి పరేషాన్..ఇదంతా మనుషుల ప్రాణాలే ఫణంగా తెల్లకోటుఅమలు చేసే భీకర మిషన్..!ఇక ఖాకీల విధి..హతవిధీ..తలపై టోపీ.. కళ్ళలో క్రౌర్యంచేతిలో లాఠీ..చేసేదంతా లూటీచేను మేసే కంచె..వెన్నుదన్నుగా రాజకీయ నాయకుడి పంచె..!ఈ మొత్తం అవకరానికి మూలం కన్ను మూసుకుపోయిన అధికారం..అదే అపకారం.. ఓటు కోసం అక్రమాలుగెలిచాక దురాక్రమణలుతన సౌకర్యం కోసం..కైంకర్యం కోసంఅందరి అక్రమాలకూపర్మిషన్..ఇస్తే చాలు కమిషన్..అన్నిటా ఆధిపత్యం అధికారమిచ్చిన పైత్యంఅసలు రాజకీయమంటేనేచెప్పలేని అఘాయిత్యంఇది నగ్నసత్యం..! ఇన్ని అవతారాల్లో ఇంత చేస్తున్న ఓ నరుడా..చివరికి దశావతారుడినే చేస్తున్నావుగా నీ అవినీతి..అక్రమాలకు ఓ బెర్ముడా..ఆ దేవుడి పేరునా దందాపండగొస్తే చాలు చందాకృష్ణా ముకుందా అంటూకొడతావు ఉట్టి..నీ ఇంట వైభోగాలు పెంచుకుంటావు ప్రజల పొట్టకొట్టి..చవితికి పెద్దపెద్ద గణపతి బొమ్మలేనీ రాబడులు..నీ రాజకీయ భవితకు పెట్టుబడులు..! వివిధ రూపాల్లో నువ్వు చేసిన.. చేస్తున్నపాపాలకు ప్రతిరూపాలేవిలయ రూపంలో ముంచుకొచ్చిన సునామీ..ప్రళయభయంకరంగా కమ్ముకొచ్చిన హుదూద్..ఒకనాటి కలరా కాటైనానిన్నమొన్నటి కరోనా చేటైనా..నీది పాపాల మత్తు..ఆ లీలావినోదుడిది ఊహకందని మహత్తుఅర్థం కాని గమ్మత్తు..!చేసిన పాపాలన్నీ చేసిరెండు అగరొత్తులు..ఓ హారతి బిళ్ళవెలిగించి తిప్పేస్తేఅయిపోద్దా ప్రాయశ్చిత్తంనీ పాడు కోరికలకుదేవుడు అనేస్తాడా నీకు చిత్తం చిత్తం..!

సురేష్

ప్రజాభూమి

మంగళవారం ,సెప్టెంబరు 23, 2025



# సంపాదకీయం

## మోడీ డెసిషన్ శభాష్ అన్న జగన్ !



వైసీపీ అధినేత మాజీ సీఎం జగన్ రియాక్ట్ అయ్యారు. అది కూడా ఒక కీలకమైన విషయం మీదనే ఆయన తన స్పందనను వ్యక్తం చేశారు ఈ రోజు అంటే సెప్టెంబర్ 22 నుంది దేశవ్యాప్తంగా అమలు అవుతున్న జీఎస్టీ రెండవ తరం సంస్కరణలు గురించి ఆయన ట్వీట్ చేశారు. మోడీ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మీద ఆయన సానుకూలంగానే స్పందించారు. ఇది చాలా స్వాగతించదగిన నిర్ణయం అన్నారు.జీఎస్టీ పన్నుల తగ్గింపు అన్నది పేదలకు ఎంతో మేలు చేస్తుందని జగన్ చెప్పుకొచ్చారు. అంతే కాదు మధ్యతరగతి వర్గాలకు కూడా దీని వల్ల ఉపయోగం ఉందని అన్నారు. ఇది ఒక విప్లవాత్మకమైన నిర్ణయం అన్నారు. అంతే కాకుండా పన్నులు సరళంగా న్యాయబద్ధంగా ఉన్నాయని చెప్పారు. పన్నుల వ్యవస్థలో ఇది ఒక విప్లవాత్మకమైన నిర్ణయంగా ఆయన చెప్పారు. జీఎస్టీ పన్నులు ప్రతీ సామాన్యుడుకి ఎంతగానో ఉపకరిస్తాయని అన్నారు. ప్రాధమికంగా అయితే కొన్ని ఫిర్యదులు ఉండొచ్చు కానీ ఇది ఒక ప్రక్రియ అని జగన్ అన్నారు.

ఆర్థిక వ్యవస్థలో వినియోగానికి మరిన్ని పెట్టుబడులకు అవసరం అయిన ప్రోత్సాహాన్ని అందిస్తాయని ఆశిస్తున్నాను అన్నారు. దీని పూర్తి ప్రయోజనాలు చివరి వినియోగదారుడి దాకా చేరుకుంటాయని తాను ఆశిస్తున్నాని అని జగన్ ట్వీట్ ముగించారు.ఇక జగన్ లేట్ గా అయినా లేటెస్ట్ గానే రియాక్ట్ అయ్యారు అని అంటున్నారు.నిజానికి పది రోజుల నుంచే జీఎస్టీ పన్ను తగ్గింపుల మీద దేశవ్యాప్తంగా చర్చ సాగుతోంది.

అన్ని రాజకీయ పార్టీలు తన స్పందనను తెలియచేశాయి. ఇక కూటమి నేతలు అయితే ఘనంగా స్వాగతిస్తున్నారు. వైసీపీని ఈ విషయంలో విమర్శించారు కూడా జీఎస్టీ గురించి అవగాహన ఉందా అని కూడా కామెంట్స్ వచ్చాయి. అయితే జగన్ జీఎస్టీ అమలు అయిన రోజునే తన రియాక్షన్ ఇచ్చారు.ప్రతిపక్షాలు జీఎస్టీ మీద స్వాగతం చెబుతూనే తమదైన విమర్శలు చేశాయి. కేంద్ర ప్రభుత్వం మీద కూడా వారు బాణాలు ఎక్కు పెట్టారు. కానీ జగన్ ఎలాంటి విమర్శ లేకుండా డైరెక్ట్ గానే మోడీ డెసిషన్ గుడ్ అనేశారు. ఒక విధంగా జై కొట్టేశారు. ఈ విషయంలో ఎలాంటి శషబిషలకు ఆయన పోదలచుకోలేదని అంటున్నారు. ఒక మంచి నిర్ణయం ప్రజలకు పేదలకు ఇందులో న్యాయం జరిగింది కాబట్టి వెల్ కం చెప్పారని అంటున్నారు. అలా మోడీ సర్కార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న జీఎస్టీ సంస్కరణలకు ఏపీలో ఎన్డీయే పక్షాలతో పాటు వైసీపీ కూడా ఆహ్వానించినట్లు అయింది అని అంటున్నారు.

## తెలంగాణ తల్లిలో మార్పులు తెచ్చారు..

మొదటిపేజీ తరువాయి

ఆమె ఏవరో కాదు తెలంగాణ సమాజం కోసం పదవి త్యాగం చేసి పన్నెండు సంవత్సరాలైన ఆమె త్యాగ నిరతని పట్టించు కొని పాపానికి నా ప్రాణం పోబోతుందని ఫేస్బుక్ ద్వారా లేఖ విడుదల చేసిన తెలంగాణ మాజీడీఎస్పీ నళిని. ఆమె విడుదల చేసిన లేఖ సారాంశం పూర్తిగా...

చావు బతుకుల మధ్య డీఎస్పీ నళిని

ఒక అధికారిణిగా, ఉద్యమకారిణిగా, రాజకీయవేత్తగా,ఆయుర్వేద ఆరోగ్య సేవిక గా,ఆధ్యాత్మిక వేత్తగా సాగిన నా జీవితం ముగియబోతోంది.నాఆరోగ్య పరిస్థితి నెల రోజులుగా సీరియస్ గా ఉంది.ప్రస్తుతం క్రిటికల్ పొజిషన్ లో ఉన్నాను. మూడు(3)రోజుల నుండి నిద్ర లేదు.రాత్రంతా మహా మృత్యుంజయ మంత్రాన్ని జపిస్తూ గడుపుతున్నాను. ఎనిమిది (8)ఏండ్ల క్రితం సోకిన Ruematoid arthritis అనే విలక్షణ కీళ్ల జబ్బు(= Blood cancer+ Bone Cancer) గత రెండు నెలలుగా టైపాయిడ్, డెంగ్యూ,చికెన్ గున్యా వైరస్ల వల్ల తీవ్ర స్థాయికి చేరింది. కనకణం పేలిపోతున్నట్లు,ఏ కీలుకా కీలు విరిచేసినట్లు నొప్పి.తట్టుకోలేక పోతున్నాను. 2018 లో ఈ జబ్బు ప్రారంభం అయినప్పుడు ఇలాంటి స్థితి యే ఏర్పడ్డపుడు,మొండి పట్టుదల తో ఏదో సాధించాలనే తపనతో హరిద్వార్ వెళ్ళి రాందేవ్ బాబా పంచకర్మ సెంటర్ లో నెలల తరబడి ఉంటూ నన్ను నేను బాగుచేసుకున్నాను.కానీ ఇప్పుడు నాకు అంత దూరం పోయేంత ఓపిక లేదు. నిరామయంలో చేరేంత డబ్బు లేదు.

25 ఏండ్ల క్రితమే నా శరీరం నాన్ స్టెరాయిడల్ యాంటీ ఇన్ఫ్లమేటరీ డ్రగ్స్ కు సెన్సిటివ్ గా మారిపోయింది.నేను ఫార్మసిస్టు ను కూడా. కాబట్టి అలోపతి మందులకు ఎన్ని సైడ్ ఎఫెక్ట్స్ ఉంటాయో నాకు బాగా తెలుసు.కనుక 30 లోపు ఉండాల్సిన RA ఫ్యాక్టర్ అత్యధికంగా 900 కు చేరినా స్టెరాయిడ్స్ వాడకుండా ఆయుర్వేదమే వాడుతూ, యోగ,ధ్యానం,వేదాధ్యయనం, యజ్ఞముల ద్వారా మామూలు మనిషిగా మీ అందరి ముందు కనిపించాను.కానీ గత కొన్ని నెలలుగా మళ్ళీ నాలో స్ట్రెస్ పెరుగుతూ వస్తుంది.దాని ప్రభావమే రకరకాల ఆరోగ్య రుగ్మతలు చుట్టుముట్టాయి. ఇంగ్లీష్ మందులను వాడక తప్పని పరిస్థితి.వాటి సైడ్ ఎఫెక్ట్స్ నా పరిస్థితిని ప్రమాద స్థాయి కి చేర్చాయి.

నా గతమంతా వ్యధ భరితం

తెలంగాణ ఉద్యమ పోరాటం వల్ల నా నిలువెల్లా గాయాలే అయ్యాయి.రాజీనామా ద్వారా నాటి ప్రభుత్వం పన్నిన పద్మవ్యూహం లోంచి బయట పడితే, డిపార్ట్మెంట్ నా వెన్నులో సస్పెన్షన్ అనే బల్లాన్ని కసితీరా దింపింది.సహాయం చేసేవాడు కనిపించక,నొప్పిని భరిస్తూనే 12 ఏళ్ల అజ్ఞాతవాసాన్ని అనుభవించాను.మహర్షి దయానందుని దయవల్ల ఒక చక్కని ఆధ్యాత్మిక మార్గాన్ని కనుగొని,అందులో విశేషమైన కృషి చేస్తూ,యజ్ఞ బ్రహ్మగా VYPS ( వేద యజ్ఞ పరిరక్షణ సమితి)సంస్థాపకురాలుగా ఎదిగి,హిందీ అభిమానులను కూడా సంపాదించుకొని,నా దారిని రహదారిగా పూల బాటగా మలచుకున్నాను. నళిని మళ్ళీ వికసించింది.

ఇలాంటి తరుణంలో నేటి CM అధికారంలోకి రాగానే నా ఫైల్ ను ఎందుకో తెరిచారు.నాకేదో సహాయం చేస్తానని ప్రకటన చేశారు.వారిని కలిసి నా మనసులో మాట చెప్పాను. సస్పెన్షన్ పై విచారణ చేయించి ఇన్నేండ్లు ఇవ్వకుండా ఎగ్గొట్టిన సబ్సిస్టెన్స్ అల్లోవెన్స్ లెక్కకట్టి( సుమారు 2 కోట్లు) ఇవ్వండి అని అడుగుతూ 16 పేజీల స్వీయ లిఖిత రిపోర్ట్ ను ఇచ్చాను.వీలైతే వేద విద్యా కేంద్ర స్థాపనకు గ్రాంట్ కూడా ఇమ్మని అడిగాను.( రెండోది వారి పార్టీ పాలసీ కి విరుద్ధం. నేను హిందూ కాకపోయి ఉంటే వెంటనే గ్రాంట్ శాంక్షన్ అయి ఉండేది).6 నెలల తర్వాత నా పిటిషన్ పొజిషన్ కనుక్కుంటే చెత్త బుట్ట పాలైంది అని తెలిసింది.నా ఆఫీస్ కాపీ ని మళ్ళీ స్కాన్ చేసి పంపాను. దానిపై ఇప్పటి వరకు స్పందన లేదు.

మీడియా మిత్రులకు విజ్ఞప్తి నేను చస్తే ఎవరూ సస్పెండెడ్ ఆఫీసర్ అని రాయకండి.రిజైన్డ్ ఆఫీసర్,కవయిత్రి ,యజ్ఞ బ్రహ్మ అని నన్ను సంభోదించండి. నా శరీరానికి జరగాల్సిన అంతిమ సంస్కారం వైదికంగా జరగాలి. బ్రతుకుండగా నన్ను తెలంగాణ పోరాట విషయంలో ఏ నాయకుడు సన్మానించలేదు. నేను చనిపోయాక అంటే పోస్టుమస్ అవార్డులు, రివార్డులు ఇవ్వడానికి బయలుదేరే రాష్ట్ర నాయకులకు ఒక వినతి.బ్రతుకుండగా నన్ను పట్టించుకొని మీరు రాజకీయ లబ్ధి కోసం నా పేరును వాడుకోవద్దు.

ఒకవేళ నా ఈ ప్రస్తుత దయనీయ స్థితి మీలో ఎవరో ఒకరి ద్వారా కేంద్ర ప్రభుత్వ దృష్టికి చేరితే,నాకు సరైన, ఖరీదైన వైద్యం అందితే నేను ప్రాణాపాయ స్థితి నుండి బయట పడతాను. లేదంటే ...జ వీఐపీ యజ్ఞాలు పూర్తి చేయాలని,ఆధ్యాత్మిక కేంద్రం స్థాపించి విద్యార్థులకు శిబిరాలు నిర్వహించి సనాతన ధర్మాన్ని బోధించి వారిని ధర్మ పరిరక్షకులుగా తీర్చిదిద్దాలని, మోక్ష సాధన తీవ్రతరం చేయాలని ... ఇలాంటి నా కోరికలు ఈ జన్మలో తీరేలా లేవు. నా పేరు పై ఉన్న ఒక్కగానొక్క ఇంటి స్థలం vyps కు చెందుతుంది.బ్రతుకుండగా దేశ ప్రధానిని కలవలేక పోయాను.వారు కరుణామయులు.నా మరణానంతరం వారు నా లక్ష్య సాధన కోసం ఏమైనా ఇవ్వాలి అనుకుంటే మా వేదామృతం ట్రస్ట్ కు ఇవ్వవలసిందిగా మనవి.నా జీవితపు అంతిమ లక్ష్యమైన మోక్ష సాధనను మళ్ళీ జన్మలో కొనసాగిస్తాను.నా మనోభావాలను పంచుకొనే చక్కని మాధ్యమంగా పనిచేస్తున్న ఫేస్బుక్ కు ధన్యవాదాలు.

సెలవిక మిత్రులారా

అంటూ ఆమె లేఖ విడుదల చేసింది. సారీ ఆమె ఫేస్బుక్ లో పోస్ట్ చేసింది.దీనిని బట్టి చూస్తే తెలంగాణ తల్లి తల్లడిల్లి పోతుందేమో అన్న సందేహం కలిగిన తప్పేమి కాదన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది.ఓ మహిళ ఉద్యోగంలో రానించాలని ఎన్నో కలలు కని ఆ కల సాకారం చేసుకున్నాక ఆనాటి పరిస్థితుల ప్రభావం ఆమె ఆలోచన విధానం, అప్పటి ఆమె ఆవేదన కొట్లాది మంది కోసం కొట్లాడితే ఉద్యోగం నుండి సస్పెండ్ చేస్తే ఆ సస్పెండ్ ఆమె జీవితాన్ని అయోమయం చేసిందే తప్ప ఆమె అనుకున్నది నెరవేరింది కానీ ఆమె ఆశయం ఆమె అంప సయ్యపైకి చేర్చుతుందని అనుకోలేదు. ఆమె అనుకోకుండానే అతి భయంకరమైన కోలుకోలేని ప్రమాదం లోకి నెత్తివేయబడింది. ఆమె గతం,వర్తమానం, భవిష్యత్ భావితరాలకు భావోద్వేగ సందేశాన్ని ఇస్తుందని ఆశించి ఆమె మనో నిబ్బరంతో మృత్యువును జయించాలని కోరుకొంటుంది ఆధ్యాత్మిక లోకం.

## పాలనలో డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్

ప్రజాభూమిప్రతినిధి,విశాఖ:

పాలనలో డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ అత్యంత ముఖ్యమైన అంశమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సాంకేతికతతోనే ప్రజలకు పాలను మరింత చేరువ చేసే అవకాశం ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర ఐటీ సమాచార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ ఈ-గవర్నెన్సు సభకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సివిల్ సర్వీసెస్ -డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ థీమ్ తో జరుగుతున్న 28వ జాతీయ ఈ-గవర్నెన్సు సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు.ప్రభుత్వ శాఖల ద్వారా అందే పౌర సేవలను మరింత సమర్ధంగా నిర్వహించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ లాంటి సాంకేతికత కీలకమని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఐటీ, ఈ - గవర్నెన్సు అంశాలతో పాలనలో మార్పులు వచ్చాయని ముఖ్యమంత్రి అన్నారు. కమ్యూనికేషన్ సంస్కరణల ద్వారా ప్రజా జీవనంలోనూ విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని స్పష్టం చేశారు.

సాంకేతికతను అందిపుచ్చుకుని గతంలోనే ఉమ్మడి ఏపీలో ఈ-సేవ, మీ-సేవ ద్వారా ప్రభుత్వ శాఖలు అందించే పౌర సేవలను ప్రజల దగ్గరకు తీసుకెళ్లామని సీఎం అన్నారు. ఈ-ఫైల్స్, ఈ-కేబినెట్ లాంటి అంశాలతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఏర్పడిందని అన్నారు. అలాగే ఈ వ్యవస్థలను అమలు చేసే సమయంలో సైబర్ సెక్యూరిటీ కూడా అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఐటీతో వచ్చిన విస్తృత ప్రయోజనాలను అందిపుచ్చు కోగలుగుతున్నామని అన్నారు. ఈ ప్రక్రియను మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు మనమిత్ర వాట్సప్ గవర్నెన్సును అమలు చేస్తున్నామని సీఎం వివరించారు. మొత్తం 751 పౌరసేవల్ని వాట్సప్ ద్వారా పౌరులకు అందిస్తూ పాలనను వారి మొబైల్ ఫోన్ల వరకూ తీసుకెళ్లామని స్పష్టం చేశారు. మరోవైపు సాంకేతికత కారణంగా పొరుగు రాష్ట్రాలతోనూ పోటీ పెరిగిందని సీఎం అన్నారు. సంజీవని ప్రాజెక్టు దేశవ్యాప్తంగా అమలుకు అవకాశంఆంధ్రప్రదేశ్ లో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలతో కలిసి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. క్వాంటం కంప్యూటర్ సేవలను ప్రభుత్వాలు, విద్య, వైద్య సంస్థలు వినియోగించుకునే అవకాశం ఉందని సీఎం సూచించారు. క్వాంటం వ్యాలీతో ఇక్కడ ఓ ఎకో సిస్టం ఏర్పాటు అవుతోందని సీఎం తెలిపారు. క్వాంటం కంప్యూటర్లు, పరికరాల తయారీ సంస్థలు కూడా పెట్టుబడులతో ముందుకు వచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. టెక్నాలజీ పరంగా సేవలు, ఉద్యోగాలు, ఉత్పాదన తదితర రంగాలు కూడా వేగంగా మారుతున్నాయని ఈ పరిస్థితుల మధ్య వచ్చే 10 ఏళ్ల కాలం మన దేశానికి అత్యంత కీలకమని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన స్వదేశీ ఉత్ప త్తుల నినాదాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపిన ముఖ్యమంత్రి.. దానికి అనుగుణంగా దేశంలో తయారయ్యే ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్స్ గా మారాలన్నారు. ఏపీలో వైద్య సేవలను టెక్నాల జీతో అనుసంధానం చేసే సంజీవని ప్రాజెక్టు చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడించారు. బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందిస్తున్నామని త్వరలో ఈ వ్యవస్థను మొత్తం దేశానికీ అమలు చేసేందుకు అస్కారం ఉందని అన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు ఏమేరకు ఈజ్ ఆఫ్ లివింగ్ ను చేరువ చేశామన్న అంశాన్ని దృష్టిలో ఉంచుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. గతంలో బీపీఓ విధానాన్ని అందిపుచ్చుకోవటం ద్వారా పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని ఇప్పుడు కొన్ని యాప్ ల ద్వారా వచ్చే ఆర్థిక ప్రయోజనాలు విదేశాలకు వెళ్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. దీనిపై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. టెక్నాలజీలో మరో కీలకమైన అంశంగా సెమికండక్టర్ల పరిశ్రమపైనా దృష్టి పెట్టాలని అన్నారు. ఓ సెమీ కండక్టర్ పరిశ్రమను ఏపీకి కేటాయించటంపై ప్రధానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. సమీప భవిష్యత్తులో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్ సిటీ, మెడ్ టెక్ పార్కుల ద్వారా జాతీయ అభివృద్ధిలో ఏపీ కూడా ప్రధాన భాగస్వామి అవుతుందని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ ఏపీ సంచికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ కె.విజయానంద్ తో పాటు కేంద్ర ఐటీ మంత్రిత్వశాఖ, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## కనకదుర్గమ్మ క్షమించమ్మా...!

మొదటిపేజీ తరువాయి

దీంతో దీర్ఘకాలంగా ఇదే సమాచార శాఖ కార్యాలయంలో పని చేస్తూ వస్తున్న ఓ అధికారి తానే అపర బ్రహ్మ నని చేలామని అవుతూ మాట తీరు, మీడియా సంస్థల పట్ల ఆయన ఇచ్చే సమాధానాలు అన్ని కూడా లోపే భూయిష్టమే అని చెప్పాలి.ప్రభుత్వ విధానాలు ఒకటి ఆయన విధానం ఒకటి గా ఉంటుంది.ఆయనకు అనుకూలంగా ఉంటే ఓకే లేదంటే ఆయన దృష్టిలో ఎంత మీడియా సంస్థ అయినా బలాదూర్ అవ్వక తప్పదు.ఇవన్నీ నిజాలా కాదా అన్నది తెలుసుకోవడానికి మీడియా పాసులు ఇచ్చినవి ఎన్ని ప్రతిరోజు మీడియా కవరేజ్ చేసిన పత్రికలు,ఛానెల్స్ ఏవి అన్నవి ఒక్కసారి చూస్తే అట్లే అర్థమయ్యే అవకాశాలు లేకపోలేదు.ఉన్నతాధికారులు పూర్తి స్థాయి విచారణ చేస్తే విస్తు పోయే నిజాలు కూడా వెల్లడి అయ్యే అవకాశాలు లేకపోలేదన్న వాదన వినిపిస్తోంది. అక్రిడేషన్ కు ఉన్న నిబంధనలు అమ్మవారి పాసులు ఇతర ప్రభుత్వ కార్యక్రమాలకు ఉండవా అన్న వాదన ఆ శాఖ అధికారుల నుండే వస్తుంది.ఇలాంటి కొంతమంది అధికారుల చేతివాటం మూలాన మొత్తం మీడియా వ్యవస్థ కె చెడ్డ పేరు వస్తోంది.

## క్రమశిక్షణ,నిబద్ధతతోనే ఈ స్థాయి...

మొదటిపేజీ తరువాయి

అవరోధాలు ఎదుర్కొంటు నేడు హోటల్స్,ఆసుపత్రి,2,4,3 వీలర్ల రంగంలో ప్రపంచంతో పోటీ పడుతూ ఉందన్నారు. తన కొడుకు వరుణ్,కూతురు వర్సల అత్యుత్తమ ప్రతిభ తో రాబోవు కాలం లో ఎన్నో ఉన్నత శిఖరాలను చేరాలని అందుకు అన్ని రంగాల వ్యక్తుల భాగస్వామ్యం అవసరం ఉందన్నారు ముఖ్యంగా ఐదు వేళ్ల సిద్ధాంతాన్ని అంటే ఉద్యోగులు,కస్టమర్లు, ప్రిన్సిపల్స్,బ్యాంకర్లు ప్రభుత్వము తో అనుసంధానంగా ముందుకు సాగుతూ ఉన్నా మన్నారు.

## తొలిరోజు శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవిగా దుర్గమ్మ

ప్రజాభూమిప్రతినిధి,ఇంద్రకీలాద్రి:

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఇందికీలాద్రిపై వెలసిన కనకదుర్గమ్మ ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు బాలా త్రిపుర సుందరీ దేవి అలంకారంలో దుర్గమ్మ భక్తులకు దర్శనమిస్తున్నారు. కలెక్టర్ లక్ష్మీశా, సీపీ రాజశేఖర్ బాబు లాంఛ నంగా ప్రారంభించారు. అనంతరం ఆలయ అధికా రులు అమ్మవారికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు.

వినాయ క పూజతో ఉత్సవాలకు ఈవో శీనానాయక్ అంకురార్పణ చేశారు. అమ్మవారి పూజలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, ప్రిన్సిపల్ సెక్రటరీ హరిజవహర్ లాల్, కమిషనర్ రామచంద్రమోహన్ పాల్గొన్నారు. అనంతరం బాలత్రిపురసుందరి అలంకరణలో ఉన్న అమ్మవారిని ఆనం, అనిత, సుజనాచౌదరి తొలి దర్శనం చేసుకున్నారు. సోమవారం ఉదయం 8 గంటల నుంచి భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యాన్ని కల్పించారు ఆలయ అధికారులు. అమ్మవారిని దర్శించుకునేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారు. దుర్గమ్మ దర్శనం కోసం భక్తులు క్యూలైన్లలో వేచి ఉన్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలుగకుండా ఆలయ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ఈఏడాది అమ్మవారు 11 అలంకా రాల్లో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. ఈనెల 29 మూ లా నక్షత్రం రోజున అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఆ రోజు అన్ని ప్రోటోకాల్ దర్శనాలను రద్దు చేశారు. మూలా నక్షత్రం రోజున అమ్మవారు సరస్వతీ దేవి అలంకా రంలో భక్తులకు దర్శనమివ్వనున్నారు. ఆరోజు ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు దుర్గమ్మకు పట్టువస్త్రాలను సమర్పించనున్నట్లు అధికారులు వెల్లడించారు.

## సామాన్య భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు

మొదటిపేజీ తరువాయి

జగన్మాతను ఆమె దర్శించుకున్నారు. అనంతరం ఆమె మీడియా పాయింట్లో మాట్లాడుతూ సామాన్య భక్తులకు సంతృ ప్తికర దర్శన భాగ్యం కలిగించేందుకు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పనిచేస్తుందని పేర్కొన్నారు.

ప్రధానంగా దాదాపు 4500 మంది పోలీస్ సిబ్బంది భక్తుల భద్రత కోసం పనిచేస్తున్నారన్నారు. దేవాలయ కార్య నిర్వహణ అధికారి వీకే శీనా నాయక్ ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. దర్శనానంతరం వేద పండితులు అమ్మవారి చిత్రపటాన్ని, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## విజయవాడ,విశాఖ మెట్రో రైల్ టెండర్లలో పాల్గొనేందుకు జాయింట్ వెంచర్స్ కు అవకాశం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

విజయవాడ,విశాఖ మెట్రో రైల్ టెండర్లలో పాల్గొనేందుకు జాయింట్ వెంచర్స్ కు అవకాశం కల్పించినట్లు ఏపీ మెట్రో రైల్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ పీ రామకృష్ణా రెడ్డి తెలిపారు..అమరావతిలోని ఏపీ ఎంఆర్ సీఎల్ కార్యాలయం నుంచి ఆయన పత్రికా ప్రకటన విడుదల చేసారు...ఫేజ్ - 1 లో విశాఖపట్నంలో 46.23 కిలోమీటర్లు,విజయవాడలో 38 కిలోమీటర్ల మేర ఉన్న 40 శాతం సివిల్ పనులకు టెండర్లు పిలిచినట్లు రామకృష్ణా రెడ్డి చెప్పారు..అయితే టెండర్ నోటిఫికేషన్ విడుదల తర్వాత జరిగిన ప్రీ బిడ్ మీటింగ్ కు హాజరైన కాంట్రాక్ట్ సంస్థలు పలు వినతులు ఎండీ దృష్టికి తీసుకొచ్చారు...టెండర్లలో పాల్గొనేందుకు జాయింట్ వెంచర్స్ కు అవకాశం ఇవ్వాలని,పనులను చిన్న చిన్న ప్యాకేజిలుగా విభజించి టెండర్లు పిలవాలని కోరారు...దీనిపై ఉన్నతాధికారులతో చర్చించిన తర్వాత ఓ నిర్ణయానికి వచ్చినట్లు చెప్పారు..కాంట్రాక్ట్ సంస్థల వినతి మేరకు టెండర్లలో పాల్గొనేందుకు జేవీలకు అవకాశం కల్పిస్తున్నామని...అయితే గరిష్టంగా మూడు కంపెనీలు కలిసి జాయింట్ వెంచర్ గా పాల్గొనే అవకాశం ఇస్తున్నామని తెలిపారు..దీనివల్ల ఎక్కువ కంపెనీలు టెండర్లలో పాల్గొనే చాన్స్ ఉంటుందన్నారు.మరోవైపు రెండు ప్రాజెక్ట్ లను రికార్డు టైంలో 2028 నాటికి పూర్తి చేయడంతో పాటు నిర్మాణ వ్యయం పెరిగిపోకూడదనే ఉద్దేశంతో పనులను చిన్న చిన్న ప్యాకేజిలుగా విభజించడం లేదని అన్నారు..ఇతర రాష్ట్రాల్లోని మెట్రో ప్రాజెక్ట్ ల అధ్యయనం తర్వాత ఈ నిర్ణయం తీసుకున్నామన్నారు రామకృష్ణా రెడ్డి.విశాఖపట్నం మెట్రో టెండర్లకు అక్టోబర్ 10వ తేదీని,విజయవాడ మెట్రో రైలు టెండర్లకు అక్టోబర్ 14 వ తేదీ గడువు విధించినట్లు ఏపీఎంఆర్సీఎల్ ఎండీ రామకృష్ణా రెడ్డి చెప్పారు.

## బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తో బీటెక్ రవి భేటీ

ప్రజాభూమి,పులివెందుల



బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్ తో పులివెందుల టీడీపీ ఇంచార్జ్ బీటెక్ రవి మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు.వైజాగ్ ఎయిర్‌పోర్ట్‌లో ఇద్దరూ పరస్పరం పలకరించుకుని, రాష్ట్ర రాజకీయ పరిణామాలపై చర్చించారు. కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి చేరి విజయవంతంగా అమలవుతున్నా యని చర్చించారు.

## ప్రధాని మోదీ జన్మదినం సందర్భంగా వైద్య శిబిరం



ప్రజాభూమి,బుట్టాయగూడెం

భారత ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినం సందర్భంగా నియోజకవర్గం బిజెపి ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుంచి జరుగుతున్న సేవా పక్షోత్సవాల్లో భాగంగా మండలంలోని విప్పలపాడులో వైద్య శిబిరం నిర్వహించారు. పోలవరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ, తదితరులు అంతర్వేది గూడెం ప్రైమరీ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ పి సౌమ్య నేతృత్వంలో సోమవారం నిర్వహించిన వైద్య శిబిరంలో పాల్గొని అక్కడ ప్రభుత్వం తరఫున అందిస్తున్న సేవలన పరిశీలించి, సేవలు పొందుతున్న వారికి, ప్రభుత్వ సిబ్బందికి తోడ్పాటును అందించారు. పోషన్ అభియాన్ లో భాగంగా అంగన్వాడి సూపర్వైజర్, సిబ్బందితో కలిపి గర్భిణీ స్త్రీలకు పోషణ అభియాన్ కిట్లు అందించారు. వైద్య శిబిరంలో సుమారు 80 మంది గ్రామస్తులు వైద్య పరీక్షలు, సేవలు పొందినట్లు నిర్వాహకులు చెప్పారు. సమాజంలో ఉన్న అన్ని వర్గాల ప్రజలకు భారత ప్రధానమంత్రి అందిస్తున్న సేవలు, పథకాల గొప్పవని కొనియాడారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ బు ట్టాయగూడెం మండల అధ్యక్షుడు కోసూరి నరేష్, తదితరులు పాల్గొన్నారు

## మోడీ చారిత్రాత్మకం నిర్ణయం ఒకే దేశం ఒకే పన్ను విధానంతో పేద మధ్యతరగతి వర్గాలకు గొప్ప వరం



ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రులు సత్యకుమార్ ఆదేశాల మేరకు సోమవారం ధర్మవరం పట్టణం కాలేజి సర్కిల్ లో ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేపట్టిన జీఎస్టీ సంస్కరణలకు మద్దతుగా ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది.అనంతరం బిజెపి నాయకులు మాట్లాడుతూ, దసరా,దీపావళి కానుకగా కొత్త జీఎస్టీ స్లాబ్ లను అమలులోకి తీసుకురావడం గొప్ప చారిత్రాత్మక నిర్ణయం అన్నారు. ఈ నిర్ణయంతో దేశంలో ఉన్నటువంటి పేద మధ్య తరగతి వర్గాలకు చాలా లబ్ధి చేకూరుతుంది అని అన్నారు. ఇలాంటి గొప్ప నిర్ణయం తీసుకోవడం ఒక్క నరేంద్ర మోడీ కే దక్కుతుంది అన్నారు.గతంలో కాంగ్రెస్ పార్టీ దేశాన్ని నిత్యం ఆర్థిక కుంబకోణాలతో కృంగదిస్తే నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో ఉన్నటువంటి ప్రజలకు ఆర్థిక స్వావలంబన అందించే దిశగా ముందుకు వెళుతోంది అని అన్నారు.కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పన్నుల వ్యవస్థకు బదులుగా, భారతీయ జనతా పార్టీ 2017 లో జీఎస్టీ ని అమలు చేసి,దేశ ఆర్థిక ప్రగతిని వేగవంతం చేసింది అని అన్నారు.నరేంద్ర మోడీ ప్రభుత్వం 2025లో జీఎస్టీ 2.0 తో అన్ని వర్గాల ప్రజలకు మేలు చేకూర్చే సంస్కరణలను తీసుకువచ్చింది అని అన్నారు.జీఎస్టీ 2.0 ద్వారా ప్రజలకు జరిగే ప్రయోజనాల వల్ల చిన్న చిన్న వ్యాపారాలు బలపడతాయని, వినియోగదారులకు సరుకులు మరింత చౌకగా లభిస్తాయని అన్నారు.పన్నుల వ్యవస్థ పారదర్శకతతో దేశం మరింత ఆర్థికంగా వృద్ధి చెందుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి సాకే ఓబులేసు,పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్,జిల్లా కార్యదర్శి డోలా రాజారెడ్డి,గుండా పుల్లయ్య,శంకర చంద్రశేఖర్,చెన్నా ఆదినారాయణ చంద్రమౌళి,కొండమీద రాయుడు,ఓం ప్రకాష్,మహేష్, రవికుమార్,పోతుకుంట రాజు,అనిల్,రాధమ్మ,వరలక్ష్మి, శారదమ్మ,విజయలక్ష్మి, నాగరత్నమ్మ,బాను, మంజుల,జయరాం,కుంచపు రవి,సుద్దాల అంజి, గోపి,మిర్యాల అంజి,తులసిదాస్ తదితరులు పాల్గొన్నారు.

## అంధకారంలో పారిశ్రామిక వాడ

### -ప్రమాదాలు... దొంగతనాలు జరుగుతున్నా పట్టించుకోని ఏపీఐఐసీ

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం రూరల్ మండలం తూమకుంట, గోళ్ళాపురం పారిశ్రామికవాడ అంధకారంలో ఉంది. ఈ పారిశ్రామిక వాడకు రాష్ట్రంలోని ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. దీంతో పాటు ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం హిందూపురం రూరల్ మండలంలో ఉన్న ఈ పారిశ్రామిక వాడకు దివంగత మాజీ ముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ తండ్రి అయిన స్వర్గీయ నందమూరి తారక రామారావు పేరుతో నామకరణం చేస్తూ ఉత్తర్వులు సైతం విడుదల చేయడం జరిగింది. ఇలాంటి గొప్ప వ్యక్తి పేరుతో ఉన్న ఈ పారిశ్రామిక వాడ ఏపీఐఐసి అధికారుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా మారింది. వీధి దీపాలు లేకపోవడంతో అంధకారం ఏర్పడింది. ఈ పారిశ్రామిక వాడలో దాదాపు 100కు పైగా వివిధ పరిశ్రమలు ఉన్నాయి. ఆయా పరిశ్రమల్లో సుమారు 50 వేల వరకు కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. కార్మికుల రాకపోకల సమయంలో తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నప్పటికీ ఏ ఒక్కరూ పట్టించుకోవడం లేదు. ఇటీవల ఇదే ప్రాంతంలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్యాంకులో భారీ చోరీ జరిగింది. అయినప్పటికీ ఏపీఐఐసీ అధికారులు, పోలీసు అధికారులు నిర్లక్ష్యం నుంచి తీరుకోలేకపోయారు. ఇది చాలదన్నట్టు పరిశ్రమ కోసం తీసుకున్న స్థలంలో భవనాలను నిర్మాణం చేసి ఆ భవనంలో మద్యం దుకాణాలు పెట్టి మద్యం అమ్ముతున్నప్పటికీ నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నారే తప్ప అధికారులు వారిపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. ఇప్పటికైనా అధికారులు నిర్లక్ష్యం వీడి వీధి దీపాలను ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఆ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న కార్మికుల పేర్కొంటున్నారు.

## జీఎస్టీ సంస్కరణలపై దసరా నుంచి దీపావళి వరకు విస్తృత ప్రచార కార్యక్రమాలు

### గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు అవగాహన కార్యక్రమాలు

### జీఎస్టీ సంస్కరణలపై మంత్రివర్గ ఉపసంఘం సమావేశం



అమరావతి ప్రజా భూమి ప్రతినిధి

కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన జీఎస్టీ 2.0 సంస్కరణల ప్రయోజనాలు ప్రతిఒక్కరికి అందేలా గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు కూటమి ప్రభుత్వం విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టనుంది. ఈ మేరకు అసెంబ్లీలోని తన చాంబర్ లో మంత్రి నారా లోకేష్ అధ్యక్షతన జీఎస్టీ సంస్కరణలపై ఏర్పాటుచేసిన మంత్రివర్గ ఉపసంఘం సమావేశమైంది. జీఎస్టీ 2.0 సంస్కరణలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు చేపట్టాల్సిన వివిధ కార్యక్రమాలపై మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు, అధికారులు విస్తృతంగా చర్చించారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ ప్రణాళికను గౌరవ సీఎం చంద్రబాబునాయుడు గారికి నివేదించనున్నారు. దసరా నుంచి దీపావళి వరకు నెలరోజుల పాటు జీఎస్టీ సంస్కరణలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టాలని మంత్రివర్గ ఉపసంఘం నిర్ణయించింది. ఇందుకు సంబంధించి అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు ఆదేశించారు. జీఎస్టీ సంస్కరణల వల్ల ప్రజలకు, వ్యాపారులకు కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ఇంటింటి ప్రచారం నిర్వహించాలని, ఇందుకు సంబంధించి కార్యాచరణ రూపొందించాలని దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, ఇతర మంత్రులు వంగలపూడి అనిత, కందుల దుర్గేష్, సత్యకుమార్ యాదవ్ ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## క్యూఆర్ కోడ్ ఫీడ్ బ్యాక్ విధానం ద్వారా సమస్యలను తెలుసుకుంటున్నాం

### - యుద్ధ ప్రాతిపదికన సమస్యలను పరిష్కరిస్తున్నాం - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



భక్తుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకోవడం కోసం ఏర్పాటుచేసిన క్యూఆర్ కోడ్ ద్వారా ఫీడ్ బ్యాక్ విధానం ద్వారా వచ్చే భక్తుల అభిప్రాయాలను... సమస్యలను తెలుసుకుని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.లక్ష్మీశ అన్నారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలలో తొలిరోజు అయిన సోమవారం ఆయన వినాయకుని గుడి ప్రారంభం నుంచి చిన్న రాజగోపురం వరకు కాలినడకన సామాన్య భక్తుల క్యూలైన్ ద్వారా నడిచి వచ్చి భక్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పసి పిల్లలకు పాల లభ్యత, మంచినీరు, పారిశుద్ధ్య ఏర్పాట్లు వంటి అంశాలను పరిశీలించారు. 15 నిమిషాలలో తాను నడక దారిన చిన రాజగోపురం చేరుకున్నానన్నారు. సాధారణ భక్తుల సంతృప్తికర దర్శనం కోసం జిల్లా యంత్రాంగం చేసిన ఏర్పాట్లు బాగున్నాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. ఉదయం ఏడున్నర గంటలకు ప్రారంభమైన దర్శనం మధ్యాహ్నానికి 20,000 మంది పైగా దర్శనం చేసుకున్నారని తెలిపారు. భక్తులు ఎక్కడా ఎలాంటి ఇబ్బందులు పడకుండా చాలా ఆహ్లాదకర వాతావరణంలో, ఆధ్యాత్మిక వాతావరణంలో దర్శనం చేసుకుంటున్నారన్నారు. అదే సమయంలో విఐపి దర్శనాల కోసం ప్రత్యేకంగా కేటాయించిన సమయంలో మాత్రమే ప్రముఖులు కూడా వస్తూ సామాన్య భక్తులకు పెద్దపీట వేస్తున్నారని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఇదే రీతిన సామాన్య భక్తుల సంతృప్తికర దర్శనమే లక్ష్యంగా జిల్లా యంత్రాంగం సేవలందించాలని ఆదేశించారు.

**కలెక్టర్ విస్తృత తనిఖీలు**జిల్లా కలెక్టర్ డాక్టర్ జి లక్ష్మీ షా సోమవారం తొలిరోజు వివిధ ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు భక్తులకు చేసిన ఏర్పాట్లు ఎలా ఉన్నాయో వారి నుంచే అడిగి తెలుసుకున్నారు. వినాయక టెంపుల్, విఎంసి పాయింట్, కేశఖండనశాల, సీతమ్మ వారి పాదాలు, పున్నమి ఘాట్ తదితర ప్రాంతాల్లో పర్యటించారు. వైద్య శిబిరాలలో చేసిన ఏర్పాట్లు కూడా తనిఖీ చేశారు.

## మంత్రి సత్యకుమార్ యాదవ్ ఆశీస్సులతో - సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో పిన్నదరిలో ఉచిత వైద్య శిబిరం

### సంస్కృతి సేవా సమితి ప్రతినిధులు

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి





ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆశీస్సులతో, బెంగళూరు వైట్ ఫీల్డ్ వైదేహి సూపర్ స్పెషాలిటి హాస్పిటల్ సహకారంతో, ఆంధ్రప్రదేశ్ సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించబడుతున్నది.ఈ వైద్య శిబిరం 2025 సెప్టెంబర్ 25వ తేదీ గురువారం ఉదయం10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు తాడిమర్రి మండలం,పిన్నదరి గ్రామ సచివాలయం ప్రాంగణంలో జరగనుంది.ఈ శిబిరంలో క్యాన్సర్, గుండె,రక్తపోటు, మధుమేహం, కీళ్ళు,ఎముకలు, కిడ్నీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ, న్యూరో సర్జరీ (వెన్నుముక %ఁ% నరాల సమస్యలు), ఇ.ఎన్.టి.వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు ప్రముఖ నిపుణ వైద్యులు ప్రత్యేక వైద్యసేవలు అందించనున్నారు. అదేవిధంగా ప్లాస్టిక్ సర్జరీ అవసరమున్న వారికి కూడా నిపుణుల సలహాలు అందించబడతాయి.శిబిరంలో %జు.జ.+%., ఎకో,క్యాన్సర్ స్క్రీనింగ్,బి.పి. పరీక్ష, ఆర్.బి.ఎస్. (రక్తంలో చక్కెర స్థాయి) వంటి ప్రాథమిక పరీక్షలు పూర్తిగా ఉచితంగా నిర్వహించబడతాయి.చికిత్స అవసరమున్న వారికి డా. ఎన్.టి.ఆర్. వైద్యసేవ %ఁ% ఆయుష్మాన్ భారత్ %-ౖవీజీనీ% పథకాల ద్వారా పూర్తిగా ఉచిత శస్త్రచికిత్స సౌకర్యం కూడా కల్పించబడును. ఈ సందర్భంగా సంస్కృతి సేవా సమితి ప్రతినిధులు మాట్లాడుతూ, %-%మా సంస్కృతి సేవా సమితి ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ వైద్య శిబిరం ద్వారా పేద,మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించగలగడం మా అదృష్టంగా భావిస్తున్నాము. రాష్ట్ర ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ మార్గదర్శకత్వం, వైదేహి హాస్పిటల్ సహకారం వల్ల ఈ శిబిరం మరింత విజయవంతం అవుతుందని మా నమ్మకం ఎక్కువ మంది ప్రజలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని.మా హృదయపూర్వక అభ్యర్థన అని తెలిపారు.వివరాలకు సంప్రదించవలసిన నంబర్లు: 7998256789 %- 9535197749

## అర్బన్ డెవలప్మెంట్ అదారిటీ. చైర్మన్ మర్యాదపూర్వకంగా కలిసిన మైనార్టీ ఫైనాన్స్కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ సాదిక్

ప్రజాభూమి మర్కాపురం



మార్కాపురం నగరం నందు జనసేన పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులు ఒంగోలు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ శ్రీ షేక్ రియాజ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ సయ్యద్ సాదిక్ ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి డైరెక్టర్ పదవి రావడానికి సహకరించినందుకు రియాజ్ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు పేరూరి రమేష్ గారు, షేక్ కాశింవలి సోను , షేక్ హుస్సేన్ పాల్గొన్నారు.

## మార్కాపురం రైల్వే స్టేషన్ లో గోవా మద్యం లభ్యం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం రైల్వే స్టేషన్ లో ఏడు గోవా మద్యం సీసాలు పట్టుబడ్డాయి. దసరా ఉత్సవాల సందర్భంగా ఇతర రాష్ట్రాల నుండి రైళ్ల ద్వారా ఇతర రాష్ట్రాలకు చెందిన మద్యం అక్రమ రవాణా జరుగుతున్న నేపథ్యంలో దానిని అరికట్టేందుకు ఎన్ఫోర్స్మెంట్, సీఐలు నరహరి, రామారావు, తన సిబ్బందితో దాడులు చేశారు. ఈ దాడుల్లో రైల్వే స్టేషన్లో బయట గుర్తు తెలియని వ్యక్తులు వదిలి వెళ్ళిన ఏడు గోవా రాష్ట్రానికి చెందిన మద్యం సీసా నూటను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు.

## అవోపా ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని వచ్చే నెల రెండో తేదీన గాంధీ జయంతిని పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాలలో ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా) ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచనపోటీలునిర్వహించారు. ఈవ్యాసరచనపోటీలకు మార్కాపురం,తర్లుపాడు, పెద్దారవీడు మండలాల పరిధిలో గల 6 నుంచి 10 తరగతులు చదువుతున్న దాదాపు 200 మందికి పైగా విద్యార్థులు హాజరయ్యారు. ఈ సందర్భంగా అవోపా అధ్యక్షులు చీదెళ్ల లక్ష్మణరావు మాట్లాడుతూ జూనియర్ విభాగం వారికి 'స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ పాత్ర', సీనియర్ విభాగం వారికి 'మహాత్మాగాంధీ నాయకత్వంలో జరిగిన ఉద్యమాలు' అనే అంశాలపై వ్యాసరచన పోటీ ఉంటుందని తెలిపారు. దీనివలన విద్యార్థులకు పోటీతత్వం, చదువు పట్ల ఆసక్తి కలుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ జీవీ సుబ్రహ్మణ్యం, ట్రెజరర్ పి కోటి మోహన్, ఆర్గనైజింగ్ సెక్రటరీ సిహెచ్వి సుబ్బారావు, ప్రధానోపాధ్యాయులు ఎస్ నాగేశ్వరరావు, వి పిచ్చిరావు, సిహెచ్ సత్యనారాయణ, రవిశేఖర్, మౌలాలి.మొదలగువారువిద్యార్థుల ఉద్దేశించిప్రసంగించారు. అవోపా కార్యవర్గ సభ్యులు నాగేశ్వరరావు, రామశేఖర్, శ్రీనివాసరావు, శివన్నారాయణ, లక్ష్మీనారాయణ, కృష్ణ, ఎం శ్రీనివాసరావు, మహేష్, రామసుబ్బారావు,పూర్ణచంద్రరావు, శంకర్ తదితరులు ఇన్విజిలేటర్లుగా వ్యవహరించివిద్యార్థులకువ్యాసరచన పోటీలు నిర్వహించారు

## దీర్ఘకాలిక సమస్యను పరిష్కరించి బాధితులకు న్యాయం చేసినసబ్ కలెక్టర్

### బాధితులకు చెక్కును అందజేసిన తాసిల్దార్ చిరంజీవి

ప్రజాభూమి మార్కాపురం.




మార్కాపురం మండల పరిధిలోని రాయవరం గ్రామస్తులైన తమ్మిశెట్టి పెద్దన్న అనువారు మార్కాపూర్ పట్టణానికి చెందిన క్వారీ యజమానులు వేముల ప్రసాద్ అను వారి పలకల క్వారీ నందు రెండు సంవత్సరాల కాలం పాటు పనిచేసినందున వారికి రావలసిన కూలీ మొత్తం ను చెల్లించనందున బాధితులు సబ్ కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేయడంతో ఆ సమస్య పై స్పందించిన సబ్ కలెక్టర్ సాహదిత్ వెంకట త్రినాధ్ బాధితులకు రావలసిన సొమ్మును క్వారీ యజమానులు బాధితులకు అందజేయాలని ఆదేశించడంతో తాసిల్దార్ చిరంజీవి క్వారీ యాజమాన్యం వద్ద నుండి చెక్కు రూపేనా రెండు లక్షల పదివేల ఐదు వందల ఐదు రూపాయలను రికవరీ చేసి బాధితులకు అందజేయడం జరిగింది..ఈ సందర్భంగా తమకు న్యాయం చేసిన సబ్ కలెక్టర్ సాహధిత్ వెంకట త్రివినాగ్ కు,తాసిల్దార్ చిరంజీవికి కృతజ్ఞతలు తెలిపిన తమ్మిశెట్టి పెద్దన్న కుటుంబ సభ్యులు

## ముస్లిం మైనార్టీ విద్యార్థులకు ప్రత్యేక రెసిడెన్షియల్ స్కూల్ మంజూరు కై అసెంబ్లీలో గళం వినిపించిన ఎమ్మెల్యే కందుల

### ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపిన ముస్లిం మైనారిటీలు

ప్రజాభూమి.మార్కాపురం..




మార్కాపురం పట్టణంలోని స్థానిక ప్రెస్ క్లబ్ నందు ముస్లిం మైనారిటీ సోదరులు విలేకరుల సమావేశం సోమవారం న నిర్వహించారు..ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు పటాన్ ఇబ్రహీం మాట్లాడుతూ గతం వారం రోజుల ముందు ముస్లిం సోదరులు శాసనసభలు కందుల నారాయణరెడ్డి ని ఈ ప్రాంత ముస్లిం మైనారిటీ విద్యార్థులకు ఒక ముస్లిం మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ అవసరమని విన్నవించామని.వెంటనేస్పందించిన కందుల నారాయణ రెడ్డి ఈ విషయాన్ని లిఖితపూర్వకంగా ఆంధ్రప్రదేశ్ విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ బాబు కి సిఫార్సు లేఖ అందించడం జరిగిందని తెలిపారు.. అనంతరం గత గురువారం అసెంబ్లీలో ముస్లిం మైనారిటీ సోదరులకు ఒక రెసిడెన్షియల్ స్కూల్ అవసరమని శాసనసభలో కోరడం జరిగిందని త్వరలోనే ఈ ప్రాంతానికి ఒక ముస్లిం రెసిడెన్షియల్ పాఠశాల రానుందని అన్నారు. మార్కాపురం ప్రత్యేక జిల్లా అయినా వెలుగొండ ప్రాజెక్టు అయినా మార్కాపురం మెడికల్ మెడికల్ కాలేజీ పూర్తి అయినా పట్టు వదలని విక్రమార్కుడిలా వాటిని సాధించడం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు సహకారంతో ఒక కందుల నారాయణరెడ్డి కి చెల్లిందని వారందరికీ ముస్లిం సమాజం రుణపడి ఉంటుందని అన్నారు..ఈ విలేకరుల సమావేశం లో పఠాన్ ఇబ్రహీం, ఖాన్,ముస్లిం మైనారిటీ నాయకులు పాల్గొన్నారు.

## తాతిరెడ్డి మల్లమ్మ పార్ధీవదేహానికి నివాళులు అర్పించిన వెన్నా

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం తర్లుపాడు మండలం మీర్జేపేట మాజీ సర్పంచ్ మల్లారెడ్డి తల్లి మల్లమ్మ (85)అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్నా వైసీపీ సీనియర్ నాయకులు,మాజీ రాష్ట్ర పొల్యూషన్ బోర్డు సభ్యులు వెన్నా హనుమారెడ్డి వారి నివాసానికి వెళ్ళి ఆమె పార్ధిక దేహానికి నివాళులు అర్పించారు.ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చి, ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఆయనతో పాటు నివాళులు అర్పించిన వారిలో తర్లుపాడు మండల వైయస్సార్ సిపి కన్వీనర్ మురాజీ, తదితర నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## ఏలూరు, పశ్చిమగోదావరి 4

**మంగళవారం , 23 సెప్టెంబర్, 2025**

## శ్రీ లలిత అమ్మవారి పీఠానికి సారి సమర్పణం

ప్రజా భూమి, కామవరపుకోట



దేవీ నవరాత్రుల సందర్భంగా అమ్మవార్లకు విశేష పూజలు అందించే భాగంగా కొందూరు. రాజాగారి ఇంటివద్ద నుండి మంగళ వాయిద్యాలు, వేదమంత్రాల నడుమ పోతవరం మరియు కామవరపుకోట గ్రామస్తులచే అమ్మవారికి పసుపు,కుంకుమ,చీర,గాజులు మధురపదార్ధములు,పండ్లు (సారె) ఊరేగింపుగా తీసుకువచ్చి శ్రీలలితా పరమేశ్వరీ అమ్మవారికి సమర్పించే కార్యక్రమం నిర్వహించారు.భక్తులు ఈకార్యక్రమంలో పాల్గొని అమ్మవారి తీర్ధప్రసాదాలు కోరారు. శ్రీదేవీశరన్నవరాత్రి మహోత్సవములలో భాగంగా మొదటి రోజు లలితాశ్రీపీఠంనందు అమ్మ వారు లలితాదేవీగా పూజలు అందుకున్నారు. ప్రాతఃకాలమున అమ్మవారకు,స్వామివారికి గోక్షీరాభిషేకం, విశేషాలంకరణ ,కలశస్థపనకార్యక్రమం చేసారు. తదుపరి కొందూరు. రాజాగారి ఇంటివద్ద విశేష పూజలు నిర్వహించి కొందూరు.రాజాగారి దంపతులు పోతవరం గ్రామస్తులు ఏలేటి. పులేశ్వరరావుగారుదంపతులు గ్రామస్తులు అమ్మవారికి మేళతాళాలు ఆనందో త్సవాల నడుమ ఊరేగింపుగా విచ్చేసి సుమంగళద్రవ్యాలను (సారెను) ఆలయ ప్రధాన అర్చకులు సుదర్శన్ దుర్గ బాబు, శ్రీనివాస సుదర్శన ఆధ్వర్యంలో సమర్పించారు తీర్ధ ప్రసాదవితరణ చేసి అన్నసమారాధన నిర్వహించారు.

## విద్యుత్ ఉద్యోగస్తుల జేఏసీ ఆధ్వర్యంలో భారీ ధర్నా

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి





విద్యుత్ ఉద్యోగస్తులు జేఏసీ ఆధ్వర్యంలో స్థానిక తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ సెంట్రల్ ఆఫీస్ నుండి ఈ ఈ అంబేద్కర్ ర్యాలీని ప్రారంభించారు.అక్కడినుండి ర్యాలీగా బయలుదేరి తమ సమస్యలు పరిష్కరించాలంటూ నినాదాలు చేస్తూ కలెక్టరేట్ వరకు సాగారు. అనంతరం తూర్పు ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ 11 జిల్లాల డిస్కం జేఏసీ కన్వీనర్ భూక్యా. నాగేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్ర విద్యుత్ జే ఎ సి ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలోని 26 జిల్లాల్లో కూడా ధర్నా చేయడం జరుగుతుందని, విద్యుత్ ఉద్యోగస్తులందరికి కూడా అప పరిమితమైన మెడికల్ పాలసీ కల్పించాలని డిమాండ్ చేస్తున్నాం అని విద్యుత్ ఉద్యోగస్తులు నిరంతరం ప్రమాదాల బారిన పడుతున్నారని, ప్రాణాలు కూడా కోల్పోతున్నారని అందువల్ల వారికి క్రెడిట్ కార్డ్ సౌకర్యం కల్పించాలని, అలాగే 26 వేల మంది కాంటాక్ట్ ఉద్యోగస్తులను దశలవారీగా రెగ్యులరైజ్ చేయాలని, ఉద్యోగస్తులకు పెన్షన్ సదుపాయం కల్పించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా 15వ తారీకు నుంచి ఆందోళన కార్యక్రమాలు చేస్తుంటే ప్రభుత్వం ఎటువంటి చర్చలకు పిలవకపోవడం దారుణం అని 25 తారీఖున భవిష్యత్ కార్యచరణ ప్రకటిస్తామని తెలిపారు. ఈ ధర్నా లో యూనియన్ నాయకులు తురకా రామకృష్ణ, రాఘవులు అనేకమంది కాంట్రాక్టు ఉద్యోగులు పాల్గొన్నారు.

## మంత్రి రామానాయుడు కుమార్తె వివాహానికి హాజరు కానున్న చంద్రబాబు

### పాలకొల్లులో ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా కలెక్టర్


ప్రజాభూమి ప్రతినిధి, పాలకొల్లు



పాలకొల్లులో ఈనెల 24వ తేదీన జరగనున్న రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు కుమార్తె శ్రీజ, పవన్ ల వివాహానికి ముఖ్యమంత్రి చంద్రబాబు రానున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్లలో భాగంగా సోమవారం ఎంఎస్ ఎల్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ, ముఖ్యమంత్రి భద్రత సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంలో హెలిపాడ్ నిర్మాణం, కళ్యాణ వేదిక ప్రాంతాలను ప్రాంతాలను స్వయంగా పరిశీలించారు. హెలిపాడ్ వద్ద స్థానిక నాయకులు, ప్రముఖులు రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసేందుకు ఎల్ -1, ఎల్-2 ఏర్పాట్లు, బారి కేడింగ్ ఏర్పాట్లు, హెలిపాడ్ నుండి కళ్యాణ వేదిక చేరుకునే మార్గం, ముఖ్యమంత్రి కాన్వాయ్ పార్కింగ్ ప్లేస్, గ్రీన్ రూమ్, విఐపి రూమ్, కళ్యాణ వేదిక డయాస్, తదితర ప్రాంతాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంలో జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి, ముఖ్యమంత్రి సెక్యూరిటీ అధికారి రఘు బాబు, అదనపు ఎస్పీ వి.భీమారావు, నరసాపురం ఆర్డీవో దాసిరాజు, డి.ఎస్.పి డాక్టర్ శ్రీ వేద, జిల్లా ఆర్ అండ్ బి అధికారి శ్రీనివాసరావు, డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ గీతా బాయి, మున్సిపల్ కమిషనర్ విజయ సారథి, తహసిల్దార్లు వై.దుర్గా కిషోర్, గ్రంధి పవన్ కుమార్, మండల సర్వేయర్ ఎం.రాజామణి, పాల్గొన్నారు.

## ఘనంగా దసరా మహోత్సవాలు ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి,పాలకొల్లు :



దసరా మహోత్సవాలు సందర్భంగా పట్టణ, పరిసర ప్రాంతాల్లో శరన్నవరాత్ర మహోత్సవ వేడుకలు సోమవారం అత్యంత ఘనంగా ప్రారంభమయ్యాయి. పాలకొల్లు పట్టణ ఎడ్ల బజార్లో వేం చేసిన శ్రీ కనకదుర్గమ్మ దేవస్థానంలోనూ, పట్టణంలోని పెద్దింట్లమ్మ గుడి, అదే విధంగా దొడ్డిపట్ల, అడవి పాలెం, కొంతేరు పరిసర ప్రాంతాల్లోనూ కనకదుర్గమ్మ దేవస్థానంలలో దసరా మహోత్సవాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. దేవస్థానం తో పాటు పట్టణ, గ్రామాల్లోను అమ్మవార్లను నిలబెట్టుకుని దసరా మహోత్సవాలు కమిటీలుగా ఏర్పడి అత్యంత వైభవంగా నిర్వహించుకుంటున్నారు. ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరూ భక్తిశ్రద్ధలతో అమ్మవార్ల పూజలు నిర్వహించనున్నారు. అమ్మవార్ల ఉత్సవాల సందర్భంగా ఆయా ప్రాంతాల్లో పిల్లలు పెద్దలు సందడి నెలకొంది.

## క్షేత్రస్థాయిలో అర్జీదారులతో స్వయంగా మాట్లాడి చక్కని పరిష్కారం చూపాలి

### ధరఖాస్తులు పరిష్కారంలో అలసత్వం,నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



జిల్లా కలెక్టరేటు గోదావరి సమావేశ మందిరంలో సోమవారం జిల్లా స్థాయి ప్రజాసమస్యలు పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లాస్థాయీ అధికారులతో జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి నిర్వహించారు. జిల్లా కలెక్టరుతో పాటు జిల్లా రెవెన్యూ అధికారి వి.విశ్వేశ్వర రావు, ఆర్డీవో యం.అచ్యుత అంబరీష్, స్పెషల్ డిప్యూటీ కలెక్టరు యల్.దేవకిదేవి, డిఆర్డిఏ పిడి ఆర్.విజయ రాజు, నగర పాలక సంస్థ కమీషనరు ఏ.భాను ప్రతాఫ్, సర్వే ఏడి అన్సారీలు అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ మన దగ్గరకు వచ్చిన ఫిర్యాదుదారులతో ఆప్యాయతతో పలకరించి సమస్యలను పూర్తిగా విని చక్కని పరిష్కారం చూపాలని అన్నారు. పిజిఆర్ యస్ లో ప్రజలు సమర్పించిన అర్జీలుపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, అధికారులు క్షేత్రస్థాయిలో అర్జీదారులతో స్వయంగా మాట్లాడి నాణ్యమైన పరిష్కారాన్ని చూపాలన్నారు. వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపినప్పుడు అర్జీదారులు సంతృప్తి చెందుతారని అటువంటి పరిష్కారాలను విజయగాథలుగా జిల్లా కార్యాలయంకు పంపించాలని, పిజిఆర్ యస్ పట్ల ప్రజల్లో మరింత నమ్మకం, గౌరవం కలుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, జిల్లా కలెక్టరేటు సూపర్డెంట్లు, తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## భవాని భక్తుల సేవా శిబిరాన్ని ప్రారంభించిన ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి

ప్రజాభూమి ఏలూరు ప్రతినిధి



ప్రజల్లో భక్తిభావ చైతన్యాన్ని పెంపొందించే లక్ష్యంతో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టడం ఎంతో అభినందనీయమనీ ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి ప్రశంసించారు. ఏలూరు మినీబైపాస్ రోడ్డులో మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భవానీ మాలాధారణతో ఇంద్రకీలాద్రికి వెళ్ళే భక్తుల సౌకర్యార్ధం సోమవారం ఏర్పాటుచేసిన భవానీ భక్తుల సేవా శిబిరాన్ని ఎమ్మెల్యే చంటి ప్రారంభించారు. స్వయంగా భవానీ మాలాధారులకు వడైని అందించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఒకపక్క ప్రజాసేవలను నిర్విరామంగా నిర్వహిస్తూనే, మరోపక్క ఆధ్యాత్మిక కార్యక్రమాల మేళవింపుతో సేవాకార్యక్రమాలను ముందుకు తీసుకెళ్ళడం ఎంతో శుభపరిణామమన్నారు.ఇదే విధంగా భవిష్యత్తులో మున్సిపల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలనీ ఎమ్మెల్యే చంటి ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్ధసారధి, కార్పొరేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన దసరా మహోత్సవాలు: విద్యుత్ కాంతుల మధ్య అమ్మవార్లు

ప్రజా భూమి, కామవరపుకోట



ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామం కామవరపుకోట మండలంలో గ్రామాల్లో దేవీ నవరాత్రి దసరా మహోత్సవాలు నేటి నుండి ప్రారంభమయ్యాయి. తడికలపూడి గ్రామంలో ప్రగతి ఫ్రెండ్స్ సర్కిల్ యూత్ ఆధ్వర్యంలో తడికలపూడి పై సెంటర్ బస్టాండ్ వద్ద దేవీ నవరాత్రులు మహోత్సవాలు ఏర్పాటు చేయడం జరిగింది. ముందుగా తడికలపూడి గ్రామ శివారు ఉన్న శ్రీ అంకాలమ్మ తల్లి శ్రీ గంగానమ్మ తల్లి శ్రీ మహాలక్ష్మి తల్లి మరల ఆలయం వద్ద నుండి శ్రీ కనకదుర్గమ్మ తల్లి విగ్రహాలను ఊరేగింపుగా గ్రామంలో ఏర్పాటు చేసిన ఆలయ ప్రదేశాలకు మేళ తాళాలతో భారీ సంఖ్యలతో చిన్నపిల్లలు, పెద్దవారు భక్తులు గ్రామస్తులు భవాని మాలలు ధరించిన భవానీలు అందరూ కూడా ఊరేగింపులో పాల్గొని అమ్మవారు విగ్రహాలను ఆలయ ప్రదేశాల్లోకి తీసుకువెళ్లి ప్రతిష్టించి అమ్మవార్లకు పట్టు చీరలు పుష్పాలతో అలంకరణలు చేసి అందరూ కూడా భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించి మొదటి రోజు తీర్థ ప్రసాదాలను అందజేశారు. అంతేకాకుండా నవరాత్రులు ఆఖరి రోజున చిత్ర విచిత్ర వేషధారణలతో మేళతాళాలతో అమ్మవార్లను ఊరేగించడం జరుగుతుంది. ఈ తొమ్మిది రోజులు కూడా అమ్మవార్లకు ప్రతిరోజు రోజుకు ఒక అలంకరణతో పూజలు నిర్వహింప చేస్తారు . మండలంలో కామవరపుకోట, గుంటుపల్లి, జిలకరగూడెం, కె ఎస్ రామవరం, పోలాస గూడెం, సాగిపాడు, వీరి శెట్టి గూడెం, తూర్పు ఎడవెల్లి, వెంకటాపురం, ఉప్పలపాడు, తాడిచర్ల పంచాయతీలతోపాటు వివిధ గ్రామాలలో అమ్మవారి విగ్రహాలను ప్రతిష్టించి పూజ నిర్వహిస్తున్నారు.

## జీలుగుమిల్లి సర్కిల్లో పోలీసు 30 యాక్ట్ అమల్లో ఉంటుంది!

### రాజకీయ నాయకులు ప్రజలు సహకరించాలి!సిఐ వెంకటేశ్వరరావు

ప్రజా భూమి, జీలుగుమిల్లి



జీలుగుమిల్లి సర్కిల్ పరిధిలో ప్రజలకు పోలీసు విభాగం నుండి పోలీస్ 30 అమలులో ఉంటుందని సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకటేశ్వరావు అన్నారు.జీలుగుమిల్లి, బుట్టాయిగూడెం,టి. నర్సాపురం మండలాల్లో శాంతి భద్రతలను కాపాడడానికై సెప్టెంబర్ 30వ తేదీ వరకు పోలీస్ యాక్షన్ అమల్లో ఉంటుంది. ఈ కాలంలో అనవసరమైన గుంపులుగా కూడడం, ప్రజా శాంతి భంగం కలిగించే సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు వంటివి కఠినంగా నిషేధించబడతాయి.

**సెప్టెంబర్ 30 వరకు పోలీసులు చేపట్టే చర్యలు**:గుంపులుగా కూడకూడదుప్రజా శాంతి భంగం కలిగించకూడదు.ప్రజలకు ఇబ్బంది కలిగించే పనులు చేస్తే కఠిన చర్యలు తీసుకుంటారు.ఎవరైనా ఇద్దరు వ్యక్తుల మధ్య వ్యక్తిగతంగా జరిగిన గొడవలను పెద్ద గొడవలుగా పబ్లిసిటీ ఇచ్చి, ఆ గొడవను పెద్దసంఘటనగా చూపించడం గాని, వీడియోలు, ఫోటోలు తీసి సోషల్ మీడియాలో పెట్టడం గాని, పంచుకోవడం గాని చేస్తే వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి. చిన్న గొడవలను పెద్ద సమస్యలుగా చూపించడం వల్ల గ్రామాల్లో, పట్టణాల్లో శాంతిభద్రతలు భంగం కలిగే అవకాశం ఉంది. అలాంటి సందర్భాల్లో మీడియా ద్వారా లేదా సోషల్ మీడియా ద్వారా పెద్ద ఎత్తున ప్రచారం చేయడం మానుకోవాలి.వ్యక్తిగతంగా జరిగిన గొడవలను పెద్ద సమస్యగా చూపితే కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటారుఅందువల్ల ప్రజలందరూ ఈ విషయంలో పోలీసులు సహకరించి శాంతి భద్రతలను కాపాడాలని విజ్ఞప్తి.

## సకాలంలో వడ్డీలు చెల్లిస్తూ ఇన్సూరెన్స్ లభిస్తుంది సొసైటీ అధ్యక్షులు నక్క వేదవ్యాస శాస్త్రి

పెనుగొండ ప్రజాభూమి ప్రతినిధి



సొసైటీ సభ్యులు సకాలంలో వడ్డీలు చెల్లిస్తే ప్రతి ఒక్కరికి ఇన్సూరెన్స్ సౌకర్యం లభిస్తుందని పెనుగొండ వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షులు నక్క వేదవేశ శాస్త్రి అన్నారు. పెనుగొండ వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో సభ్యుల భద్రతకోసం అమలు చేస్తున్న జనతా ఇన్సూరెన్స్ పథకం ద్వారా ఒక కుటుంబానికి ఆర్థిక సహాయన్ని సోమవారం సొసైటీ అధ్యక్షులు నక్క వేదవ్యాసశాస్త్రి చేతుల మీదగా లబ్ధిదారులకి అందజేశారు.సొసైటీ సభ్యురాలు సిరికి ధనలక్ష్మి వ్యవసాయ రుణం తీసుకుని సకాలంలో వడ్డీలు క్రమం తప్పకుండా చెల్లించారు.ఆమెకు ఇన్సూరెన్స్ వర్తించడం వల్ల, ఇటీవల జరిగిన దురదృష్టకరమైన ప్రమాదంలో ఆమె పరమపదించడంతో,సంఘం తరఫున భర్త సిరికి గోవిందరావు కి రెండు లక్షల రూపాయల ఇన్సూరెన్స్ నగదును అందజేశారు.ఈ సందర్భంగా సొసైటీ అధ్యక్షులు నక్క వేదవ్యాస శాస్త్రి మాట్లాడుతూ సొసైటీ సభ్యులు రుణాలను తీసుకుని సకాలంలో వడ్డీ చెల్లించినట్లయితే ప్రతి ఒక్క సభ్యునికి ఇన్సూరెన్స్ సౌకర్యం లభిస్తుందని తద్వారా అనుకోని ప్రమాద సంఘటనలు ఏమైనా జరిగితే తదనంతరం ఇన్సూరెన్స్ ద్వారా వచ్చే నగదు కుటుంబానికి ఆర్థిక భరోసా ఇస్తుందని పేర్కొన్నారు. ప్రతి రైతు కుటుంబానికి అవసరమైన ఆర్థిక రక్షణ కల్పించడానికి ఇన్సూరెన్స్ పథకాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు. అలాగే భవిష్యత్తులో రైతులకు ఉపయోగపడే విధంగా వారి సంక్షేమానికి సొసైటీ మరిన్ని పథకాలను రూపొందించి అందుబాటులోకి తీసుకురానుందని తెలియజేశారు.

## పాములు వారి గూడెం లో నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

ప్రజాభూమి, జీలుగుమిల్లి



దేవీ నవరాత్రుల సందర్భంగా జీలుగుమిల్లి మండలంలోని స్వర్ణ వారి గూడెం పంచాయతీలో గల పాములు వారి గూడెం లోని రామా లయం వద్ద అమ్మవారి ఉత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభించారు. నేడు 9:30 గంటలకు ప్రారంభించి అక్టోబర్ రెండో తేదీ వరకు కు దేవీ నవరాత్రి ఉత్సవాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వహకులు చెప్పారు. మొదటిరోజు ఉత్సవాలలో భాగంగా ఎంద్ర ప్రగడ సత్యనారాయణ అనసూయ దంపతుల ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహింప చేశారు. ఉదయం సాయంత్రం మహిళా భక్తుల ఆధ్వర్యంలో దేవి దేవి స్తోత్రాలు, లలిత సహస్ర పట్టిస్తున్నారు. సాయంత్రం ప్రత్యేక పూజ అనంతరం తీర్థప్రసాదాలు భక్తులకు అందజేస్తున్నారు.

## గ్రామాలలో నీ ఆరోగ్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

### - డాక్టర్ సాయి సందీప్



ప్రజా భూమి, జీలుగుమిల్లి

గ్రామాలలో ఏర్పాటుచేసే ఆరోగ్య శిబిరాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కామయ్యపాలెం పీహెచ్ఈ డాక్టర్ సందీప్ అన్నారు. ములగలంపల్లి గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి 75వ సంవత్సర పుట్టినరోజు సందర్భంగా వారి సందేశాల మేరకు స్వస్త్ నారి స్వశక్తి పరివార్ ఆరోగ్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమం గ్రామ సర్పంచ్ సరియమ్ రాజు పీహెచ్సీ డాక్టర్స్ మరియు నర్స్ మరియు బిజెపి మండల వైస్ ప్రెసిడెంట్ వీరంకి బాలు, మండల బీసీ మోర్చా అధ్యక్షులు గద్దం రామకృష్ణ, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి ఎన్ లక్ష్మణ్, మండల సెక్రెటరీ ఊడా శ్రీనివాస్, గ్రామ ఒకటవ నెంబర్ వార్డ్ మెంబర్ బిజెపి మెంబెర్ ఊడా విజయ్ కుమారి, కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కుల సర్టిఫికెట్ల కోసం నాయకులు నిరసన దీక్ష ప్రారంభం



ప్రజా భూమి, కామవరపుకోట

నాయకుల కులస్థులు గత కొంతకాలం నుండి ఎస్టి సర్టిఫికేట్ల కోసం నిరంతరం పోరాడుతున్నప్పటికీ, ఇప్పటికీ ఎటువంటి పరిష్కారం లేకపోవడం పట్ల తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేస్తూ నిరసన దీక్ష చేపట్టారు. ఈ పదేళ్లలో అనేక అధికారులు మారినా, సమస్య మాత్రం యథాతథంగా కొనసాగుతూనే ఉందని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. సర్టిఫికేట్లు లేకపోవడం వల్ల పిల్లలు చదువులు కొనసాగిం చడమే కష్టసాధ్యమైందని, ఉన్నత విద్య, రిజర్వేషన్ సౌకర్యాలు, ఉద్యోగ అవకాశాలన్నీ దూరమవుతున్నాయని వారు తెలిపారు. సర్టి ఫికేట్ లేకపోవడం వల్ల, పిల్లలు చదువుమానేసి కూలి పనులు చేయా ల్సిన పరిస్థితి వస్తోందని, ఇది చివరికి వారి జీవితాలను నాశనం చేసే దిశగా ఈ ప్రభుత్వం నెట్టేస్తోందనితీవ్రంగా విమర్శించారు. సర్టిఫికెట్లు మంజూరు చేసి మా బిడ్డలను ఆదుకోండి అంటూ నిరసన చేపట్టారు.

## నూతన కార్యవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం:

ప్రజా భూమి టి.నరసాపురం

లూయిస్ డాగురె ఫోటో వీడియో గ్రాఫర్ ల సంక్షేమ సంఘం నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం సోమవారం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అధ్యక్షులు చిన్ని చేతుల మీదుగా నూతన అధ్యక్షులు వాసు, ఉపాధ్యక్షులు మహారాజ్, కార్యదర్శి ప్రసాద్, సంయుక్త కార్యదర్శి మహేష్, ట్రెజరీ ఈశ్వర్, కార్యవర్గ సభ్యులు రవి,సునీల్,సాయి,చేతప్రమాణ స్వీకారం చెపించడం జరిగినది,, ఏలూరు జిల్లా అధ్యక్షుడు చిన్ని మాట్లాడుతూ టి.నరసాపురంలో ఈ యూనియన్ మంచి ప్రగతి పథంలో రాణిస్తూ సేవాకార్యక్రమాలు చేస్తుంది. ఆపదలో వున్న ఫోటోగ్రాఫర్లు కుటుంబానికి తొడుగ వుండడానికి “కుటుంబ బరోసా” అనే మంచి బృహత్కార కార్యక్రమం ఈరోజు ఈ యూనియన్ నుండే ప్రారంభించడం మంచి అలోచన అని కొనియాడారు,, ఆపదలో వున్నవారికి ప్రతి ఒక్క ఫోటోగ్రాఫర్ సహాయం చేయడమే ఈ కుటుంబ బరోసా కార్యక్రమం ముక్యవుదేశం అన్నారు,,ప్రెసిడెంట్ వాసు మాట్లాడుతు ఫోటోగ్రఫీ నన్ను ప్రెసిడెంట్ గా చేసినందుకు ఫోటోగ్రాఫర్స్ అందరికి కృతజ్ఞతలు తెలియజేసారు,వైస్ ప్రెసిడెంట్ మహరాజ్ మాట్లాడు టెక్నాలజీ ని ప్రతి యూనియన్ మీటింగ్ లో తెలియచేసేవాడిగా ప్రతిభ వున్న వారి దగ్గర నుండి తెలియని వారికితెలిసేవిధముగా క్రుసి చేస్తానని తెలియజేశారు , కార్యదర్శి ప్రసాద్ మాట్లడుతూ యూనియన్ లో మంచి కార్యక్ర మాలు చేసి ప్రాణాలిక చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి ప్రదీప్, కోసాదికారి మూర్తి,వర్కింగ్ ప్రెసిడెంట్ సూరిబాబు,జిల్లా కన్వీనర్ ఖాన్, అమీర్ బాషా, ప్రసాద్, శివాజీ ఫ్యాకల్టీ, జీలుగుమిల్లు జంగారెడ్డిగూడెం అధ్యక్షుల కార్యదర్శి లు, టి.నరసాపురం యూనియన్ సభ్యులు పాల్గొన్నారు



# ప్రజాభూమి

కాకినాడ, కోనసీమ 5

మంగళవారం , 23 సెప్టెంబర్, 2025


## అబ్దుల్ కలాం స్కూల్లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



ప్రజాభూమి, వి.ఆర్.పురం.

తెలుగు రాష్ట్రాల్లో జరుపుకునే బతుకమ్మ సంబరాలు సోమవారం అబ్దుల్ కలాం స్కూల్ ఆవరణలో అంబరాన్ని అంటాయి. విద్యార్థినులు సాంప్రదాయ దుస్తులు ధరించి రంగు రంగుల పూలను పేర్చి అలంకరించిన బతుకమ్మల చుట్టూ చప్పట్లు, కోలాటం కొడుతూ ఒక లయతో అడుగులు వేస్తూ వలయంగా తిరుగుతూ బతుకమ్మ పాటలను పాడారు. ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ యం.డి.సాదత్ బతుకమ్మ సంబరాల విశిష్టత గురించి మాట్లాడుతూ సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచేది బతుకమ్మ పండుగ, తెలుగింటి ఆడపడుచులు అంతా సంబరంగా జరుపుకునే వేడుకని బతుకమ్మ పండుగని ఇదో పూల పండుగని, ప్రకృతిని పూజించే పండుగని, తొమ్మిది రోజుల పాటు ఆడి పాడి గౌరీ దేవిని అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే పూల సంబరం బతుకమ్మ పండుగని ఎంగిలి పూల బతుకమ్మతో ప్రారంభమయ్యే ఈ వేడుకలు సద్దుల బతుకమ్మతో ముగుస్తాయని తొమ్మిది రోజులపాటు సాగి సద్దుల బతుకమ్మ రోజు గౌరమ్మను సాగనంపడంతో ముగుస్తాయని, ప్రకృతిలో లభించే ప్రతి పువ్వు ఏరికోరి తెచ్చి, రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, నిత్యం గౌరీదేవిని తమ ఆటపాటలతో పూజిస్తారని, అందరూ కలిసి సంతోషంగా పాటలు పాడుతూ, బతుకమ్మ ఆటలు ఆడతారని అన్నారు. ఒకరు పాడుతుంటే మిగతా వారంతా వారికి వంత పాడతారని, బతుకమ్మలను పేర్చి మహిళలు సంబరాలు జరుపుకుంటారని, తొమ్మిది రోజుల బతుకమ్మలు ఎంగిలిపూల బతుకమ్మ, అటుకుల బతుకమ్మ, ముద్దపప్పు బతుకమ్మ, నానబియ్యం బతుకమ్మ, అట్ల బతుకమ్మ, అలిగిన బతుకమ్మ, వేపకాయల బతుకమ్మ, వెన్నముద్దల బతుకమ్మ, సద్దుల బతుకమ్మలు గా కొలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రామలక్ష్మి, ఉపాధ్యాయులు రమ్య, లహరి,మీనా, అశ్విని, సుధా రాణి, దుర్గా భవాని మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎర్రవరం లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పోషణ మాసం సుపోషిత్ భారత్ సక్ష భారత్






ప్రజాభూమి ప్రతినిధి ఏలేశ్వరం

ప్రత్తిపాడు ఐ సి డి ఎస్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో (మహిళా శిశు సంక్షేమ శాఖ ) ఏలేశ్వరం మండలం యర్రవరం సెక్టార్ నందు 8వ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం సోమవారం చేపట్టారు. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు కు పలు అంశాలపై అవగాహన కల్పించారు.విద్యార్థినుల తండ్రులతో బైక్ లపై పోటీ నిర్వహించారు. విజేతలకు బహుమతులు అందజేశారుఈ సందర్భంగా సీడీపీఓ పద్మావతి మాట్లాడుతప్రధానంగా స్థూలకాయ నివారణ చెక్కర మరియు నూనె వినియోగంపై అవగాహనచేపట్టామన్నారు. బాల్య దశ సంరక్షణ శిశు మరియు చిన్నపిల్లల ఆహారపు అలవాట్లపై అవగాహన , స్థానికనికి మద్దతు గ్రామీణ శక్తికి మార్గం పోషణకు బలమైన పునాది అని తల్లిదండ్రులకు సూచించామన్నారు. పోషణ మరియు సంరక్షణలో పురుషుల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం ముఖ్యం అని తెలిపారు. చిన్నారులకు పోషక విలువలు గల ఆహారంతో పాటు వారి ఆరోగ్యం పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సందర్భంగా తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిహెచ్ రవికుమార్ వర్మ, సిడిపిఓ పద్మావతి,గ్రామ సర్పంచ్ బీసెట్టి అప్పలరాజు,టీడీపీ నాయకులు బసా ప్రసాద్, మైరాల కనకారావు,గంగిరెడ్ల మణికంఠ,ఆకుల నాని,పంచాయతీ కార్యదర్శి వర్మ,సెక్టార్ సూపర్వైజర్ జి చక్రవేణి,అంగన్వాడీ టీచర్స్ ఎస్ ఎల్ వి నాగమణి, పి అనంత, ఎన్ అమ్మాజీ , పి చంద్రావతి, కే బుజ్జమ్మ , హెల్పర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయలో ఘనంగా స్టూడెంట్ లెడ్ సమావేశం

ప్రజాభూమి ప్రతినిధి ప్రత్తిపాడు




కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం శ్రీ ప్రతిభ విద్యాలయలో స్టూడెంట్ లెడ్ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా లీడ్ సిఎస్ఎమ్ ఎమ్ విజయ్ మరియు వన్ లెర్న్ ఎకడమిక్ మేనేజర్ శ్రీ వియ్యపు రాజ్ పాల్గొని ప్రీ ప్రైమరీ కరికులమ్ వన్ లెర్న్ గురించి,లీడ్ సిస్టం గురించి తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ సందర్భంగా చిన్నారులు వివిధ రకాల కృత్యాలు ప్రదర్శించారు. ఈ సందర్భంగా శ్రీ ప్రతిభ విద్యాలయ అధినేత దాసం శేషారావు మాట్లాడుతూ తల్లిదండ్రులు మరియు



ఉపాధ్యాయులు సత్ప్రవర్తనే మంచి విద్యార్థిని తయారు చేయగలదని, విలువలతో కూడిన విద్యనందిస్తూ వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీసి, వారిని ప్రయోజకులుగా తయారు చేయడమే మా ప్రధాన ఉద్దేశ్యమన్నారు.గ్రామీణ ప్రాంతంలో ప్రతిష్టాత్మకమైన ఐఐటి,జెఇఇ,నీట్ కోర్సులను ప్రవేశ పెట్టామని,భారీ వర్షం కూడా లెక్క చేయకుండా సమావేశానికి హాజరైన తల్లిదండ్రులు ఎంతో ఆనందించి, సలహాలు,సూచనలు ఇచ్చినందుకు, వారి సహకారానికి హృదయపూర్వక ధన్యవాదములు తెలియజేస్తున్నామన్నారు .తల్లిదండ్రులు మాట్లాడుతూ విద్యార్థుల వారివారి స్థాయిల ఆధారంగా సరళమైన రీతిలో ఇంగ్లీష్ భాషను ఈ ఎల్ జి ఏ (ఇంగ్లీష్ లాంగ్వేజ్ అండ్ జనరల్ అవేర్నెస్ ) అనే సబ్జెక్టును సింగపూర్ నూతన విధానంలో బోధిస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో నాగేశ్వరరావు,ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణ, లీడ్ ఎకడమిక్ కోఆర్డినేటర్ ఎమ్ రాణి,ప్రీ ప్రైమరీ ఇంచార్జ్ సుజాత,ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనం గా మోహన్ నగర్ లో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

### - 108 కళశాలతో మహిళలు ఊరేగింపు - కలశం ఎత్తుకున్న మాజీ ఎమ్మెల్యే వర్మ





ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో 15వ వార్డు మోహన్ నగర్ సోమవారం ఉదయం శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయం వద్ద శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి ఈరోజు అమ్మవారు శ్రీ బాల త్రిపురసుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. తొలుత అమ్మవారి ఆలయం వద్ద అధిక సంఖ్యలో మహిళలు కలశాలతో అమ్మవారి ఆలయానికి చేరుకుని ఆలయం వద్ద నుండి గ్రామం అంతా తిరుగుతూ అమ్మవారి శరణ ఘోష తో ఊరేగింపు నిర్వహించారు ఈ ఊరేగింపు లో ప్రత్యేకం గా భవానీలు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి భజనలు చేస్తూ అమ్మవారి పాటలు పాడారు అనంతరం ఆలయానికి చేరుకుని అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పాలతో అభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.న్ వర్మ పాల్గొన్నారు ఆయనకు మోహన్ నగర్ కౌన్సిలర్ రాయుడు శ్రీనుబాబు శాలువ కప్పి పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు అనంతరం మాజీ ఎమ్మెల్యే వర్మ అమ్మవారి దర్శనం చేసుకొని అమ్మవారి ఆశీస్సులు ఈ గ్రామ ప్రజలపై ఉండాలని కోరుకుంటున్నాను అని మీడియా కు తెలిపారు ఈ కార్యక్రమంలో బొజ్జ సతీష్ కొరుప్రోలు శ్రీనివాస్,కోళ్ల బంగారుబాబు,సోము సత్తిబాబు,కొండేపూడి ప్రకాష్ కొరుప్రోలు వీరబాబు,నాళం స్వామి, పైలా లక్ష్మణ్,గొర్ల సత్తిబాబు,బొబ్బిలి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు

## అన్నా క్యాంటీన్ లో పేదలకు ఉచిత అన్నదానం

### నిర్వహించిన జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్

ప్రజాభూమి.ప్రతినిధి జగ్గంపేట..



జగ్గంపేట, స్థానిక కాకినాడ రోడ్ లోని ఎన్టీఆర్ స్మారక మందిరం వద్ద గత నాలుగు సంవత్సరాలుగా జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ కు ఈ వారం జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామానికి చెందిన బిక్కిన సూర్యరావు అనసూయమ్మ దంపతుల జ్ఞాపకార్థం వారి కుమారుడు బి క్కిన శేషగిరిరావు(బాబి) ఆర్థిక సహాయంతో పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ముఖ్యఅతిథిగా హాజరై పేదలకు అన్నం వడ్డించారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య డైరెక్టర్ కొత్త కొండబాబు మాట్లాడుతూ బిక్కిన బాబి ఆర్థిక సాయంతో అన్న క్యాంటీన్ లో పేదలకు అన్నదానం నిర్వహించామని, తొందరలోనే జగ్గంపేటలో ప్రభుత్వ అన్న క్యాంటీన్ ఏర్పాటు అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, ముసిరెడ్డి నాగేశ్వర రావు, కొత్త కొండబాబు, పాండ్రంగి రాంబాబు, బుర్రి సత్తిబాబు, దేవరపల్లి మూర్తి, కంటే రామారావు, పీలా మహేష్, వెలిశెట్టి శ్రీను, రాయి సాయి, వేములకొండ జోగారావు, యల్లమిల్లి సీఎం, బద్ది సురేష్, కుంచె రామకృష్ణ, పోలినాటి ధర్మానందకుమారి శాస్త్రి, ముసిరెడ్డి శ్రీనివాస్, కాకరపల్లి కామేష్, ఎండి కాజా, ఎమ్మెన్నార్ యూత్ సభ్యులు పాల్గొన్నారు.

## గోవిందపురంలో మ్యాజిక్ డ్రైన్లకు శంకుస్థాపన

### చేసిన నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నవీన్.

ప్రజాభూమి ప్రతినిధి జగ్గంపేట.



జగ్గంపేట మండలం గోవిందపురం గ్రామంలో మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులు 38 లక్షల రూపాయలతో మ్యాజిక్ డ్రైన్లు నిర్మాణం కోసం సోమవారం నియోజవర్గ అభివృద్ధి కమిటీ చైర్మన్, జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ చేతుల మీదుగా శంకుస్థాపన మహోత్సవం జరిగింది. అనంతరం గోవిందపురం సర్పంచ్ కమ్మిల వెంకటేశ్వర రావు,అధ్యక్షతన నిర్వహించిన సభలో నవీన్ మాట్లాడుతూ జగ్గంపేట నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమం అందించాలంటే ఒక జ్యోతుల నెహ్రూ వల్లే సాధ్యమని ఈరోజు ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు అమలు చేస్తూనే గ్రామాల్లో సిమెంట్ రోడ్లు డ్రైన్లు మౌలిక వసతులు కల్పిస్తుందని దీనికి మనందరం చంద్రబాబుకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కు కృతజ్ఞతలు తెలియజేయాలని అన్నారు. నియోజవర్గంలో గోవిందపురం నుంచి మ్యాజిక్ డ్రైన్లు నిర్మాణం ప్రారంభిస్తున్నామని గిరిజనులకు కుల ధ్రువీకరణ పత్రాలు అందించే చర్యలు కూడా చేపడుతున్నామని అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలతో పాటు జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ద్వారా కూడా నియోజకవర్గంలో అనేక రకాల సేవా కార్యక్రమాలు కూడా చేస్తున్నామని ముఖ్యంగా పెళ్లి కానుక పేద పిల్లల మోములో చిరునవ్వులు చిందించే విధంగా అందిస్తున్నామని నవీన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్వీఎస్ అప్పలరాజు, పైడిపాల సూరిబాబు, బుర్రి సత్తిబాబు, అడబాల వెంకటేశ్వరరావు, దేవరపల్లి మూర్తి, రేఖ బుల్లి రాజు, నీలం శ్రీను, పాండ్రంగి రాంబాబు, సర్వసిద్ధి లక్ష్మణరావు, ఎంపీటీసీ సామి దాల జానకి, కొల్లు బాబురావు, గొట్టిముక్కల నాని రాజు, హనుమంతు పద్మనాభం, కొల్లు రామకృష్ణ, రామిరెడ్డి ఏసు ధర్మరాజు, ఎంపీడీవో చంద్రశేఖర్, పంచాయతీ సెక్రెటరీ, ఉపాధిహామీ ఈసీ, ఏపీవో, సిబ్బంది పాల్గొన్నారు.

## ఉప్పాడలో మత్స్యకారుల సమావేశంనేటి నుండి మత్స్యకారుల ధర్నా

### పొల్యూషన్ ఫ్యాక్టరీలను తక్షణమే తొలగించాలి

### సమావేశ అనంతరం పోలీస్ రెవిన్యూ అధికారులకు వినతి పత్రం.

యు.కొత్తపల్లి, ప్రజాభూమి



అరబిందో ఫ్యాక్టరీ,మరియు దివీస్ సముద్రంలోకి పొల్యూషన్ వదులుతున్న ఫ్యాక్టరీలు తొలగించాలని యు కొత్తపల్లి మండలం మత్స్యకారులు సోమవారం ఉదయం సమావేశం ఏర్పాటు చేసుకున్నారు. ఫ్యాక్టరీల ద్వారా వచ్చే కెమికల్స్ వల్ల సముద్రంలోకి వదలడంతో మత్స్య సంపద నశించిపోతుందని, రానున్న రోజుల్లో మత్స్యకారుల జీవన ఉపాధి చాలా కష్టమవుతుం దని దీనిపై నేటినుండి ధర్నా చేపడుతున్నట్లు మత్స్యకార నాయకులు తెలిపారు. సమావేశంలో పలువురు మత్స్యకారులు మాట్లాడారు. గత ప్రభుత్వం, ప్రస్తుత ప్రభుత్వానికి, ఉన్నత అధికారులకు ఎన్నోసార్లు మత్స్యకారులు బాధలను వినతి పత్రాల ద్వారా అందజేశామని మత్స్యకారులు అన్నారు. అయినా సరే తమకు న్యాయం జరగలేదని ధర్నాకి ఏకపక్షంగా మత్స్యకారులు నిర్ణయం తీసుకుంటున్నారు.యు కొత్తపల్లి మండలంలో ఉన్న పలు గ్రామాల నుంచి పార్టీలకు అతీతంగా అధిక సంఖ్యలో మత్స్యకారులు పాల్గొని వారి బాధలను వినిపించారు.. అనంతరం యు కొత్తపల్లి పోలీసులకు,రెవెన్యూ అధికారు లకు ధర్నాకు అనుమతి ఇవ్వాలని ర్యాలీగా వెళ్లి వినతి పత్రం అందజేశారు. ఫ్యాక్టరీల ద్వారా కలుషిత కెమికల్స్ సముద్రంలోకి వెళ్లడంతో. మత్స్య సంపద నశించిపోతుందని,గత ఎనిమిది నెలలుగా మత్స్య సంపద లేక. మత్స్యకారులు అల్లాడిపోతు న్నారని వినతిపత్రంలో తెలియజేశారు. తక్షణమే ఫ్యాక్టరీలను తొలగించాలని త్వరలోనే ఆడ,మగ పిల్లలు ఉప్పాడ. రింగ్ రోడ్డు సమీపంలో. నాలుగు రోడ్లు మూసివేసి రోడ్డులో ధర్నాకు దిగుతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సూరడ రాజు, జనసేన నాయకులు ఉమ్మిడి జాను, గంటా విజయ్ కుమార్, సర్పంచ్ నక్కా మణికంఠ, చోడిపల్లి ప్రసాద్, మత్స్యకారులు నాయకులు పాల్గొన్నారు

## ఎస్డిసి కి వినతిపత్రం అందించిన పోలవరం నిర్వాసితులు



ప్రజాభూమి, విఆర్.పురం.

మండలంలాని చిన్న మట్టపల్లి పంచాయితీ నుండి పోలవరం నిర్వాసిత ప్రజలు, స్థానిక సర్పంచ్ పిట్ట రామారావు, ఎస్టీ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు కోటం జయరాజు ఎస్డి సి బాలకృష్ణ రెడ్డి కి సోమవారం సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందించారు. గుండుగూడెం, చింతరేగుపల్లి గ్రామస్తులు పలుసమస్యలమీద ఎస్డిసిని కలిసి సమస్యలను విన్నవించారు. గుండుగూడెం చింతలేగుపల్లి పిడిఎఫ్ 160 ఇందులో గుండుగూడెంలో 55 పిడిఎఫ్లు అలాగే చింతరేగుపల్లి పిడిఎఫ్ 105 మొత్తం కలిపి ఒక చోటే పునర్వాసం కల్పిస్తే బాగుంటుందని అలాగే భూమికి భూమి మొత్తం 149 ఎకరాలు భూమి ఉంది కాబట్టి దగ్గర్లోనే ఇవ్వాలని ఎస్డిసి కి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు కట్టి రామారావు మడివి బాలరాజు పాయం సత్యనారాయణ, సోడి రవి, కుంజ రామారావు తదితరులు పాల్గొన్నారు.

## హ్యూమన్ రైట్స్ కాకినాడ జిల్లా సెక్రటరీ గా సూర్యనారాయణ



ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లాపిఠాపురం నియోజకవర్గం గొల్లప్రోలు మండలం దుర్గాడ గ్రామానికి చెందిన డాక్టర్ చింతలపూడి సూర్యనారాయణ థామస్గత కొన్ని సంవత్సరాలుగా ఉచిత వైద్య సేవలు చేస్తూ ఆహారం వస్త్రాలు పంచుతూ అనేక సహాయ సేవా కార్యక్రమలు చేస్తున్నారు వీరి సేవలను గుర్తించిన ఫోకస్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్, జాతీయ రాష్ట్ర అధ్యక్షులు కాకినాడ జిల్లా ప్రెసిడెంట్, ఫోకస్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ సెక్రటరీగా నియమించి జాతీయ అధ్యక్షులు కె.ఆనంద్ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు కొత్తలి గౌరి నాయుడు దళిత సంఘ రాష్ట్ర అధ్యక్షురాలు పైలి జ్యోతి కాకినాడ జిల్లా అధ్యక్షులు దిమ్మిలి అప్పారావు (స్టీఫెన్)కలిసి పెద్దాపురం డీఎస్పీ శ్రీహరి రాజు(డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ పెద్దాపురం మరియు తొండంగి ఎస్ఐ జగన్ మోహన్ చేతుల మీద గా ఐడెంటిటీ కార్డ్ అందజేశారు.ప్రజలకు రాజ్యాంగం ఇచ్చిన మానవ హక్కులకు ఏమాత్రం భంగం కలిగిన ప్రజల తరపున పనిచేయడానికి ఫోకస్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జాతీయ రాష్ట్ర కార్యవర్గం సిద్ధంగా ఉంటుందని ప్రజల తరపున మా గొంతును వినిపిస్తామని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా కార్యవర్గం మరియు తదితరులు పాల్గొన్నారు.

## జేవిఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో లింగవరం కాలనీ దేవీ నవరాత్రుల మహోత్సవం ప్రారంభం




ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం పట్టణంలో జే. వి. ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేవి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా సోమవారం ప్రారంభించారు.గత 15 సంవత్సరాలగా ఏలేశ్వరం పట్టణం లింగవరం కాలనీ నందు జువ్విన వీర్రాజు వీరరాఘవమ్మ , దంపతుల చేతులు మీదుగా ప్రజల సహకారంతో దేవి నవరాత్రి పూజల అత్యంత భక్తి శ్రద్ధలతో చేపడుతున్నారు. అమ్మవారి విగ్రహాని భక్తులు నడుమ గ్రామ పురవీధిలో ఊరేగింపు చేపట్టారు. అనంతరం మండపంలో వేద పండితులు ప్రత్యేక పూజలుతో అమ్మ వారి విగ్రహని ప్రతిష్ట జరిపి నవరాత్రి లో రోజుకు ఒక అలంకారంతో తొమ్మిది రోజుల ప్రత్యేక పూజలు చేపట్టనున్నారు.దుర్గా దేవి విగ్రహం ఊరేగింపు సందర్భంగా గ్రామంలో ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. ఈ సంద ర్భంగా జువ్విన వీర్రాజు, వీర రాఘవమ్మలు మాట్లాడుతూ, గత పదిహేను సంవత్సరాలుగా ఈ లింగవరం కాలనీలో గ్రామస్తులు సహకారంతో దుర్గమ్మ అమ్మవారి విగ్రహాన్ని ప్రతిష్టించి నవరాత్రులు తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు చేపడతామని అన్నారు ఇదే కాలనీ వాసులతో సాంస్కృతిక కార్యక్రమాలైనా కోలాటం భజన తదితర కార్యక్రమాలతో భక్తులను అలరించనున్నాయని తెలిపారు ప్రతిరోజు కుంకుమ పూజలు ప్రత్యేక పూజలు నిర్వహించబడతాయని కావున భక్తులు వినియోగించుకోవాలని కోరారు. గత 15 సంవత్సరాలుగా ఈ అమ్మవారికి పూజలు మా చేతుల మీదగా జరగడం మా పూర్వజన్మ సుకృతమని జేవియర్ ట్రస్ట్ సభ్యులు వీర్రాజు వీర రాఘవ దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పంచాయతీ చైర్మన్ అలమండ సత్యవతి చలమయ్య, నాయకులు సామంతుల సూర్యకుమార్ వాగు బలరాం, బదిరెడ్డి వెంకన్న బాబు. సఖిరెడ్డి బుజ్జి, సామంతుల ఫణి ప్రముఖులు భక్తులు పాల్గొన్నారు.

## సీలింగ్ భూములు పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించే వరకు పోరాడుతాం

### ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

ప్రజా భూమి గండేపల్లి.



గండేపల్లి మండలం జడ్ రాగంపేట రెవెన్యూ గ్రామ పరిధిలోని సీలింగ్ భూమిని జెడ్ రాగంపేట,నీలాద్రి రావు పేట గ్రామాలలోని ఇల్లు లేని దళిత, ఇతర పేదలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గండేపల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ముందుగా గండేపల్లి సెంటర్ నుండి నేషనల్ హైవే రోడ్డు పై తహసిల్దార్ కార్యాలయం వరకు భారీ ప్రదర్శన నిర్వహించి, అనంతరం తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా ధర్నా నిర్వహించి, తహసిల్దార్ కి వినతి పత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఏపీ ఆర్ సి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ ఇళ్ల స్థలాలు ఇస్తున్నామని ప్రభుత్వం ప్రచారం చేసుకుంటుందని, క్షేత్రస్థాయిలో ప్రజలకు ఇళ్ల స్థలాలు ఇచ్చిందేమీ లేదని విమర్శించారు. 78 ఏళ్ళ స్వతంత్ర భారతంలో నేటికీ ఉండడానికి ఇల్లు లేక అనేక వందల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అద్దె ఇళ్లల్లో, రోడ్డు, కాలువలు వారన గుడిసెలు వేసుకుని అనేక ఇబ్బందులు ఎదుర్కొంటూ జీవిస్తున్నారన్నారు. జడ్. రాగంపేట గ్రామ రెవెన్యూ పరిధిలో సర్వేనెంబర్ 204 లో సుమారు 12 ఎకరాల భూమి నిరుపేయంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వల్లూరి రాజబాబు, కర్నాకుల రామలింగేశ్వరరావు, కుంచె అంజిబాబు, కడితి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## 27 నుండి వాలీబాల్ టోర్నమెంట్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




దసరా సెలవులు క్రీడాకారులకు ఉల్లాసాన్ని కలిగించాలన్న ఉద్దేశంతో ఈ నెల 27వ తేదీ నుండి వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు మనోజ్ జూలియట్ (మింటూ) తెలిపారు. రెండు రోజులపాటు జరిగే ఈ టోర్నమెంట్ లో ఈ ప్రాంత వాలీబాల్ జట్లతో పాటు కర్ణాటక ప్రాంత వాలీబాల్ జట్లు పాల్గొనవచ్చని ఆయన తెలిపారు. టోర్నమెంట్ విజేతగా నిలిచే జట్టుకు రూ.15 వేల నగదు, రన్నర్ జట్టుకు రూ.7500 నగదు బహుమతి అందజేయడం జరుగుతుందని తెలిపారు. క్రీడాకారులకు మధ్యాహ్న భోజన సౌకర్యం కూడా కల్పించినట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న వాలీబాల్జట్లు ఈ నెల 25వ తేదీ లోపు పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన సూచించారు.

## పంట కోత ప్రయోగాలపై శిక్షణ కార్యక్రమం

ప్రజాభూమి, పుట్లూరు.



మండల వ్యవసాయ అధికారి కార్యాలయం నందు సోమవారం గ్రామస్థాయి అధికారులకు పంటకు కోత ప్రయోగాలపై శిక్షణ ఇవ్వడం జరిగినది. ఇందులో భాగంగా పంటకోత ప్రయోగాల ప్రాముఖ్యత, అవగాహన కల్పించే పద్ధతులపై శిక్షణ ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా మండల సహాయ గణాంక అధికారి విజయ్ కుమార్ మాట్లాడుతూ పంట కోత ప్రయోగాలు ఏ విధంగా నిర్వహించారో సిబ్బందికి శిక్షణ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఆర్ కాత్యాయని, మండల సహాయ గణాంక అధికారి విజయ్ కుమార్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి పి చిన్ననాగిరెడ్డి, రైతు సేవ కేంద్రాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చౌడేశ్వరి దేవి ఆలయంలో ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజాభూమి, లేపాక్షి



మండల పరిధిలోని చోళ సముద్రం గ్రామంలో వెలసిన చౌడేశ్వరి దేవి ఆలయంలో లేపాక్షి వీరభద్రాలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమా నందన్ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. ఉదయం చౌడేశ్వరి దేవి ఉత్సవ విగ్రహానికి ఆలయ అర్చకులు చౌడప్ప, నంజుండప్పలు అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం వివిధ రకాల పుష్పాలతో బాలా త్రిపుర సుందరిగా తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమం నిర్వహించారు. భక్తజన సందోహం మధ్యన అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిగాయి. ఆలయానికి విచ్చేసిన భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు.

## శరన్నవరాత్రి ఉత్సవాలకు రావాలని జిల్లా కలెక్టర్, ఎస్పీలను ఆహ్వానించిన చైర్మన్






ప్రజాభూమి, లేపాక్షి

లేపాక్షి వీరభద్రాలయంలో నిర్వహిస్తున్న శరన్నవరాత్రి ఉత్సవాలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్ లను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ సోమవారం ఆహ్వానించారు. లేపాక్షి ఆలయంలో నిర్వహించే శరన్నవరాత్రి ఉత్సవాలకు ఓ ప్రత్యేకత ఉందన్నారు. గతంలో కంటే ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు వారికి తెలియజేశారు. లేపాక్షి వీరభద్రాలయంలో నిర్వహిస్తున్న శరన్నవ రాత్రి ఉత్సవాల్లో భాగస్వాములు కావాలని చైర్మన్ పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్, ఎస్పీలు ఉత్సవాలకు వస్తామని పేర్కొన్నట్లు చైర్మన్ తెలిపారు.

## ఆర్డిటి విషయంలో జిల్లాకు అన్యాయం జరగనివ్వం

### మంత్రి లోకేష్ చొరవపై ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



కూటమి ప్రభుత్వంలో అనంతపురం జిల్లాకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగదని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ. రెన్యూవల్ విషయంలో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో.. మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు. ఆర్డీటీ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాల్లో అందిస్తున్న సేవలు అందరికీ తెలిసిందేనన్నారు. కొన్ని లక్షల కుటుంబాలు ఈ సంస్థపై ఆధారపడ్డాయన్నారు. ఈ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ. రెన్యూవల్ చేయకపోవడం వలన విదేశాల నుంచి వచ్చే విరాళాలు ఆగిపోతున్న విషయంపై అంతటా ఆందోళన ఉందన్నారు. దీనిపై తాము ఇప్పటికే మన రాష్ట్ర ఎంపీల ద్వారా ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు హోం మంత్రి అమిత్ షాను కలిసి ఆర్డీటీ విషయాన్ని వివరించామన్నారు. ఆయన కూడా సానుకూలంగా స్పందించారన్నారు. అయితే తాజాగా దీనిపై ప్రజల్లో ఆందోళన పెరిగిపోతున్న నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ స్వయంగా కేంద్రంతో మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఆర్డీటీ సంస్థ నిర్వాహకులు మాంఛో ఫెర్రర్, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌తో సమావేశమయ్యారన్నారు. ఈ సందర్భంలో మంత్రి లోకేష్ స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఆర్డీటీ సంస్థకు తాత్కాలిక పరిష్కారం కంటే శాశ్వత పరిష్కారం చూపే విధంగా కేంద్రంతో మాట్లాడుతున్నారన్నారు. ఈ విషయంలో మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న చొరకు అనంతపురం నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే ఆర్డీటీ విషయంలో ?ఒక మంచి వార్త వింటారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆర్టీటీ సంస్థకు గాని, జిల్లా ప్రజలకు గాని ఇబ్బందికర పరిస్థితులు ఎప్పుడూ ఉండబోవని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ప్రజలు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

## బాలా త్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనమిచ్చిన లేపాక్షి దుర్గాదేవి

- భక్తజన సందోహం మధ్యన నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం
- చైర్మన్ కరణం రమానందన్





ప్రజా భూమి, లేపాక్షి

శిల్పకళారామంగా ప్రసిద్ధి పొందిన లేపాక్షి వీరభద్రాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ సోమవారం ప్రారంభించారు. ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమారులు ఉదయం దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం స్వామివార్లను వివిధ రకాల పుష్పాలతో అందంగా తీర్చిదిద్దారు. దుర్గాదేవికి కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అనంతరం అమ్మవారిని బాలా త్రిపుర సుందరీ దేవిగా అర్చకులు తీర్చిదిద్దారు. ఈ సందర్భంగా జరిగిన ప్రత్యేక పూజల్లో ఆంధ్ర, కర్ణాటక ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, గత రెండేళ్లుగా శరన్నవరాత్రి ఉత్సవాలనుర స్థానికుల సహాయంతో భక్తజన సందోహం మధ్యన ఘనంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. హిందూపురం శాసనసభ్యులు నందమూరి బాలకృష్ణ ను స్ఫూర్తిగా తీసుకొని ఆలయంలో శరన్నవరాత్రి ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. అక్టోబర్ రెండవ తేదీ వరకు దుర్గాదేవి వివిధ అలంకారాలలో భక్తులకు దర్శనమిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే పిఏ బాలాజీ,రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప, టిడిపి మండల కన్వీనర్ అభిలాష్, మాజీ ఎంపీపీ ఆనంద్ కుమార్, బిజెపి మండల కన్వీనర్ నరసింహమూర్తి, జనసేన కన్వీనర్ బాలాజీ, నాయకులు నెట్టప్ప, బేవినహల్లి ఆనంద్, అంగడి అంజి, షేక్షావలి, శివశంకర్, డైరీ శ్రీ రామప్ప, గంగిరెడ్డి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఆర్డిటి పరిరక్షణ కమిటి ఉద్యమ కార్యాచరణకు వైసీపీ మద్దతు

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



ఆర్డిటి పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఆదివారం అనంతపురంలోని జిల్లా ప్రెస్ క్లబ్ నందు నిర్వహించిన అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశంలో ప్రకటించిన ఉద్యమ కార్యా చరణకు వైసిపి పార్టీ పూర్తి మద్దతు ఇస్తుందని, ఇప్పటికే ఆర్డిటి పరిరక్షణ పోరాట కార్యక్రమాలను సొంతంగా నిర్వహించడంతో పాటు, అఖిలపక్ష కమిటీ పోరాటాలకు సంఘీ భావం తెలియ జేసిందని, సోమవారం వైయస్సార్సీపి జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆ పార్టీ నాయకులు తీర్మానించారు. "గత 56 ఏళు ్లగా అనంతపురం కేంద్రంగా సేవలందిస్తున్న ఆర్ డి టి కి విదేశాల నుంచి వచ్చే విరాళాలను నిలిపివేయడం సరైనది కాదని,దీని వల్ల ఇటు ఆంధ్రప్రదేశ్,అటు తెలంగాణ రాష్ట్రాల పేదలు,అన్ని వర్గాల ప్రజలు తీవ్రంగా నష్టపోతారు. మరీ ముఖ్యంగా అత్యంత వెనుకబడిన అనంతపురం జిల్లా ప్రజలకు ఆర్డిటి అందించే విద్య, వైద్య సేవలకు వందల కోట్లు ఖర్చు చేస్తున్నదని, ప్రస్తుతం అవి మూతపడితాయి, వేల మంది ఉద్యోగులు బజారున పడతారు.శ్రీ సత్యసాయి జిల్లాలో బత్తలపల్లి, అనంతపురం జిల్లాలో కళ్యాణదుర్గం, కనేకల్ లో సుమారు 600 పడకలతో ఆసుపత్రులు నిర్వహిస్తూ పేదలకు ఉచితంగా, మధ్య తరగతికి నామమాత్రపు ఫీజులతో ఖరీదైన శస్త్ర చికిత్సలు చేస్తున్నారు. ఇంతటి ప్రాధాన్యతను కలిగిన ఆర్డిటి సంస్థను కాపాడుకోవడం రాజకీయ పార్టీల ప్రథమ కర్తవ్యంగా భావించి ఉద్యమ కార్యాచరణకు సంపూర్ణ మద్దతు ఇవ్వడంతో పాటు ప్రత్యక్షంగా పాల్గొంటామని, అయితే అతి ముఖ్యమైన దసరా పండుగ ఉన్న కారణంగా ఉద్యమ కార్యాచరణలో కొన్ని మార్పులు చేసుకోవాలని, ఈనెల 29వ తేదీ కేంద్ర కార్యాలయాల ముట్టడి, పండుగ తరువాత జాతీయ రహదారుల దిగ్బంధం లాంటి కార్యక్రమాలు తీసుకుంటే బాగుంటుందని ఆర్డిటి పరిరక్షణ కమిటీకి సూచించింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి,ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై.విశ్వేశ్వర్ రెడ్డి, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య, వైఎస్ఆర్సిపి నేతలు పాల్గొన్నారు.

## ఆర్డీటీకి అందరూ అండగా నిలవాలి -కేంద్ర ప్రభుత్వ కక్ష సాధింపు తగదు

### -హిందూపురంలో ర్యాలీ - నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



పేద వర్గాలకు ఎంతో వెన్నుదన్నుగా ఉంటూ అన్ని విధాలా ఆదుకుంటున్న ఆర్.డి.టి స్వచ్ఛంద సంస్థకు అందరూ అండగా నిలవాలని ప్రజాసంఘాల నాయకులు పిలుపునిచ్చారు. ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తూ పేద వర్గాల్లో వెలుగు నింపుతున్న ఆర్డీటి సంస్థపై కేంద్ర ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం తగదన్నారు. ఆర్డీటీ సంస్థను ఆదుకోవాలని కోరుతూ సోమవారం ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీల ఆధ్వర్యంలో స్థానిక గాంధీ చౌక్ నుండి రెవెన్యూ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం కార్యాలయం ముందు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఉమ్మడి అనంతపురం జిల్లాకు 1969లో విన్సెంట్ ఫెర్రర్ సతీమణి అన్నే ఫెర్రర్ ఇక్కడ వచ్చి అనేక సేవలు అందించారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని 3891 గ్రామాలలో అనేక సేవలు పేద ప్రజలకు అందించారని పేర్కొన్నారు. ప్రధానంగా ఆర్.డి.టి సంస్థ ద్వారా వైద్య రంగం నుండి తొమ్మిది లక్షల మంది అవుట్ పేషెంట్, 60 వేల మంది ఇన్ పేషెంట్లు వైద్యం పొందారని, దీనికి తోడు 17 వేల మంది సర్జరీ పేషెంట్లు, 15 వేల మంది డెలివరీ పేషెంట్లు వైద్యం పొందారన్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో దాదాపుగా 95 వేల ఇళ్లు పేదలకు నిర్మించి ఇచ్చారని తెలిపారు. అలాగే ఉమ్మడి జిల్లాలోని వివిధ గ్రామాల్లో 1700 కమ్యూనిటీ భవనాలు, పాఠశాలలు నిర్మించారని చెప్పారు. అదే విధంగా ప్రతియేటా10వ తరగతిలో ఉత్తమ మార్కులు పొందిన విద్యార్థులను ఎంపిక చేసి ఆయా విద్యార్థుల ఉన్నత విద్యను పూర్తి అయ్యేంత వరకు ఆర్డీటీ సంస్థ సహకార అందిస్తోందన్నారు. పేద వర్గాల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని కేంద్ర ప్రభుత్వం రూరల్ డెవలప్ మెంట్ ట్రస్ట్ కు అన్ని విధాలా సహకారం అందించాలన్నారు. అనంతరం డిప్యూటీ తాసిల్దార్ మైనుద్దీన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్యామ్ కిరణ్, ఆర్ఎస్పీ జిల్లా కార్యదర్శి ఏ. శ్రీనివాసులు, ఆలిండియా బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు హరికుమార్, ఎమ్మెస్ ఎఫ్ రవికుమార్, దళిత సమైక్య నాయకులు నారాయణ, ఎంఐఎం పార్టీ నాయకులు మున్నా, సమాజ్ వాదీ పార్టీ తౌసిఫ్, బీఎస్పీ పార్టీ శ్రీరాములు, మహేష్, ఏ.పీ.ఆర్.ఎస్ పార్టీ నౌషాద్, ఎస్సీ, ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు సాకే హరి, జలసాధన నాయకులు ధనాపురం వెంకట్రామిరెడ్డి, గంగిరెడ్డి, న్యాయవాది ఇందాద్, ఖలీఫా, ఊటూకూరు నరసింహమూర్తి, హనుమంతరాయప్ప, జమీల్, ఎర్రగుంట్ల రాము, జియా పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాభూమి, పుట్లూరు



భారతీయ జనతా పార్టీ ఆదేశాల మేరకు భారతీయ జనతా పార్టీ సింగనమల నియోజకవర్గం కో కన్వీనర్ కుందు శ్రీనివాసుల రెడ్డి ఆధ్వర్యంలో పుట్లూరు మండల కేంద్రంలో మన దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగినది. ఈ సోమవారం రోజు ఉదయం 12గంట నుంచి జీఎస్టీ మరియు సిజిఎస్టి పన్నులు భారీగా తగ్గడం వలన సామాన్య మధ్య తరగతి కుటుంబాలకు నిత్యవసర వస్తువులు, ఫ్రిజ్లు, ఫ్యాన్లు, కూలర్లు, టీవీలు, నెయ్యి, పప్పు దినుసులు, బిస్కెట్లు, రైస్ కుక్కర్లు, స్కూటర్లు, కార్లు , మోటార్ సైకిల్,మొత్తం 64 రకాల వస్తువుల 18%శాతం జీఎస్టీ ఉన్న వస్తువులు5% శాతానికి రావడం జరిగినది. దీనివలన పేద ,మధ్యతరగతి ప్రజల జీవితా ప్రమాణాలు పెంచడానికి జీఎస్టీ తగ్గింపు చాలా ఉపయోగపడుతుందని నరేంద్ర మోడీ గారు చెప్పారు. కావున ఈరోజు మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు లొమాడ రాము,తిరునగరి ఆంజనేయ స్వామి, ఎం .వెంకటసుబ్బయ్య, గురజాల రాజశేఖర్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, ఓబులేసు, రమేష్ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ, వార్డులలో తెదేపాశ్రేణులు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఉదయం గాంధీనగర్ లోగల శివాలయంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు పరిటాల శ్రీరామ్ పేరిటప్రత్యేక పూజలు నిర్వహించి,అభిషేకం అర్చన చేయించారు. అనంతరం గాంధీ నగర్ తెదేపా కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించి పార్టీ శ్రేణుల మధ్య కేక్ కటింగ్ చేశారు. అనంతరం పేద ప్రజలకు అల్పాహార విందు అందజేశారు. అనంతరం పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో గల పేషంట్లకు బ్రెడ్లు,పండ్లు పంపిణీ చేశారు.మధ్యాహ్నం పట్టణంలో గల రెండు అన్నాక్యాంటీన్ లలో పేద ప్రజలకు అన్న ప్రసాదం అందజేశారు. అంతరం ఎర్రగుంట పార్టీ కార్యాలయంలో భారీ కేక్ కట్ చేసి నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులకు కార్యకర్తలకు తెలుగు మహిళలకు విందు ఏర్పాటు చేశారు. నియోజకవర్గంలో గల పలు గ్రామ,వార్డులలో పేద ప్రజలకు చీరలు,దుప్పట్లు తెదేపా నాయకులు,కార్యకర్తలు పంపిణీ చేశారు.26 వ వార్డ్ ఎల్ సి కె పురంలో తెదేపా శ్రేణులు పేద ప్రజలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించారు.25 వ వార్డ్ లో గల తెదేపా నాయకులు స్థానిక మున్సిపల్ హైస్కూల్లో స్వచ్ఛత సేవ కార్యక్రమాన్ని నిర్వహించి స్కూల్ ఆవరణ లోగల పిచ్చి మొక్కలను శుభ్రం చేశారు.22వవార్డ్ సాయి నగర్ లోగల షిరిడి సాయిబాబా దేవాలయంలో స్థానిక తెదేపా నాయకులు పేదలకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు.23వ వార్డ్ యాదవ వీధిలో తెదేప నాయకులు పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో కమతం కాటమయ్య మహేష్ చౌదరి,పని కుమార్,సందా రాఘవ,భీమనేని ప్రసాద్ నాయుడు రాళ్లపల్లి షరీఫ్, అంబటి సన్నత్, చట్టా లక్ష్మీనారాయణ, బొట్టు కృష్ణ, కేశగాల శ్రీనివాసులు,అద్ర మహేష్,పూజా మొబైల్ సాయి, రాంపురం శీన, టైలర్ గోపాల్, రావులచెరువు కుల్లాయప్ప, మార్కెట్ రహీం, జిలకరసీన, తదితరులు పాల్గొన్నారు.

## అనుమానాస్పద రీతిలో వ్యక్తి మృతి:రూరల్ ఎస్సై శ్రీనివాసులు

ప్రజాభూమి ధర్మవరం ప్రతినిధి



మండల పరిధిలోని రావులచెరువు గ్రామమునకు పోయే దారిలో దేవరకొండ రాజు (31 సంవత్సరాలు) అనుమాన స్వధ రీతిలో మృతి చెందాడని రూరల్ ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు, రూరల్ పోలీసులు తెలిపిన మేరకు వివరాలిలా ఉన్నాయి. మృతుడు దేవరకొండ రాజు కియా కంపెనీలో ఉద్యోగం చేస్తూ తన కుటుంబాన్ని పోషించుకునేవాడని తెలిపారు. మృతునికి బంధువులు కేతిరెడ్డి కాలనీలో ఉన్నారని,ఆ కాలనీకి చెందిన చరణ్ కుమార్ అనే అతను ఆదివారం బైకులో కాలనీకి తీసుకువెళ్లాడని, అనంతరం గ్రామ సమీపానగల రోడ్డు భాగాన చనిపోయి ఉన్నాడని తెలిపారు.అసలు ఇది ఎలా జరిగింది అన్న కోణంలో పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతునికి భార్య మన్వితతో పాటు ఒక సంవత్సరం వయసు గల కూతురు తోపాటు భార్య గర్భిణీగా కూడా కలదని తెలిపారు.తరచూ కేతిరెడ్డి కాలనీకి చెందిన చరణ్ కుమార్ కేతిరెడ్డి కాలనీకి తీసుకొని వెళ్లే వాడని తెలిపారు.తండ్రి రత్నమయ్య తన కుమారుడు మృతికి చరణ్ కుమార్ ఏ కారణం అని తెలుపుతూ రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇది హత్యనా..? లేదా ఇంకేమైనా కారణాలు ఉన్నాయా? అన్న కోణంలో రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. త్వరలోనే ఈ కేసు జదిస్తామని ఎస్సై శ్రీనివాసులు తెలిపారు. అనంతరం మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి సవ పరీక్ష అనంతరం,బాడీని కుటుంబ సభ్యులకు అందజేశారు.

## చిరు వ్యాపారుల అభ్యున్నతే ధ్యేయం

-గుర్తింపు కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి పి.ఎం. స్వనిధి

-డిజిటల్ లావాదేవీలను ప్రోత్సహించడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రజాభూమి, హిందూపురం టౌన్




హిందూపురం పురపాలక సంఘ వ్యాప్తంగా ఉన్న చిరు వ్యాపారుల్లో చిరునవ్వు చూడటం కోసమే కళ్యాణ్ మేళా నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మున్సిపల్ కమిషనర్ మల్లికార్జునలు పేర్కొన్నారు. సోమవారం మున్సిపల్ కార్యాలయ ఆవరణలో పురపాలక సంఘ వ్యాప్తంగా ఉన్న వీధి వ్యాపారులు, చిరు వ్యాపారులకు మెప్మా విభాగం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పి.ఎం స్వనిధి లోక్ మేళాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ డిఈ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జునలు మాట్లాడుతూ, వీధి వ్యాపారస్తులందరికీ పి.ఎం. స్వనిధి సమృద్ధి కింద రుణాలు అందించి, ఆర్థిక అభివృద్ధి కోసమే లోక్ కళ్యాణ్ మేళాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హిందూపురం పురపాలక సంఘంలో ఇప్పటికే సుమారు 5000 మంది వీధి వ్యాపారులను గుర్తించి, వారందరికీ గుర్తింపు కార్డులు ఇవ్వడం జరిగిందన్నారు. ఇందులో చాలామందికి పిఎం స్వనిధి సమృద్ధి కింద రుణాలు సైతం అందించామన్నారు. ఈ పథకంలో తొలిసారి రూ. 15 వేలు రుణం ఇవ్వడం జరుగుతుందని, ప్రతినెలా సకాలంలో చెల్లించిన వారికి రెండవసారి రూ. 25 వేలు, మూడవసారి రూ.50 వేలు రుణాలు ఇచ్చి వారి వ్యాపారాలకు పూర్తిస్థాయిలో సహకరించడం జరుగుతుందన్నారు. ఇచ్చిన రుణాలకు సబ్సిడీతో పాటు అతి తక్కువ వడ్డీతో బ్యాంక్ అధికారులు తీసుకుంటారు. సకాలంలో చెల్లించిన వారికి వడ్డీలో ఏడు శాతం రాయితీ సైతం ఇవ్వడం జరుగుతుందన్నారు. చాలామంది వ్యాపారులు మైక్రో ఫైనాన్స్, వడ్డీ వ్యాపారుల వద్ద తక్కువ మొత్తాన్ని అధిక వడ్డీకి తీసుకుని నష్టపోతున్నారని పేర్కొన్నారు. చిరు వ్యాపారులందరూ పీఎం స్వనిధి 2.0 రుణాలు తీసుకుని సక్రమంగా వాయిదా పద్ధతిలో చెల్లించి ప్రభుత్వం అందించే అన్ని రాయితీలను పొందాలని సూచించారు. అనంతరం కెనరా బ్యాంక్ మేనేజర్, ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్ మేనేజర్ లు రుణాలు తీసుకున్న వారు సక్రమంగా వాయిదాలు చెల్లిస్తే వారందరికీ తిరిగి రుణాలు పొందే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. అదేవిధంగా డిజిటల్ అగ్రికేటర్లతో యుపిఐ లావాదేవీలపై అవగాహన కల్పించి, క్యూ ఆర్ కోడ్ లు ఉచితంగా అందించారు. ఇదే సందర్భంగా వీధి వ్యాపారుల సౌకర్యం మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున ఆరోగ్యమేళాను ఏర్పాటు చేశారు. అక్కడికి వచ్చిన వ్యాపారులందరికీ బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్నవారికి మందులను పంపిణీ చేశారు. అదే విధంగా సొంత ఇల్లు లేని నిరుపేదలు ఇంటి స్థలం ఉన్నవారికి ఇళ్ల నిర్మాణం కోసం రుణాలను అందిస్తామని వివరించి అంగీకార్ పథకంపై వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్లు అంజలి, నాగేంద్రమ్మ, అయూబ్, గిరీష్ కుమార్, దుర్గా నవీన్, కూటమి నాయకులు రమేష్ రెడ్డి, టౌన్ ప్రాజెక్ట్ అధికారి కిష్టప్ప, సీఎంఎం గంగులయ్య, జిల్లా మహిళా సమైక్య అధ్యక్షురాలు విజయలక్ష్మి, శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్, ఏపీ టిడ్ కో హౌసింగ్ సి ఎల్ టి సి లు శరవణన్, రాఘవేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణతో విద్యార్థి జీవితంలో రాణిస్తాడు డా. పసుపులేటి శంకర్



**ప్రజాభూమి ఒంటిమిట్ట:**
విద్యార్థి క్రమశిక్షణను అలవరచుకుంటే జీవితంలో అన్ని రంగాల్లో రాణించగలడని ఒంటిమిట్ట పోతన సాహిత్య పీఠం అధ్యక్షుడు డా. పసుపులేటి శంకర్ అన్నారు. కడప నగరంలోని దేవుని కడపలో ఉన్న పోదార్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో విజయదశమి సందర్భంగా జరిగిన దాండియా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ, పిల్లల చదువుపై తల్లిదండ్రులు కూడా సముచిత శ్రద్ధ చూపించాలని సూచించారు. రామాయణాన్ని సంస్కృతంలో వాల్మీకి రచించగా, దాన్ని తెలుగులో తొలిగా అనువదించినవారు కడప వాసి వావిలికొలను సుబ్బారావు అని, అలాగే భగవతాన్ని పోతన అనువదించారని తెలిపారు. ఈ ఇద్దరూ కడప జిల్లా వాసులే కావడం ఈ భూమికి గౌరవకారణమన్నారు పాఠశాల ప్రిన్సిపాల్ మాధవి మాట్లాడుతూ, క్రమశిక్షణ మరియు విద్యాప్రామాణాలే తమ విద్యాసంస్థ ప్రధాన లక్ష్యమన్నారు. పలు పోటీల్లో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. అనంతరం డా. పసుపులేటి శంకర్‌కు పాఠశాల తరపున ఘన సన్మానం జరిగింది కార్యక్రమంలో పాఠశాల పరిపాలన అధికారి మధునాయుడు, బోధన సిబ్బంది, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు. చివరగా అందరికీ విందు భోజనాలు ఏర్పాటు చేశారు.

## ఆధార్ సేవలను ప్రజలు వినియోగించుకోవాలి

**ప్రజాభూమి, పులివెందుల**



ఆధార్ సంబంధించిన సేవలను ప్రజలు వినియోగిం చుకోవాలని మున్సిపల్ కమిషనర్ రాముడు తెలిపారు. ఆధార్ కార్డుతో ప్రజలు అనేక రకాలైన ప్రభుత్వ పథకాలు పొందవచ్చన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 23 నుంచి 26వ తేదీ వరకు కొత్త ఆర్టీసి బస్టాండ్, ముద్దనూర్ రోడ్,మిని సెక్రటేరియట్, అంబకపల్లి రోడ్ నందు ఆధార్ నమోదు కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.కావున సదరు ఆధార్ నమోదు కేంద్రాల లో ఆధార్ సంబంధిత సేవలను ప్రజలు వినియో గించుకోవాలని కోరారు. బంధిత సేవలను ప్రజలు వినియో గించుకోవాలని ఆయన కోరారు.

## డీఎస్సీలో రెండు ఉద్యోగాలతో ప్రతిభ చూపిన పుల్లప్ప గారి బాబు


**ప్రజాభూమి, పులివెందుల**



కడప జిల్లా సింహాద్రిపురం మండలం సింహాద్రిపురం ఎస్సీ కాలనీకి చెందిన పుల్లప్ప గారి బాబు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము నిర్వహించిన డీఎస్సీలో అత్యంత ప్రతిభను కనబరిచి సోషల్ స్కూల్ అసిస్టెంట్ జిల్లా 34 ర్యాంకు (ఎస్సీ కాస్ట్ లో మొదటి ర్యాంకు) టీజీటీ సోషల్ జోన్ లో 96వ ర్యాంకు(ఎస్సీ కాస్ట్ లో 5వ ర్యాంకు) రెండు ఉద్యోగా లకు అర్హత సాధించారు. సామాజికంగా వెనుకబ డిన ఒక నిరుపేద కుటుంబంలో జన్మించి చదువు పట్ల ఎంతో క్రమశిక్షణలో ఎదిగి, యోగి వేమన విశ్వవిద్యా లయం కడప నందు పీజీలో పట్టా పొందారు. కడప జిల్లా పరిసరాలలో వివిధ డిగ్రీ , జూనియర్ కాలేజీలలో సోషియల్ బోధకుడిగా పనిచేస్తూ ఒక ఆదర్శవంతమైన అధ్యాపకుడిగా పేరు పొందారు. ఉన్నత విద్యావంతుడైన పుల్లప్ప గారి బాబు రెండు పోస్టులకి ఎంపిక కావడంతో తల్లిదండ్రులు , కుటుంబ సభ్యులు , గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాబు మాట్లాడుతూతన భార్య స్వప్న తను ప్రిపరేషన్ లో ఉన్నప్పుడు చదువుకు ఎంతో ప్రోత్సాహం అందిం చిందని ఆయన అన్నారు. తల్లిదం డ్రులు కలలను సాకారం చేసి, వారికి జీవితాంతం రుణపడి ఉంటాను అని ఆయన అన్నారు. అధ్యాపకులు స్నేహితులు హర్షం వ్యక్తం చేశారు.

## శ్రీ బాల త్రిపురాంబ దేవి అలంకరణలో మాలే గంగమ్మ తల్లి

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల మున్సిపాలిటీ పరిధిలోని బ్రాహ్మణ పల్లి గ్రామంలో మాలే గంగమ్మ దేవాలయంలో దసరా శరన్నవరాత్రుల ఉత్సవాలు సోమవారం ఘనంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో ప్రారంభించా రు. మొదటి రోజున అమ్మవారికి అభిషేకం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారుశ్రీ బాల త్రిపురాంబ దేవిగా అలంకరించి భక్తులకు దర్శనమి చ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాటు చేసిన తీర్థప్రసాదాలను వారు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్స రం కూడా దసరా ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు రోజు ఒక అవతారంలో ప్రజలకు దర్శనం ఇవ్వడం జరుగుతుందన్నారు. చుట్టుపక్క పట్టణ, గ్రామ ప్రజలు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు అందుకోవాలని వారు పిలుపునిచ్చారు.

## ఒంటిమిట్ట మండల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

### ప్రతి గ్రామంపై మౌలిక వసతుల కల్పనకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**ప్రజా భూమి ఒంటిమిట్ట:**



ఒంటిమిట్ట మండలంలోని రాచ గుడిపల్లి గ్రామంలో తెలుగుదేశం పార్టీ నిర్వహించిన కార్యక్రమంలో రాజంపేట నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ శ్రీ చమర్తి జగన్ మోహన్ రాజు గారికి గ్రామస్తులు బ్రహ్మరథం పట్టారు. రాచపల్లి తెలుగు తమ్ముళ్ల ఆహ్వానంపై సోమవారం జరిగిన ఈ కార్యక్రమానికి ఆయన హాజరై, ప్రజలతో మమేకమయ్యారు చమర్తి గారిని గ్రామప్రవేశం నుండి అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ, టపాసులు పేలుస్తూ, మహిళలు హారతులు ఇస్తూ గ్రామస్తులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో చమర్తి జగన్ మోహన్ రాజు మాట్లాడుతూ, "మనం ఇచ్చిన మాట ప్రకారం ఒంటిమిట్ట మండలాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు కట్టుబడి ఉన్నాము. కూటమి ప్రభుత్వం అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారి నేతృత్వంలో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తుంది" అని తెలిపారు ఇక రోడ్లు, త్రాగునీటి సరఫరా, విద్యుత్, దేవాలయాల అభివృద్ధి, డ్రైనేజ్ వంటి అంశాల్లో ఇప్పటికే పలు గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభమైనట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఇచ్చిన మద్దతును అభివృద్ధిగా మార్చేందుకు తెలుగుదేశం పార్టీ సిద్ధంగా ఉందని స్పష్టం చేశారుఈ కార్యక్రమంలో జడ్పిటిసి ముద్దుకృష్ణారెడ్డి,మండల అధ్యక్షులు, గజ్జల నరసింహారెడ్డి, బొబ్బిలి రాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జులు, రమణ,యూనిట్ ఇన్‌చార్జులు, ఎంవి రమణ, నామాల వెంకటయ్య, టిడిపి ముఖ్య నాయకులు, బిజెపి నాయకులు గంగిరెడ్డి,గజ్జల శ్రీనివాస్ రెడ్డి, రోశయ్య, కార్యకర్తలు, గ్రామస్తులు భారీగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంలో ఒంటిమిట్ట మండలం మరింత అభివృద్ధి సాధించనున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు.

## టిటిడి కళ్యాణ మండపాన్ని వినియోగంలోకి తేవాలి

### - ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి

**ప్రజాభూమి, వేంపల్లె**




తిరుమల తిరుపతి దేవస్థానం కళ్యాణ మండపాన్ని వినియోగంలోకి తేవాలని ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజల కోసం 20 ఏళ్ల క్రితం వేంపల్లెలో టిటిడి కళ్యాణ మండపాన్ని నిర్మించారన్నారు. అయితే నిర్వహణ లోపం కారణంగా శిథిలావస్థకు చేరుకుందని, రూ.2.30 కోట్లతో నూతన నిర్మాణం చేశారన్నారు. పనులు పూర్తై ఏడాది గడుస్తున్నా ప్రారంభానికి నోచుకోలేదన్నారు. మళ్లీ శిథిలావస్థకు చేరుకునే పరిస్థితి ఏర్పడిందన్నారు. నిర్మాణం ఎంత ముఖ్యమో నిర్వహణ కూడా అంతే ముఖ్యమన్నారు. సంబంధిత అధికారులు దృష్టి సారించి, ప్రాభించేందుకు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, వెంకటేష్, రవీంద్రనాథ్ రెడ్డి, అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న, రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ చేయడం చట్ట వ్యతిరేక చర్య

### పుట్టబోయే బిడ్డలను సమానంగా చూడాలి -ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి

**ప్రజాభూమి,పులివెందుల**



లింగ నిర్ధారణ చేయడం చట్ట వ్యతిరేకమని, ఆడ, మగ ఎవరైనా తల్లిదండ్రులు సమానంగా చూడాలని,పీసీ,పిఎన్డిటి యాక్ట్ పైన ఉప జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.ఖాజామొహిద్దిన్ అన్నారు. ఈ సందర్భంగా పులివెందుల డివిజన్ వారి ఆధ్వర్యంలో సబ్ డివిజనల్ లెవెల్ మల్టీ మెంబర్ అప్రా ప్రేయట్ అథారిటీ , సబ్ డివిజనల్ లెవెల్ అడ్వైజరీ కమిటీ సమావేశాన్ని ఉపజిల్లా వైద్యాధికారి కార్యాలయంలో సోమవారం నిర్వహిం చారు.ఈ కమిటీ లో డాక్టర్ అనన్య (గైనకాలజిస్ట్) స్త్రీ వ్యాధి నిపుణురాలు మాట్లాడుతూ ఆడ మగ పిల్లల నిష్పత్తి సమానంగా ఉండాలని అలా లేని ఎడల సమాజంలోనూ రాష్ట్రంలోనూ దేశంలోనూ అసమతుల్యత ఏర్పడుతుందని తెలిపారు. గర్భవతులందరూ ఆడైనా మగైనా ఒకటేనని స్కాన్ సెంటర్లకు పోయినప్పుడు ఆడ మగ లింగ నిర్ధారణ గురించి అడగరాదని అలా అడిగిన ఎడల పిసిపి అండ్ డి టి యాక్ట్ ప్రకారము శిక్షార్హులని తెలిపారు. అనంతరం డాక్టర్ నవీన్ మాట్లాడుతూ ప్రతినెల పులివెందల డివిజన్లోని స్కాన్ సెంటర్లను తనిఖీ చేస్తూ డెకాయ్ ఆపరేషన్ ద్వారా అనుమానిత స్కాన్ సెంటర్లను పరిశీలిస్తున్నామని తెలిపారు . ఆడపిల్లల యొక్క ఆవశ్యక త వారు సాధించిన విజయాల గురించి వివరిం చారు. డాక్టర్ ఖాజా మోహిద్దీన్ మాట్లాడుతూ పులివెందల డివిజన్ పరిధిలోని స్కానింగ్ కేంద్రాల వైద్యులకు తగు సూచనలు సలహాలు ఇస్తున్నామ ని ఎప్పటికప్పుడు ఫామ్ ఎఫ్ లు ఆన్లైన్ చేసేలాగా చూస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో ఎన్జీవోస్ ఐసిడిఎస్ సూపర్వైజర్ పట్టణ ఆరోగ్య కేంద్ర వైద్యులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వెంటనే స్పెషల్ బస్ వేయాలి

### దినేష్ కుమార్ కడప అధ్యక్షుడు(ఏఐఎస్ఏ)

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల నుంచి కోమన్నూతల బస్సు పరిమితి 45 సీట్ల ప్రయాణిస్తున్నది 160 మంది ఏదైనా ప్రమాదం జరిగితే పరిస్థితి ఏంటి.. మొద్దునిద్రలో ఆర్టీసి అధికారులువున్నారంటు ఏ ఐ ఎస్ ఏ రాష్ట్ర కార్యదర్శి సభ్యుడు దినేష్ కుమార్ డిమాండ్ చేశారు.పులివెందుల ఆయన మాట్లాడుతూ నియోజకవర్గం విద్యార్థుల సమస్యలు తెలుసుకో వడం జరిగింది.కడప జిల్లా నాయకుడు ఈ సమస్య పైన విద్యార్థి సంఘాలుగా పులివెందుల సి ఐ సీతారామి రెడ్డి కి తెలియచేయడం జరిగింది.ఈ సమస్య పైన ఆయన కూడా డి ఎమ్ తో మాట్లాడి పులివెందుల చెందిన బస్సు రద్దీ ఉదయం 7 గంట ల 20 నిమిషాలకు కోమన్నుతల నుండి పులివెందు లకు ప్రయాణం నరకప్రాయంగా మారింది. 45 సీట్లు ఉన్న బస్సులో 160మంది ప్రయాణిస్తున్నారు. సాయంత్రం 6.30 నిమిషాలకు పులివెందుల నుండి కోమన్నూతల బస్సులో కూడా ఇదే పరిస్థితి. ప్రస్తుతము శ్రీ శక్తి పథకం ద్వారా మహిళా ప్రయాణి కుల సంఖ్య గణనీయంగా పెరిగింది. ఈ పథకం ద్వారా మహిళలు పెద్ద ఎత్తున ప్రయాణిస్తున్న సందర్భంగా పురుషులు విద్యార్థులు టాప్ పైకి ఎక్కి కూర్చోవడం జరుగుతుంది. ఈ రద్దీకి తగిన బస్సు సౌకర్యం లేదు. ఉదయం సాయంత్రం స్కూల్ పిల్లల కోసం ప్రత్యేక బస్సులు ఉండేవి. ఇప్పుడు ఆ బస్సు సౌకర్యం కూడా లేదు. అలాగే ఉదయం 9:00 గంటలకు ఉండే బస్సు సౌకర్యం కూడా తీసివేయడం 9:00 గంటల టైంలో ఉండే బస్సు సౌకర్యం.స్కూలు టీచర్లకు కానీ సచివాల య సిబ్బందికి కానీ ప్రయాణికులకు గాని ఎంతో సౌకర్యంగా ఉండేది. .ఇప్పటికైనా ఆర్టీసీ అధికారు లు స్పందించి ఉదయం సాయంత్రం వేళలో7గంటల సమయంలో పులివెందుల టు కోమన్నూ తల వరకు నడపాలని ఆ రోడ్డు గ్రామ ప్రజలకు సౌకర్యం కల్పించాలన్నారు.ఈ కార్యక్రమం లో యూనియన్ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు..

## దొమ్మర కులస్తులను బలిజ కులంలో చేర్చడం సరికాదు

### ఆర్డీఓకు శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘ నాయకులు వినతి

**ప్రజాభూమి,పులివెందుల**

దొమ్మర కులస్తులను గిరి బలజలుగా మార్చి బలిజ కులంలో చేర్చడం సరికాదని శ్రీకృష్ణదేవరాయ బలిజ సంఘం పట్టణ అధ్యక్షుడు గూడూరు గురు ప్రసాద్ పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని స్థానిక ఆర్డీఓ కార్యాలయానికి బలిజ సంఘం నాయకులు, పెద్దలతో కలిసి ఆయన ఆర్డీఓ చిన్నయ్యకు వినతి పత్రం అందజేశారు. అనంతరం దేవర కమిటీ, బలిజ సంఘం సీనియర్ నాయకులు యార్వ వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 1793 వెంటనే రద్దు చేయాలని, దొమ్మర కులస్తులను పేరు మార్చి గిరి బలిజలుగా గుర్తిస్తున్నట్లు జీఓను ఇవ్వడంతో బలిజ కులస్తుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయన్నారు.ఇలాంటి దుర్మార్గమైనచర్య హేయమైందన్నారు. వెంటనే జీవో నెంబర్1793ను బలిజ కులస్తులందరూ వ్యతిరేకిస్తున్నారని.



వెంట నే జీఓను రద్దు చేయకపోతే బలిజ కులస్తులకు చెందిన కర్ణాటక, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాలలో పెద్ద ఎత్తున ర్యాలీలు. నిరసనలు, ధర్నాలు, ఉద్యమాలు చేసే విధంగా కా ంా య చ ం ణ రూపొందిస్తామన్నారు. కార్యక్రమంలో బలిజ సంఘ ప్రధాన కార్యదర్శి రాచనేని ఆంజనేయులు. మాజీ అధ్యక్షుడు సోఫాల వీరా, నాయకులు కడియాల లక్ష్మీనారాయణ,అల్లం రంగనాయకులు కొంగనపల్లె మురళి,

## యువత మత్తు పదార్థాలకు బానిస కాకూడదు

### సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు

**ప్రజాభూమి పోరుమామిళ్ల :**



విద్యార్థులు మత్తు పదార్థాలకు బానిస కాకూడదని పోరుమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు తెలిపారు. సోమవారం కడప జిల్లా ఎస్.పి. నచికేత్ విశ్వనాథ్ ఉత్తర్వు మేరకు, మైదుకూరు డి ఎస్ పి జి. రాజేంద్ర ప్రసాద్ ఆదేశానుసారం కడప పోలీస్ కళాజాత బృందం వారు జి. నర్సరామ్ ఆధ్వర్యంలో పోరుమామిళ్ల లోని శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాలలో యువతా మేలుకో అనే శీర్షికన మాదక ద్రవ్యాలు (ముఖ్యంగా గంజాయి) వాటి వాడకం వల్ల కలిగే అనర్థాలు, వాటి నుండి ఎలా బయటపడాలి మొదలగు వాటి గురించి ఒక నాటక రూపంలో కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ప్రతి కాలేజీలోనూ ఒక ఈగిల్ టీంను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఈ మత్తు పదార్థాల గురించి సమాచారంను ఈగిల్ టీంకు కానీ, పోలీస్ వారికి కానీ తెలియపర్చాలి ఎవరైనా పోరుమామిళ్లలో మత్తు పదార్థాలు అమ్మినా, మత్తు పదార్థాలు తాగుతున్నట్టు సమాచారం వచ్చిన వెంటనే పోలీసు వారికి తెలియజేయవలెను వలెను అని ఆయన విద్యార్థులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోరమామిళ్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్ ఆర్.వి. కొండారెడ్డి, కళాశాల యాజమాన్యం ఓబుల్ రెడ్డి , విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజల్లో నాగార్జునరెడ్డి కుటుంబం

**ప్రజాభూమి పోరుమామిళ్ల :**



దసరా నవరాత్రుల పండుగ సందర్భంగా పోరుమామిళ్లలోని శ్రీలక్ష్మి వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల మొదటి రోజు పూజ .దేవాలయం నిర్మించినప్పటి నుండి దేవాలయ కమిటీ వారు బ్యాండు మేళాలతో వచ్చి. పోతిరెడ్డి శ్రీమతి కృష్ణమ్మ . మాజీ ఏపీ ఉమెన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్పర్సన్. ఇంటి నుండి పూజా సామాగ్రితో మేళ తాళాలతో కృష్ణమ్మ కుటుంబ సభ్యులు. దేవాలయ కమిటీ వారుతో కలిసి ఆమె ఇంటి నుండి. కుమారుడు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి మాజీ పంచాయతీరాజ్ %డ% రూరల్ డెవలప్మెంట్ ఏపీ. తమ్ముడు దేశాయ్ డాక్టర్ మార్కా రెడ్డి, దేశాయ్ శారదమ్మ ఎక్స్ జెడ్పిటిసి. దేశాయ్ చైతన్య రెడ్డి, సీత, భయపరెడ్డి.మనవళ్ళ. మనవరాలు.ముని మనవాళ్లుతో. శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి గుడిలో పూజా కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది ఆ తర్వాత ఆలయ కమిటీ వారు. అధ్యక్షులు చాటుకుంటూ సుబ్రహ్మణ్యం శ్రేష్టి( రత్న). ఉపాధ్యక్షులు విశ్వనాధుల వెంకటేశ్వర్లు. పిచ్చయ్య. విశ్వనాధుల జనార్ధన శ్రేష్టి. సెక్రటరీ. పొట్టి వెంకటేశ్వర్లు ట్రెజరర్. మరియు కమిటీ సభ్యులు. దేశాయ్ డాక్టర్ మార్కా రెడ్డి, శారదమ్మ. మరియు. పోతిరెడ్డి నాగార్జున రెడ్డి కి సన్మానం చేయడం జరిగింది.

## దసరా ఉత్సవాల సందర్భంగా అంకాలమ్మ తల్లిని దర్శించుకున్న వైయస్ మనోహర్ రెడ్డి

**ప్రజాభూమి, పులివెందుల**



పులివెందుల పట్టణంలో పార్నపల్లి రోడ్డు సమీపం లో వెలసిన అంకాలమ్మ తల్లి దేవస్థానంలో నవరాత్రి ఉత్సవాలలో భాగంగా అర్చకులు సురేష్ మొదటి రోజు అమ్మవారికి కంకణ పూజ కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మునిసిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి ,మున్సిపల్ చైర్మన్ వర వరప్రసాద్, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి లు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు సురేష్ వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా వైయస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ ఈ నవరాత్రి ఉత్సవాల్లో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని ఆలయ అధికారులకు సూచించారు. అంతకు ముందుగా ఆలయ చైర్మన్ బ్యాటరీల ప్రసాద్ వారికి ఘన స్వాగతం పలికి దుశ్యాలవాలతో, పూలహారాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు చంద్రమౌళి, కో ఆప్షన్ నెంబర్ దాసరి చంద్రమౌళి తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ లక్ష్యం

### జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాజా మొయిద్దీన్

**ప్రజాభూమి,పులివెందుల**

ఆరోగ్య ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాజా మొయిద్దీన్ అన్నారు. పులివెందుల పట్టణం లోని నగరిగుట్ట పట్టణ ప్రాథమిక వైద్యాశాల లో స్వస్థ నారీ స్వసక్త పరివార్ అభియాన్ లో భాగంగా నిర్వహించిన వైద్య శిబిరం నందు ఐ ఈ సి గోడ పత్రాలను డిప్యూటీ వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఖాజా మొయిద్దీన్, ఆసుపత్రి వైద్యులు డాక్టర్ స్నేహ ప్రత్యూష, డాక్టర్ శాంత కుమార్, సూపర్ వైజర్ సతీష్,సీడీఎస్ మేనేజర్ వలి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతులమీదుగా సోమవారం ఆవిష్కరణ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన వైద్య శిబిరం నందు అన్ని రకాల వైద్య పరీక్షలు, రక్త పరీక్షలు నిర్వహించి సీజనల్ వ్యాధులు మరియు హెచ్ ఐ వి, క్షయ, టీబీ లాంటి అంటు రోగాల పై ప్రజలకు అవగాహన కల్పించి వైద్య పరీక్షలు అనంతరం అవసరం అయిన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్బంగా డాక్టర్ ఖాజా మొయిద్దీన్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లోని ప్రజలందరూ ఆరోగ్యం గా ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఈ కార్యక్రమం లో డీపీఎం సుబ్బారెడ్డి, టీబీ, ఐసీటీసీ కౌన్సిలర్ లు భాగ్యలక్ష్మి, వెంకట సుబ్బయ్య, సీనియర్ అసిస్టెంట్ నరేష్,ఏఎన్ ఎం లు,అంగన్వాడీ సిబ్బంది,ఆశా కార్యకర్తలు,సీడీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి
తిరుపతి,చిత్తూరు 8
మంగళవారం 23, సెప్టెంబర్ 2025

# జీఎస్టీ తగ్గింపు సర్వత్రా ప్రశంసనీయం

## -జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్
ప్రజల జీవితాలను మరింత సులభతరం చేయాలన్న లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన తగ్గించిన జీఎస్టీ రేట్లు ఈ నెల 22వ తేదీ నుండి అమల్లోకి రానున్నాయని బిజెపి తిరుపతి జిల్లా మాజీ అధ్యక్షులు డాక్టర్ చంద్రప్ప వెల్లడించారు. సాధారణ వినియోగ వస్తువుల పై పన్ను భారాన్ని తగ్గించే ఈ నిర్ణయం, రోజు వారీ ఖర్చులను భరించడంలో ఇబ్బందులు పడుతున్న మధ్య తరగతి మరియు పేద కుటుంబాలకు పెద్ద ఉపశమనం కలిగిస్తుందని ఆయన అన్నారు. జీఎస్టీ అమలుతో దేశ వ్యాప్తంగా ఒకే పన్ను విధానం అమల్లోకి రావడం వలన వాణిజ్య రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని చంద్రప్ప గుర్తు చేశారు. పన్ను విధానంలో పారదర్శకత పెరిగి, అవినీతి తగ్గి, నల్లధనం నియంత్రణలోకి వచ్చిందని తెలిపారు. వ్యాపారులు అనవసరమైన పన్ను భారాలతో ఇబ్బంది పడకుండా సులభతరంగా వ్యాపారం కొనసాగించ గలుగుతున్నారని, అదే సమయంలో వినియోగదారులకు ధరల స్థిరత్వం లభించడం ద్వారా లాభం చేకూరుతోందని పేర్కొన్నారు. జీఎస్టీ ద్వారా వచ్చిన ఆదాయాన్ని ప్రజల సంక్షేమం కోసం, దేశ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం వినియోగిస్తున్న తీరును చంద్రప్ప ప్రత్యేకంగా వివరించారు. జాతీయ రహదారులు, పోర్టులు, ఎయిర్ పోర్టులు, రైల్వే లాంటి మౌలిక వసతుల విస్తరణలో కోట్లాది రూపాయలు వెచ్చించ బడుతున్నాయని, దీంతో దేశ ఆర్థిక వ్యవస్థ వేగంగా ఎదుగుతోందని అన్నారు. పేదలకు ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ద్వారా లక్షలాది గృహాలు నిర్మించబడ్డాయని, కోట్లాది కుటుంబాలు గృహ స్వప్నాన్ని సాకారం చేసుకున్నారని తెలిపారు. ఆరోగ్య రంగంలో అయుష్మాన్ భారత్ యోజన ద్వారా లక్షలాది పేద కుటుంబాలు ఉచిత వైద్యసేవలు పొందుతున్నాయని జనఔషధి కేంద్రాలు ద్వారా ఔషధాలు చాలా తక్కువ ధరలకు అందుతున్నాయని చెప్పారు. స్వచ్ఛ భారత్, హరిత హరితం వంటి పర్యావరణ పరిరక్షణ కార్యక్రమాలు దేశ వ్యాప్తంగా విజయవంతంగా కొనసాగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. రైతులకు పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకం ద్వారా నేరుగా ఆర్థిక సహాయం అందించడం ద్వారా వారి కుటుంబాలకు కొంతమేర ఆర్థిక భరోసా కల్పించిందని చంద్రప్ప వివరించారు. తగ్గించిన జీఎస్టీ రేట్లు అమల్లోకి రావడం మోడీ ప్రభుత్వ సంకల్పబలం, ప్రజాహిత పాలనకు మరో నిదర్శనమని చంద్రప్ప పేర్కొన్నారు. సాధారణ ప్రజలకు ఉపశమనం కలిగించే ఈ నిర్ణయం, దేశ ఆర్థిక స్థిరత్వానికి దోహదం చేస్తూ, అభివృద్ధి ప్రయాణాన్ని మరింత వేగవంతం చేస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు...

# నాగలాపురం గ్రామానికి పొలం గట్టే స్మశానానికి దారి



ప్రజాభూమి ప్రతినిధి : నాగలాపురం
నాగలాపురం మేజర్ పంచాయతీలో స్మశానానికి అరుణానది ఒడ్డున సుమారు రెండు ఎకరాల స్థలం ఉన్నా శవాలను మోసుకెళ్ళడానికి దారి లేదని గ్రామస్తులు వాపోతున్నారు. 32 కులాల వారికి పొలంగట్టే స్మశానానికి దారిగా ఉందని తెలిపారు. ప్రస్తుతం శవాలను సుమారు మూడు కిలోమీటర్ల దూరం వాహనంలో తీసికెళ్ళి దొమ్మర కాలనీ వద్ద వాహనాన్ని ఆపుతారు. అక్కడి నుంచి శవాన్ని బురద నీటిలో, పొలం గట్ల పైన మోసుకెళ్ళక తప్పడం లేదని గ్రామ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్మశాన భూమి కొంతవరకు పక్క పొలాల వారి ఆక్రమణలో ఉంది. స్మశానంలో నీటి సౌకర్యం కోసం బోరు వేసి చేతి పంపు అమర్చారు.స్మశానదారిలో దొమ్మర కాలనీకి పంచాయతీ తాగునీటి బోరు వేసి తాగునీరు అందిస్తున్నారు. ఈ బోరు స్మశాన దారికి అడ్డంగా ఉన్నందువల్ల రోడ్డు నిర్మాణం చేపట్టలేని పరిస్థితి నెలకొందని గ్రామస్తులు చెబుతున్నారు. నాగలాపురం గ్రామపంచాయతీ సర్పంచ్, అధికారులు చొరవ తీసుకొని పంచాయతీ బోరును వేరుచోట వేయించి స్మశానానికి రోడ్డు నిర్మించాలని గ్రామంలోని 32 కులాలప్రజలు కోరుతున్నారు.

# ఎస్సై విశ్వనాథ నాయుడుకి ఘన రిటైర్మెంట్ వీడ్కోలు



ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ
తిరుపతి జిల్లా బుచ్చినాయుడు కండ్రిగ మండల పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్‌గా ప్రజా సేవలు అందించిన వి.విశ్వనాథ నాయుడు రిటైర్మెంట్ సందర్భంలో ఘనంగా వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం శ్రీకాళహస్తి శివపార్వతి కళ్యాణ మండపంలో వైభవంగా జరిగింది. అభిమానులు, రాజకీయ నాయకులు, సహచరులు, స్నేహితులు పెద్ద ఎత్తున హాజరై, ఆయన సేవలను గుర్తు చేసుకుంటూ శుభాకాంక్షలు తెలిపారు. అతిథులు విశ్వనాథ నాయుడుకీ పుష్పగుచ్చాలు, దుశ్శాలువాలతో సత్కరించారు. పోలీసు సేవలో ఆయన చూపిన క్రమశిక్షణ, నిజాయితీ, కర్తవ్య నిబద్ధతను ప్రతి ఒక్కరూ ప్రశంసించారు. తన పదవీ కాలమంతా బడుగు బలహీన వర్గాలకు చట్టాల పై అవగాహన కల్పించడం ఆయన ప్రత్యేకతగా గుర్తించారు. న్యాయం అందించడంలో ఎప్పుడూ వెనుకాడని అధికారిగా ఆయన పేరు నిలిచిందని పలువురు చెప్పారు. సామాజిక సేవా కార్యక్రమాలలో ఆయన చురుకైన పాత్రను స్పష్టంగా గుర్తు చేశారు. స్కూళ్లలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం, మహిళలకు చట్టపరమైన రక్షణల గురించి తెలియజేయడం ఆయన విశేషమని అభినందించారు.సహచరులు మాట్లాడుతూ.. విశ్వనాథ నాయుడు ఎప్పుడూ అందరికీ ఆదర్శప్రాయుడిగా నిలిచారు అన్నారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఆయన చూపిన శ్రద్ధను ప్రత్యేకంగా గుర్తించారు. వీడ్కోలు సభలో వాతావరణం భావోద్వేగభరితంగా మారింది. విశ్వనాథ నాయుడు తన ప్రసంగంలో సమాజ సేవే నా లక్ష్యం. రిటైర్మెంట్ తర్వాత కూడా సహాయహస్తం అందిస్తాను అని చెప్పారు. పోలీసు వృత్తిలో ఎదురైన అనుభవాలను స్మరించుకుంటూ ఆయన భావోద్వేగానికి లోనయ్యారు. వీడ్కోలు సభలో పాల్గొన్న ప్రతి ఒక్కరు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన ఆరోగ్యం, ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి డిఎస్పి నరసింహమూర్తి, సీఐ తిమ్మయ్య, శ్రీకాళహస్తి సంబంధించిన పోలీస్ శాఖ వారు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు...

# నాయుడుపేట గురుకులంలో స్వేచ్ఛత హి సేవ కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి
నాయుడుపేట టౌన్
తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాలలో సోమవారం నాడు స్వచ్ఛత హి సేవా కార్యక్రమం నాయుడుపేట పురపాలక కమిషనర్ ఏర్పాటు చేయడం జరిగింది. ఆ పాఠశాల ఆవరణం మొత్తం కమిషనర్ తన సిబ్బందితో వచ్చి పిచ్చి ,మొక్కలను చెత్తను తొలగించి చుట్టుపక్క ప్రాంతాలంతా శుభ్రపరచడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల పిల్లలకు సంక్రమించకుండా ఉండాలంటే స్కూలు ఆవరణం మొత్తం శుభ్రంగా ఉండాలని ఆయన తెలియపరిచారు. చిన్నచిన్న గుంతల్లో నిలిచిన నీటిని శుభ్రపరచి ఆ ప్రాంతంలో బ్లీచింగ్ పౌడర్ చల్లటం జరిగింది అని తెలియజేశారు. పిల్లలకు విద్యుత్ తో పాటు క్రమశిక్షణ మరియు శుభ్రత కూడా ఇప్పటి నుంచే నేర్పించాలని ఆయన తెలిపారు. ఉపాధ్యాయులకు విద్యార్థుల పట్ల కొన్ని సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని ఆయన తెలిపారు.గత వారంలో కూడా డాక్టర్లతో సమీక్ష సమావేశం ఏర్పాటు చేసి సీజనల్ వ్యాధులు బాధపడుతున్న వారికి మంచి వైద్యం అందించాలని ఆయన తెలిపారు. అనారోగ్యంతో ఆసుపత్రులకు వచ్చిన వారనీ ప్రేమతో పలకరించాలని తెలియజేశారు.నాయుడుపేటలో నీ ప్రజలకు అంటు రోగాలు రాకుండా ఉండడానికి మా పారిశుద్ధ్య కార్మికులు నాయుడుపేట పట్టణం మొత్తం ప్రతిరోజు పరిశుభ్రముగా ఉంచడం జరుగుతుందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్, సానిటరీ సెక్రటరీలు, మేస్త్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ సి పురంలో వైభవంగా దేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం



ప్రజాభూమి ప్రతినిధి – రామచంద్రపురం
రామచంద్రపురం మండలంలో అమ్మవారి దేవాలయాలలో దేవీ నవరాత్రుల సందర్భంగా నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. సోమవారం మండలంలోని అనుపల్లి గ్రామంలో శ్రీ సత్యమ్మ తల్లి, రాయల చెరువులోని శ్రీ శక్తి పీఠంలో శ్రీ మరకత శక్తి కాళీదేవి, రాయల చెరువు కట్ట కింద శ్రీ భవాని జలకంఠేశ్వర ఆలయంలో శ్రీ భవాని అమ్మవారికి, సి.రామాపురంలోని శ్రీ విరూపాక్షమ్మ దేవాలయాలలో ప్రజలు అమ్మవారికి బంగారు ఆభరణాలు, పట్టు వస్త్రాలతో అలంకరించారు. మహిళలు దేవి నవరాత్రి ఉత్సవాలలో మొదటి రోజు ధూప దీప నైవేద్యాలు సమర్పించి భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు విశేషంగా పాల్గొని అమ్మవార్లకు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా భక్తులకు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. దేవీ నవరాత్రి ఉత్సవాలలో అమ్మవార్లకు తొమ్మిది రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు...

# ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 382 అర్జీలు

## - అర్జీదారుల సమస్యలపై సకాలంలో పరిష్కారం చూపాలి : జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:
ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) కార్యక్రమంలో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ నందు ఏర్పాటు చేసిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పి జి ఆర్ ఎస్) లో జిల్లా జాయింట్ కలెక్టర్ అర్జీదారుల సమస్యలను సావధానంగా వింటూ అర్జీలు స్వీకరించారు. డి ఆర్ ఓ నరసింహులు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు దేవేందర్ రెడ్డి, రోజ్ మాండ్, సుధా రాణి ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్ మాట్లాడుతూ పీ జి ఆర్ ఎస్ లో వచ్చిన అర్జీలకు నాణ్యమైన పరిష్కారం చూపాలని, అర్జీదారుల సమస్యలపై నిర్లక్ష్య వహించరాదని తెలిపారు. పెండింగ్ బియాండ్ ఎస్ఎల్ఏ ఓపెనింగ్ లేకుండా అర్జిదారుడు సంతృప్తి చెందేలా అర్జలకు పరిష్కారం చూపాలన్నారు. పీ.జి.ఆర్.ఎస్ లో వచ్చు అర్జీలపై నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. శాఖల వారీగా అర్జీల వివరాలు: రెవెన్యూ -221,మత్స్య శాఖ - 1, ఎస్.సి కార్పోరేషన్ -1, పౌర సరఫరాల శాఖ -13, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ -11, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ -15, పోలీసు శాఖ-30, స్కూల్ ఎడ్యుకేషన్ -10,రూరల్ పావర్టి -1, విద్యుత్ శాఖ-4,స్కిల్ డెవలప్మెంట్ -1, జి.ఎస్.డబ్ల్యుఎస్ -2, నేషనల్ హై వే-3, పబ్లిక్ హెల్త్ -8, రుయా -1, ట్రైబల్ వెల్ఫేర్-1, పంచాయతీ రాజ్ -30, పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ -2, ఫ్యామిలీ వెల్ఫేర్ -1, సెకండరీ హెల్త్ -2, బి.సి. కార్పోరేషన్ -1, మెప్మా -1, రవాణా శాఖ -2, ఏ పి ఐ ఐ సి -2, పశుసంవర్ధక శాఖ -1, ఎంప్లాయ్మెంట్ -1,జలవనరుల శాఖ -1, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ -2, సీనియర్ సిటిజన్స్ అసిస్టెన్స్ కార్పోరేషన్ -1, వైద్య ఆరోగ్య శాఖ -6, ఎక్సైజ్ శాఖ -1, డి.ఆర్ డి ఏ -1, ఆర్.అండ్ బి -1, హౌసింగ్ -3 వెరసి మొత్తం 382 వినతులు రావడం జరిగిందని సంబంధిత అధికారులు అందరు సదరు అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి వేగవంతంగా పరిష్కరించాలన్నారు.

# వీఆర్ఏల సమస్యల పరిష్కారం కోసం జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ధర్నా

## వీఆర్ఏ ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి - చంద్రశేఖర్ రెడ్డి డిమాండ్



ప్రజాభూమి ప్రతినిధి – తిరుచానూరు
ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకులు వీఆర్ఏ ఏఐటియుసి అనుబంధ సంఘం ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ ధర్నా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎన్ చంద్రశేఖర్ రెడ్డి హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలకు, రైతులకు, అధికారులకు, ప్రభుత్వానికి అనుసంధాన కర్తగా వ్యవహరిస్తున్న గ్రామ రెవెన్యూ అసిస్టెంట్ల సమస్యలు పరిష్కరించడంలో కూటమీ ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని వారి సమస్యలు పట్టించుకునే ఓపిక చేరిక ప్రభుత్వానికి లేకుండా పోవడం చాలా దుర్మార్గమైన విషయం అని ఆయన విమర్శించారు. వీఆర్ఏల సమస్యలు చాలా న్యాయ పూరితమైన కోరికలు, తెలంగాణలో ఇస్తున్న విధంగా ఇవ్వాలని అలాగే జిల్లా కలెక్టర్ ద్వారా గుర్తింపు కార్డులు ఇవ్వాలని ఈఎస్ఐ పీఎస్ తో కూడిన సదుపాయాలు కల్పించాలని అలాగే నామినేలుగా పని చేస్తున్న వారందరినీ వీఆర్ఏలుగా రెగ్యులర్ చేయాలని రెవెన్యూ కార్యాలయాలలో జిల్లాలు ఖాళీగా ఉన్న అటెండర్ వాచ్మెన్ కంప్యూటర్ అసిస్టెంట్ ఆపరేటర్స్ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని అందులో 70% వీఆర్ఏలకు ప్రాధాన్యత కల్పించాలని గత ఏడాది నిబంధనలకు విరుద్ధంగా వీఆర్ఏలకు రాత్రులు షిఫ్టులు వేస్తున్నారని దీనిని వెంటనే రద్దు చేయాలని గత ఏడు సంవత్సరాల కాలంగా వీఆర్ఏల జీతాలు పెరగలేదని 10,500 రూపాయలతో ఎలా కుటుంబాలు గడవాలని ఈ ఏడు సంవత్సరాల కాలంలో విపరీతంగా పెరిగిన ధరలు, ఇంటి అద్దెలు ,స్కూలు ఫీజులు, నిత్యవసర వస్తువులు ఎలా జీవనం సాగించాలి అని ఆయన అన్నారు. సిపిఐ కాళహస్తి నియోజకవర్గ కార్యదర్శి జనమాల గురవయ్య ఏఐటీయూసీ తిరుపతి నగల ప్రధాన కార్యదర్శి ఎన్ డి.రవి లు మాట్లాడుతూ..వీఆర్ఏల సమస్యలు చాలా న్యాయ బద్ధమైనవని కూటమి నేతల పై వీఆర్ఏలు చాలా ఆశలు పెట్టుకున్నారని ఆ ఆశలన్నీ అడియాశలు చేస్తూ గడచిన 15 నెలల కాలంగా వీఆర్ఏల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం సరి కాదని అలాగే ప్రభుత్వ సంక్షేమ పథకాలు విఆర్ఏ అందరికి వర్తించాలని వెంటనే వీఆర్ఏల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున రాష్ట్ర వ్యాప్త ఆందోళనలకు సిద్ధం కావలసి వస్తుంది అని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా నాయకులు సిహెచ్ శివకుమార్, రామకృష్ణ, శ్రీనివాసులు, వెంకటేష్ వీఆర్ఏల యూనియన్ నాయకులు వెంకటేష్, గీత, గజపతి ప్రేమ్ కుమార్, రామ్మూర్తి, హరి, రామ్మూర్తి, లోక.వెంకట్ కుమార్, తదితరులు పాల్గొన్నారు...

# ముట్టెంబాక మినీ వంతెన నిర్మాణానికి మోక్షం ఎప్పుడో?



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు
తిరుపతి జిల్లా వాకాడు మండలం ముట్టంబాక గ్రామానికి సమీపంలో దెబ్బతిన్న వంతెనను పునర్నిర్మించడానికి అవసరమైన నిధులను మంజూరు చేయించడంలో సంబంధిత ప్రజా ప్రతినిధులు చొరవ చూపడం లేదన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ప్రధానంగా వాకాడు నుండి చిట్టమూరు ప్రధాన రోడ్డు మార్గంలో ముట్టెంబాక గ్రామం వద్ద కొన్నేళ్ల క్రితం వర్షాలు ద్వారా నీళ్లు ఈ రోడ్డు గుండా ప్రవహించి దుగ్గవరం చెరువులో కలుస్తుంది. మూడేళ్ల క్రితం అప్పట్లో కుండపోతగా కురిసిన వర్షాలకు రోడ్లన్నీ దెబ్బతిని వర్షపు నీటి ఉధృతిలో కొట్టుకుపోయాయి. అప్పట్లో వాహన రాకపోకలు కూడా స్తంభించిపోయాయి. మాజీ ఎమ్మెల్యే వరప్రసాద్ దృష్టి సారించడంతో దీని పై రోడ్లు భవనాల శాఖ అధికారులు స్పందించి



తాత్కాలికంగా గ్రావెల్ రోడ్డు వేసి ఏర్పాటు చేసి ఇసుక సంచులు, గ్రావల్తో పటిష్టం చేయడంతో వాహన రాకపోకలు యధావిధిగా కొనసాగుతున్నాయి. ఇప్పుడు కూడా వర్షాలు భారీ స్థాయిలో పడ్డప్పుడు ఏర్పాటు చేసిన గ్రావెల్, ఇసుక సంచులు కొట్టుకుపోయే ప్రమాదం పొంచి ఉందనుటలో సందేహం లేదు. గత మూడేళ్లుగా ఇలాగే కొనసాగుతున్న ఇక్కడ కొత్త వంతెన నిర్మాణానికి ఇటు అధికారులు, అటు ప్రజా ప్రతినిధులు దృష్టి సారించకపోవడం శోచనీయమని వాహనదారులు వ్యాఖ్యానిస్తున్నారు. ముట్టెంబాక మినీ వంతెన నిర్మాణానికి మోక్షం ఎప్పుడు అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా దీని పై ప్రజా ప్రతినిధులు, ఉన్నతాధికారి స్పందించి ముట్టెంబాక వద్ద తూములు దెబ్బతిన్న మినీ వంతెనను పునర్నిర్మించడానికి చొరవ చూపాలని పలువురు కోరుతున్నారు. ముట్టెంబాక గ్రామంలో జరిగి ఇంచు మించు మూడు సంవత్సరాలయి పోయినా కూడా పాలకులు దీని పైన శ్రద్ధ చూపుకుపోవడం పై ప్రజలు...

# మెకానిక్ దామోధర్ రెడ్డికి పది వేలు రూపాయలు ఆర్థిసాయం

## -తిరుపతి టూ వీలర్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షులు ఆవుల మునిరెడ్డి



ప్రజా భూమి ప్రతినిధి – తిరుపతి
మెకానిక్ దామోదర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడి వైద్య చికిత్స పొందుతున్న మెకానిక్ దామోధర్ రెడ్డికి పది వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని తిరుపతి టూవీలర్స్ మెకానిక్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆవుల మునిరెడ్డి ఆధ్వర్యంలో అందించారు. జిల్లా కలెక్టర్ కార్యాలయం సమీపంలో టూ వీలర్ మెకానిక్ వృత్తి చేస్తుతున్న దామోదర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గాయపడిన విషయం తెలుసుకున్న అసోసియేషన్ నేతలు మెకానిక్ ఇంటికి వెళ్లి ఆయనను పరామర్శించి ఆర్థిక సాయం అందించి వారి కుటుంబానికి భరోసా ఇచ్చారు. ఆర్థిక సాయం అందించిన వారిలో అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి లక్ష్మణరావు, ఉపాధ్యక్షుడు ప్రభు, సహాయ కార్యదర్శి తేజారెడ్డి, కోశాధికారి బాబు, కమిటీ ఇన్చార్జ్ కేశవ ఉన్నారు...

# ప్రజా సమస్యల పరిష్కారంలో ఎంఎల్ఏ సునీల్ కుమార్ చొరవ హర్షణీయం

ప్రజాభూమి ప్రతినిధి – కోట

ప్రజా సమస్యలను పరిష్కరించే విషయంలో శాసనసభ్యులు సునీల్ కుమార్ చొరవ హర్షనీయమని నెల్లూరు మోహన్ రెడ్డి పేర్కొన్నారు. తిరుపతి జిల్లా కోట మండలం విశ్వనాథ పురగ్రహారం గ్రామంలో జిల్లా కలెక్టర్ నిధులతో చేతిపంపు ఏర్పాటు చేసేందుకు కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మోహన్ రెడ్డి మాట్లాడుతూ..నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమంతో పాటు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో ఎంఎల్ఏ సునీల్ కుమార్ ఎంతగానో కృషి చేస్తున్నారని అన్నారు. వేసవిలో త్రాగునీటి ఎద్దడి ఎదుర్కునేందుకు ముందస్తు ప్రణాళికగా కలెక్టరు నిధులతో గ్రామాల్లో చేతి పంపులు ఏర్పాటు చేయడం ఎంఎల్ఏ ముందు చూపుకు నిదర్శనం అని అన్నారు. నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామ పంచాయతీలో ఎంఎల్ఏ సునీల్ కుమార్





సహకారంతో ఇప్పటికే పలు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసి ఉన్నామని ప్రస్తుత కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేశామని తెలిపారు. ప్రస్తుతం నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామ పంచాయతీకి మూడు బోర్లు మంజూరయ్యాయి అని వాటిని పది రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు నీటి ఇబ్బందులు లేకుండా చేస్తామని తెలిపారు. గ్రామ అభివృద్ధిలో భాగంగా నెల్లూరుపల్లి ఎస్సీ కాలనీలో సిమెంటు రోడ్డు నిర్మాణం కొరకు సిద్ధంగా ఉన్నామని నెలాఖరు లోపు సిమెంటు రోడ్డు నిర్మాణం పూర్తి చేస్తామని తెలిపారు. పేద ప్రజల పట్ల అత్యధిక చొరవ చూపిస్తున్న గూడూరు శాసనసభ్యులు సునీల్ కుమార్ కి గ్రామంలోని సమస్యలను గుర్తించి ఎంఎల్ఏ దృష్టికి తెలిపి సమస్యల పరిష్కార దిశగా అడుగులు వేస్తున్న నాయకులు నెల్లూరు మోహన్ రెడ్డికి రుణపడి ఉంటామని అగ్రహారం గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నారాయణ, బూత్ కన్వీనర్ లు చేవూరు.కోటేశ్వరరావు, గుండాల సుబ్రమణ్యం, గ్రామ పార్టీ అధ్యక్షులు ముంగర.మురళిరెడ్డి, నేదురుమల్లి.కిరణ్ కుమార్ రెడ్డి, దేశిరెడ్డి.రమణారెడ్డి, రాయపు కోటేశ్వరరావు, రాయపు.శంకర్, తిరవటూరు.పవన్, సందీప్ తదితరులు పాల్గొన్నారు...

# శ్రీవారిని దర్శించుకోనున్న భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్

## సెప్టెంబర్ 24, 25 వ తేదీలలో తిరుమలకు రానున్న భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్

## భద్రత ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

భారత ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ సెప్టెంబర్ 24, 25 వ తేదీలలో తిరుమల శ్రీవారినీ దర్శించుకోనున్నారు అని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం స్థానిక వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ముందస్తు భద్రత ఏర్పాట్లు లో భాగంగా జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్యతో కలిసి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉపరాష్ట్రపతి సిపి రాధాకృష్ణన్ తిరుమల శ్రీవారినీ దర్శించుకోనున్న సందర్భంగా ఏర్పాట్లల్లో ఎలాంటి లోపాలకు తావివ్వరాదన్నారు. సమావేశం అనంతరం ఏఎస్ఎల్ లో భాగంగా రేణిగుంట విమానాశ్రయం నందు మందస్తు భద్రత లైజన్, భద్రత ఏర్పాట్లపై సమీక్షిస్తూ మెడికల్ క్యాంపు, అంబులెన్స్ ఏర్పాట్లు ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సమన్వయం చేసుకోవాలన్నారు. సేఫ్టీ రూమ్ అధునాతన లైఫ్ సపోర్ట్ ఫైర్ సేఫ్టీ, ఫుడ్ సేఫ్టీ, ఏపీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, శానిటేషన్ ఏర్పాట్లు, కాన్వాయ్ వెహికల్స్ ఏర్పాటు, ఎయిర్పోర్టు నందు భద్రత ఏర్పాట్లు, ప్రోటోకాల్ అంశాలు తదితర విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి



అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, రవి మనోహరాచారి, శ్రీ కాళహస్తి ఆర్ డి ఓ భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాలకు రానున్న ముఖ్యమంత్రి

- స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించనున్న ముఖ్యమంత్రి
- భద్రత ఏర్పాట్లు పగడ్బందీగా చేపట్టాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

ప్రజాభూమి ప్రతినిధి–తిరుపతి కలెక్టరేట్:

ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సెప్టెంబర్ 24, 25 వ తేదీలలో తిరుమల శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించడానికి జిల్లాకు రానున్నారు అని జిల్లా కలెక్టర్ డా. ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. సోమవారం స్థానిక వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు ముందస్తు భద్రత ఏర్పాట్లు లో భాగంగా జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, జాయింట్ కలెక్టర్ శుభం బన్సల్, నగర పాలక సంస్థ కమిషనర్ మౌర్య తో కలిసి సమావేశం నిర్వహించారు. ఏ ఎస్ ఎల్ లో తాజ్ హోటల్ సమీపంలో ఏర్పాటుచేసిన హెలిప్యాడ్ వద్ద భద్రత ఏర్పాట్లను





జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్.పి సుబ్బరాయుడు తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆం.ప్ర రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా స్వామివారికి పట్టు వస్త్రాలను సమర్పించనున్న నేపథ్యంలో ఏర్పాట్లల్లో ఎలాంటి లోపాలకు తావివ్వరాదని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటించే అన్ని ప్రదేశాల్లో కూడా విధులు కేటాయించిన అధికారులు అందరూ కూడా సమన్వయంతో బాధ్యతగా విధులు నిర్వహించాలన్నారు. మెడికల్ క్యాంపు, అంబులెన్స్ ఏర్పాట్లు ను జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సమన్వయం చేసుకోవాలన్నారు. సేఫ్టీ రూమ్ అధునాతన లైఫ్ సపోర్ట్ ఫైర్ సేఫ్టీ, ఫుడ్ సేఫ్టీ, ఏపీ ఎస్పీడీసీఎల్ విద్యుత్ అంతరాయం లేకుండా చూసుకోవాలని, శానిటేషన్ ఏర్పాట్లు, కాన్వాయ్ వెహికల్స్ ఏర్పాటు, హెలిపాడ్ నందు భద్రత ఏర్పాట్లు, ప్రోటోకాల్ అంశాలు తదితర విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు వెంకట్రావు, రవి మనోహరాచారి, జిల్లా రెవెన్యూ అధికారి నరసింహులు, తిరుపతి, శ్రీ కాళహస్తి ఆర్ డి ఓ లు రామ్మోహన్, భాను ప్రకాష్ రెడ్డి, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు అందించాలి

- డప్పు కళను ప్రభుత్వం గుర్తించాలి : ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం డిమాండ్
- కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేశాండి అరుణాచలం అధ్యక్షతన మహా సభ
- డప్పు కళాకారులకు ప్రభుత్వం ఇంటి స్థలం కేటాయించాలి: దాసరి జనార్దన్

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేదు:

డప్పు కలను ప్రభుత్వం గుర్తించి కళాకారులకు గుర్తింపు కార్డులు అందించాలని ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘం తిరుపతి జిల్లా నాయకులు సంక్రాంతి వెంకటయ్య సత్యవేదు మండల డప్పు కళాకారుల ప్రథమ మహాసభలో డిమాండ్ చేశారు. బేరి శెట్టి కళ్యాణమండపం నుంచి నిరసన ర్యాలీగా కొనసాగి గోడ గడియారం కూడలి మీదుగా ఎంపీడీవో కార్యాలయానికి చేరుకుని తమ సమస్యను పరిష్కరించాలని డప్పు కళాకారులు ఇన్చార్జ్ ఎంపీడీవో త్రివిక్రమ్ రావుకు వినతిపత్రం సమర్పించారు. సోమవారం బేరి శెట్టి కళ్యాణ మండపంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేశాండి అరుణాచలం అధ్యక్షతన సత్యవేదు మండల డప్పు కళాకారుల సంఘం ప్రథమ మహా సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా డప్పు కళాకారుల సంఘ నాయకులు సంక్రాంతి వెంకటయ్య మాట్లాడుతూ తమ డప్పుల శబ్దంతో ఆటపాటలతో వినోదాన్ని, సమాచారాన్ని అందించి ప్రజలను చైతన్యపరచడంలో డప్పు కళాకారుల పాత్ర కీలకమన్నారు. పుట్టుక చావు నుండి సభలు జాతర్లు సంబరాలు ఇలా మనిషి జీవన గమనంలో డప్పు పేనేసుకుందన్నారు. కానీ సమాజంలో నెలకొన్న కుల వ్యవస్థ వలన నేటికీ వివక్షతకు గురవుతున్నారన్నారు. ప్రజల్లో చైతన్యాన్ని నింపే వీరి జీవితాలు పాలకుల చర్యల వల్ల వెలుగు కరువైందన్నారు. 2014–19 మధ్యలో అప్పటి టిడిపి ప్రభుత్వం దళిత తేజం పేరుతో డప్పు కళాకారులకు పెన్షన్లను ప్రకటించిందన్నారు. కొంతమందికే పరిమితం చేసి





పూర్తిస్థాయిలో పెన్షన్లను అందించడంలో విఫలమైందన్నారు. తరువాత 2019 లో అధికారంలోకి వచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అర్హులైన వారందరికీ పెన్షన్లు ఇస్తామని చెప్పి మాటలకే పరిమితమైందన్నారు. తరచుగా నిబంధనను మారుస్తూ డప్పు కళాకారులను గందరగోళానికి గురిచేసిందని ఎద్దేవ చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం పెన్షన్లను పెంచుతామని హామీ ఇచ్చి, అన్ని పింఛన్ల వలే డప్పు కళాకారుల పింఛన్లను పెంచి చేతులు దులుపుకుందన్నారు. రీ–సర్వే పేరుతో పెన్షన్లను తొలగించే ప్రయత్నం చేస్తుందన్నారు. అర్హులైన కొత్త డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. ఎటువంటి నిబంధన లేకుండా అర్హులైన వారందరికీ సెల్ఫ్ డిక్లరేషన్తో గ్రామ



సచివాలయాల్లో పెన్షన్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి దాసరి జనార్దన్ మాట్లాడుతూ డప్పు కళాకారులకు ప్రభుత్వం ఇంటి స్థలం కేటాయించి ఇల్లు కట్టించాలన్నారు. అలాగే వ్యవసాయం చేసుకోవడానికి ప్రభుత్వం రెండు ఎకరాల పొలం ఇచ్చి ఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు దేశాండి అరుణాచలం మాట్లాడుతూ అర్హులైన డప్పు కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలన్నారు. జిల్లా కేంద్రాలలో కళాకారులకు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. పెన్షన్లను 4000 నుంచి 7000 పెంచాలని, వయోపరిమితిని 50 సంవత్సరాల నుండి 40 సంవత్సరాలకు తగ్గించాలని కోరారు. అలాగే ప్రమాదంలో మరణించిన కళాకారులకు 10 లక్షల ఎక్స్ గ్రేషియా, సహజంగా మరనిస్తే 5 లక్షల రూపాయలు ఇవ్వాలన్నారు. ఆరోగ్య బీమా సౌకర్యాలు కల్పించాలన్నారు. జిల్లా కలెక్టరేట్ యొక్క గ్రౌండింగ్ అకౌంట్స్ నిధులనుండి డప్పు కళాకారులకు డ్రస్సులు, గజ్జెలు, డప్పులు కొన డానికి నిధులు మంజూరు చేయాలని సత్యవేదు సిఐటియు ప్రాంతీయ కార్యదర్శి మెలుగు రమేష్ డిమాండ్ చేశారు. డప్పు కళాకారులందరూ ఐక్యంగా నిలబడి సాధించిన వాటిని కొనసాగించుకోవాలని పొందాల్సిన వాటికై పోరాటానికి సిద్ధం కావాలన్నారు. డప్పు కళాకారుల హక్కుల సాధన కొరకు 29వ తేదీ కాళహస్తి లో నిర్వహించనున్న ఆంధ్రప్రదేశ్ డప్పు కళాకారుల సంఘ తిరుపతి జిల్లా ప్రథమ మహా సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో కెవిపిఎస్ మండల అధ్యక్షుడు విజయ భాస్కర్, కిష్టయ్య, మునుస్వామి, మురళి, విగ్నేష్, అనిల్, దినకరన్ డప్పు కళాకారులు పాల్గొన్నారు.

# శిథిలావస్థలో పశు వైద్యశాల

ప్రజాభూమి ప్రతినిధి – కోట

తిరుపతి జిల్లా కోట మండలం కొట్టపాలెంలోని పశు వైద్యశాల దశాబ్దకాలంగా శిథిలావస్థకు చేరి కూలేందుకు సిద్ధంగా ఉంది. 1985 వ సంవత్సరంలో నిర్మించిన ఈ పశు వైద్యశాల కోట







మండలంలోని కొక్కుపాడు, సిద్దవరం, పుచ్చలపల్లి కొత్తపట్నం, జరుగుమల్లి, వంజివాక, కర్లపూడి, తదితర గ్రామాలకు ప్రధాన కేంద్రంగా ఉంది. నెల్లూరుపల్లి కొత్తపాలెం గ్రామ పంచాయతీ పరిధిలో దాదాపు 12 వేల గొర్రెలు 5000 ఆవులు గేదెలు దాదాపు 20వేల వరకు కోళ్లు కుటీర పరిశ్రమగా ఆధారం చేసుకుని ప్రజలు జీవిస్తున్నారు. పంచాయతీ పరిధిలోని ఈ మూగ జీవాలకు ఏవైనా రోగాలు ప్రబలితే పరీక్షించి నివారణకు మందులు సలహాలిచ్చే నాథుడే కరువయ్యాడు. రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గత కొద్ది సంవత్సరాలుగా శిథిలావస్థకు చేరి ఖాళీగా దర్శనమిస్తుంది. ఈ పశు వైద్యశాల ప్రహరీ గోడకు ఆనుకొని చిన్న పిల్లలు చదివే మండల ప్రాథమిక ప్రభుత్వ పాఠశాల ఉండడం విశేషం. ప్రమాదకర స్థాయిలో ఉన్న ఈ పశు వైద్యశాల పొరపాటున బడి జరిగే పని గంటల్లో కూలితే పిల్లలకు ప్రమాదం వాటిల్లే అవకాశం ఎక్కువగా ఉన్నది. కావున ఉన్నత స్థాయి అధికారులు వెంటనే స్పందించి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవాలని ఇటు గ్రామ రైతులు మండల ప్రాథమిక పాఠశాలలో చదివే విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు కోరుతున్నారు...

# భక్తుల రద్దీ ప్రాంతాల్లో పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టండి -కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి నగరం



శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే రైల్వే స్టేషన్, బస్టాండ్, వసతి గృహాల సముదాయాల వద్ద పారిశుధ్య పనులు మరింత మెరుగ్గా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. సోమవారం ఉదయం నగరంలోని రైల్వే స్టేషన్, ఆర్టీసీ బస్టాండ్, విష్ణు నివాసం వసతి సముదాయం ప్రాంతాల్లో పారిశుధ్య పనులను హెల్త్, ఇంజినీరింగ్, ప్లానింగ్ అధికారులతో కలసి కమిషనర్ పరిశీలించారు. శ్రీవారి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో భక్తులు పెద్ద సంఖ్యలో వస్తారని అన్నారు. కాబట్టి రైల్వే స్టేషన్, బస్టాండ్, తదితర ప్రాంతాల్లో ఎక్కువ మంది సిబ్బంది తో పారిశుధ్య పనులు మెరుగ్గా చేపట్టాలని అన్నారు. ఫుట్ పాత్ లు పాడైనవాటిని మరమ్మత్తులు చేపట్టి, పూల కుండీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఆయా ప్రాంతాల్లో ఉన్న గుంతలను పూడ్చాలని తెలిపారు. మరుగు దొడ్లు శుభ్రంగా ఉంచాలని సిబ్బందిని ఆదేశించారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, మునిసిపల్ ఇంజినీర్ తులసి కుమార్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతు మాధవ్, ఏసిపి లు మధు, మూర్తి, డి.ఈలు లలిత, రాజు, శానిటరీ సూపర్ వైజర్లు సుమతి తదితరులు ఉన్నారు...

# ప్రజా పిర్యాదుల పరిష్కార వేదికకు 37 వినతులు-కమిషనర్ ఎన్.మౌర్య

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి నగరం



తిరుపతి నగరపాలక సంస్థ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక పి.జి.ఆర్.ఎస్.కు 37 వినతులు వచ్చాయని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. సోమవారం నగరపాలక సంస్థ కార్యాలయంలో ప్రజా పిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించారు. 31 మంది నేరుగా వచ్చి సమస్యల పరిష్కారం కోరుతూ వినతులు అందించగా ఆరు మంది ఫోన్ ద్వారా సమస్యలు తెలిపారు. డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ తమ వార్డులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. వి.వి.మహల్ రోడ్డు నందు వీధి దీపాలు వెలగడం లేదని కె.బి.లే ఔట్ నందు రోడ్ల పై వాహనాలలో మద్యం సేవిస్తూ ప్రజలను ఇబ్బందులు పాలు చేస్తున్నారు పరిష్కరించాలని ప్రకాశం పార్కు వాకింగ్ ట్రాక్ బురదమయం అవుతున్నది పరిష్కరించాలని సుందరయ్య నగర్ లో వీధి కుక్కల బెడద ఎక్కువగా ఉంది పరిష్కరించాలని నెహ్రూ నగర్ నందు యుడిఎస్ ఓవర్ ఫ్లో అవుతున్నది పరిష్కరించాలని కోరమేనుగుంట లో ఆక్రమణ నిర్మాణాలు అరికట్టాలని రవీంద్ర నగర్ నందు వీధి దీపాలు వెలగడం లేదని తెలుగు గంగ నీటి సౌకర్యం కల్పించాలని పెండింగ్ లో ఉన్న టిడిఆర్ బాండ్లు ఇప్పించాలని 20 సంవత్సరాలు గా డ్రైవర్ గా విధులు నిర్వహిస్తున్నామని అప్కాస్ నందు డ్రైవర్ గా నమోదు చేయాలని సుందరయ్య నగర్ నందు డ్రైనేజీ కాలువ మూత మరమ్మత్తు చేయాలని విద్యుత్ వైర్లపై వాలిన చెట్ల కొమ్మలు తొలగించాలని దోబీ ఘాట్ లో సౌకర్యాలు కల్పించాలని కోరారని తెలిపారు. అన్ని పిర్యాదులు ఆయా విభాగాల అధికారులకు పంపామని పరిష్కరించాలని ఆదేశించామని కమిషనర్ తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ అమరయ్య, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవెన్యూ ఆఫీసర్లు సేతుమాధవ్, రవి, డీసీపీ ఖాన్, ఏసిపిలు మూర్తి, మధు, ఫైర్ ఆఫీసర్ శ్రీనివాసులు, డి.ఈ లు, తదితరులు పాల్గొన్నారు...

# స్విమ్స్ బ్లడ్ సెంటర్ వారి ఆధ్వర్యంలో స్వచ్ఛంద రక్తదాన శిబిరం

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి నగరం

శ్రీ వేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ బ్లడ్ సెంటర్ విభాగం ఆధ్వర్యంలో శ్రీ పద్మావతి మహిళా యూనివర్శిటీ, తిరుపతి నందు సోమవారం స్వచ్చంద రక్తదాన శిభిరంను నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ తెలియజేశారు. శ్రీ పద్మావతి మహిళా యూనివర్శిటీ, తిరుపతి ఎన్.ఎస్.ఎస్. ప్రొఫెసర్ ఐ.వి. లలిత కుమారి అభ్యర్ధన మేరకు నిర్వహించిన ఈ రక్తదాన శిభిరంనకు అధ్యాపకులు, విద్యార్థులు, సిబ్బంది ఈ శిభిరానికి స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేసినట్లు తెలిపారు. స్విమ్ బ్లడ్ సెంటర్ విభాగాధిపతి డా.శ్రీధర్ బాబు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిభిరంలో బ్లడ్ బ్యాంక్ వైద్యులు, పారా మెడికల్ సిబ్బంది పాల్గొని 50 మందికి బ్లడ్ గ్రూపింగ్ పరీక్షలు నిర్వహించగా అందులో 20 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో డా.సురేష్ బాబు, డా.ప్రవీణ్, డా.జయశ్రీ, నర్సులు స్టాఫ్ నర్సు ఇందిరమ్మ టెక్నిషియన్ శ్రీదేవి, గీత ఇంటర్నిస్ నిషిత, నిర్మలా చౌదరి ఎం.కావ్య భాయ్, బి.వసంతి, ఎం.ఎస్. డబ్ల్యూ బి.శ్రీదేవి మరియు తదితరలు పాల్గొన్నారు...



# హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:


ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాలు మేరకు సత్యవేడులోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నందు స్టెప్స్ ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో సోమవారం హెచ్ఐవి, ఎయిడ్స్ పై అవగాహన కార్యక్రమంను స్టెప్స్ ప్రాజెక్ట్ మేనేజర్ భాస్కర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎన్ఎం మౌనిక మాట్లాడుతూ హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్ (హెచ్ఐవి) ఇది రోగనిరోధక వ్యవస్థపై దాడి చేసే వైరస్, శరీరానికి అంటువ్యాధులు, రోగాలతో పోరాడే సామర్థ్యాన్ని బలహీనపరుస్తుందన్నారు. అరక్షితమైన లైంగిక సంబంధాల ద్వారా, కలుషితమైన సూదులు, సిరంజీలు, కలుషితమైన రక్తమార్పిడి ద్వారా, హెచ్ఐవీ సోకిన తల్లి నుంచి బిడ్డకు వస్తుందన్నారు. సమాజంలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని, ఐసీటీసీ కేంద్రానికి వెళ్లి పరీక్షలు చేయించుకోవాలన్నారు. అక్వైర్డ్ ఇమ్యూనో డెఫిషియన్సీ సింద్రోం (ఎయిడ్స్), ఇది హెచ్ఐవీ ఇంఫెక్షన్ చివరి దశ. ఈ దశలో రోగ నిరోధకశక్తి పూర్తిగా క్షీణిస్తుంది. శరీరానికి ప్రాణాంతక వ్యాధులతో పోరాడే సామర్థ్యం ఉండదన్నారు. హెచ్ఐవీ సోకిన దగ్గర నుంచి ఎయిడ్స్ వ్యాధిగా మారడానికి కొన్ని సంవత్సరాలు పట్టవచ్చని డబ్ల్యూ హెచ్ఓ చెబుతోందన్నారు. దీనికి చికిత్స లేదు. నివారణ ఒక్కటే మార్గం. కానీ, వైరస్‌ను అదుపుచేస్తూ, దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించేందుకు మార్గాలు ఉన్నాయన్నారు. యాంటీరెట్రోవైరల్ థెరపీ ద్వారా వైరస్ లక్షణాలను తగ్గించవచ్చు, ఈ చికిత్సలో




భాగంగా వైద్యులు యాంటీరెట్రోవైరల్ మందులు సూచిస్తారన్నారు. ఈ చికిత్స హెచ్ఐవీని నిర్మూలించదు. లక్షణాలను తగ్గించి, రోగ నిరోధక శక్తి మెరుగుపడేందుకు సహాయపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో, అవుట్రీచ్ వర్కర్ రోజా, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## చంద్రగిరిలో శ్రీ మూలస్థాన ఎల్లమ్మ, దేవీ నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభం


ప్రజా భూమి ప్రతినిధి – చంద్రగిరి



చంద్రగిరి గ్రామ దేవత శక్తి స్వరూపిణి శ్రీ మూలస్థాన ఎల్లమ్మ ఆలయంలో దేవీ నవరాత్రి మహోత్సవాలు సోమవారం ఉదయం 9.10 గంటల నుండి 9.56 గంటల మధ్య తులా లగ్నంలో కలశస్థాపన జరగగా అమ్మవారి దీక్ష మాలధారణతో ఉత్సవాలు ప్రారంభించారు. భక్తుల కోసం దుష్ట శిక్షణ, శిష్ట రక్షణ చేస్తూ లోకక్షేమం కలిగించే ఆదిశక్తి అవతారమైన చంద్రగిరి గ్రామ దేవతశ్రీ మూలస్థాన ఎల్లమ్మ నవరాత్రుల్లో ప్రత్యేకంగా పూజించబడుతుంది. ఈ నేపథ్యంలో ప్రతి ఏడాది వైభవంగా జరిగే శ్రీ మూలస్థాన ఎల్లమ్మ దేవీ నవరాత్రులకు అశేష భక్తులు నడుమ కోలాహలంగా నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ..ఈ ఉత్సవాలు అక్టోబర్ 2వ తేదీ వరకు ప్రతి రోజూ అర్చకుల పర్యవేక్షణలో అంగరంగ వైభవంగా జరుగుతాయని తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారి కటాక్షం పొందాలని, తీర్థ ప్రసాదాలు స్వీకరించాలని తమ సామర్థ్యానికి తగ్గట్లుగా ధన, కనక వస్తువులను సమర్పించి ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు కోరారు. ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డితో పాటు ఆలయ ఈవో కె.మమత, పాలక మండలి సభ్యులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...



## మండల పరిషత్ కార్యాలయం లో సన్మాన కార్యక్రమం



ప్రజాభూమి ప్రతినిధి – వాకాడు

తిరుపతి జిల్లా వాకాడు మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు సోమవారం నాడు ఇటీవల డిప్యూటీ ఎంపీడీవో స్థాయి నుండి పదోన్నతి ద్వారా చిట్టమూరు మండల ఎంపీడీవోగా వెళ్లిన ఎస్.ఉమామహేశ్వరరావుకి సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సన్మానం ఉద్దేశించి ఎంపీడీవో మాట్లాడుతూ.. ఉమా మహేశ్వరరావు ఎంతో క్రమ శిక్షణతో పని పట్ల నిబద్ధతతో ఎల్లవేళలా కార్యాలయంలో అందుబాటులోఉంటూ ప్రజలకు సేవ చేసే ఆలోచన ఎంతో గొప్పదని దాన్ని గుర్తించి ప్రభుత్వం వారు పదోన్నతి కల్పించారన్నారు. ఉమామహేశ్వరరావు కార్యాలయంలో అందరితో కలవిడిగా ఉంటూ వివాదరహితుడుగా పేరును సంపాదించారని కింద స్థాయి నుంచి అంచలంచలుగా ఎదిగి మండల అధికారిగా వెళ్లడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. తనకున్న అనుభవంతో ఇప్పుడు కేటాయించి ఉన్న మండలాన్ని ఉన్నత పదంలో నడిపించాలని ఆ దేవుడు ఆయనకు నిండు నూరేళ్లు ఆయుష్షుని ప్రసాదించాలని, ఉమా మహేశ్వరరావుతో కలిసి పని చేసిన పంచాయతీ కార్యదర్శులు తమ తమ అనుభవాలు పంచుకున్నారు. ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు శ్యాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు...

## శ్రీ పల్లి కొండేశ్వరాలయంలో శ్రీదేవీ నవరాత్రి ఉత్సవాలు ప్రారంభం

ప్రజా భూమి ప్రతినిధి– నాగలాపురం



నాగలాపురం మండలం సురుటుపల్లి శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానము నందు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవములు సోమవారం ప్రారంభమైంది. ఈ నవరాత్రి ఉత్సవాలు అక్టోబర్ నెల 1 వ తేదీ వరకు వైభవంగా జరుగుతుందని ఈవో లతా తెలిపారు. అందులో భాగంగా తొలి రోజైన సోమవారం శ్రీ మరగదాంబికా అమ్మవారికి ఉదయం అభిషేకం అనంతరం యాగశాల మండపం నందు కలశ పూజ, వేదపారాయణ, సూర్యనమస్కారములు, అమ్మవార్లకు కుంకుమ పూజలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం శ్రీ మరగతాంబిక అమ్మవారికి పంచామృతములతో మహాభిషేకం, ధూపదీప నైవేద్యాలు, మహాదీపారాధన కార్యక్రమం జరిగింది. అనంతరం ప్రదోష మండపం నందు అమ్మవారి ఉత్సవమూర్తికి అభిషేకం అనంతరం అమ్మవారికి పట్టు వస్త్రాలు, వివిధ రకాల పుష్పాలు, బంగారు ఆభరణాలతో సుందరంగా అలంకరించి లలితా సహస్రనామార్చనలు, ఊంజల్ సేవా కార్యక్రమం నిర్వహించారు. శ్రీ మరగధాంబిక అమ్మవారు శ్రీ రాజరాజేశ్వరీ అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. తమిళనాడుకు చెందిన ధర్మపురి వాస్తవ్యులు పన్నగశయనం వారి కుటుంబ సభ్యులు ఉభయదారులుగా వ్యవహరించారు. వీరికి ఆలయ కార్యనిర్వహణాధికారిణి లత ఆలయ మర్యాదలతో సత్కరించి అమ్మవారి తీర్థ ప్రసాదములు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ట్రాఫిక్ విధులకు రైన్ కోట్స్ లాఠీలు అందజేత

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



శ్రీకాళహస్తి యంగ్ ఎంప్లాయిస్ సోషల్ సర్వీస్ వైఈఎస్ఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ సిబ్బందికి రైన్ కోట్స్ (జర్కిన్లు), 30 లాఠీలు పంపిణీ చేశారు. వర్షాకాలంలో ట్రాఫిక్ నియంత్రణను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఈ సహాయం అందజేశారు. వైఈఎస్ఎస్ సంస్థ గతంలో కూడా పోలీస్ సిబ్బందికి హెల్మెట్లు, రేడియం జాకెట్లు, లైటింగ్ బాటెన్స్ అందజేసి సహకరించిన విషయం తెలిసిందే. పోలీస్ విభాగానికి అవసరమైన సమయంలోసహకారం అందిస్తున్న ఈ స్వచ్ఛంద సేవా సంస్థకు ధన్యవాదాలు తెలిపినట్లు ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్ పోలీస్ సిబ్బంది పేర్కొన్నారు.

# రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో బాహ్య కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్లకు శిక్షణా ముగింపు

ప్రజాభూమి ప్రతినిధి – చంద్రగిరి



రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో 25 మంది బాహ్య కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లకు మూడు రోజుల పాటు యూత్ హాస్టల్లో శిక్షణ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎన్ ఆర్ ఓ హెడ్.కృష్ణారావు, హుమాయూన్, దాదాఫీర్, రీజినల్ ట్రైనింగ్ కోఆర్డినేటర్ రవిచంద్ర ప్రసాద్, మరియు జిల్లా ప్రాజెక్టు మేనేజర్ ఏ.షణ్ముగంపాల్గొన్నారు. మొదటి రోజు కార్యక్రమంలో పాల్గొన్న వారికి పరిచయం, ఆర్ వై ఎస్ ఎస్ సూత్రాల వివరణ, మూల్యాంకన పరీక్షలు నిర్వహించారు. రెండో రోజు ఐసిటి వినియోగం, ట్రాన్స్‌ఫార్మేషన్ ప్రక్రియలు, ఆరోగ్య మరియు పోషకాహార విభాగం నుండి ప్రత్యేక శిక్షణ అందించబడింది. మూడో రోజు ఫీల్డ్ విజిట్‌లో భాగంగా నారావారిపల్లి గ్రామంలో పిఎండి ఎస్, ఏటీఎం, సూర్య మండల మోడల్స్‌ను ప్రత్యక్షంగా చూపించారు. అనంతరం రంగంపేట గ్రామంలో డ్రై పాడి ఇంటర్వెన్షన్లను పరిశీలించారు. మధ్యాహ్నం వేమూరు గ్రామంలో కషాయం తయారీ పద్ధతి అలాగే సహజ వ్యవసాయ 9 సూత్రాలను ప్రాక్టికల్‌గా ప్రదర్శించారు.



శిక్షణలో పాల్గొన్న వారికి సహజ వ్యవసాయ పద్ధతుల ప్రాముఖ్యత, వాటి అనుసరణలో తీసుకోవలసిన జాగ్రత్తలు వివరించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రాజెక్ట్ మేనేజర్ షణ్ముగం మాట్లాడుతూ..మన రాష్ట్రంలో నేర్చుకున్న సహజ వ్యవసాయ పద్ధతులను తమిళనాడు రాష్ట్రంలో కూడా విస్తరించేలా కృషి చేయాలి. రైతుల జీవనోపాధి మెరుగుపరచడం, మన రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న ప్రకృతి వ్యవసాయ విధానాలను తమిళనాడు రాష్ట్రంలో అమలు చేయడానికి తీసుకోబడ్డ బాహ్య కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ ల శిక్షణలో భాగంగా ఆఖరి రోజు నారావారిపల్లి క్లస్టర్ విజిట్ చేయడం జరిగింది. ఇందులో భాగంగా పైలట్ గ్రామాలలో రైతులు అమలు చేస్తున్న విధానాలను చూడడంజరిగింది. రంగంపేట లో నాగభూషణమ్మ ఏటీఎం మోడల్ శేషాపురంలో డ్రై పాడి సౌయింగ్ పద్ధతులు, చిన్నరామాపురంలో పిఎండిఎస్ పద్ధతులు గురించి శంకర్ వివరించడం జరిగింది. శేషాపురంలో న్యూట్రి గార్డెన్ పద్ధతులని ప్రాక్టీకలగా చేసి హెచ్ అండ్ ఎన్ సిబ్బంది సత్య, ఎన్ ఎఫ్ ఎఫ్ లు పాల్గొన్నారు. పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్యకరమైన ఆహారం అందించడంలో బాహ్య కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్ లు ముఖ్య పాత్ర పోషించాలి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా మేనేజర్ షణ్ముఖం, ఐసీటీసీ రవి చంద్రప్రసాద్, స్టేట్ నుంచి వచ్చిన సిబ్బంది, మండల సిబ్బంది, ఎన్ ఎఫ్ఎంటీ శ్రీదేవి, ఎల్1 లు, యూనిట్ ఇంచార్జి పాల్గొన్నారు...

## స్విమ్స్ ఆధ్వర్యంలో మంగళం, గురవరాజుపల్లిలో

# ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ - వైద్యాధికారులు డాక్టర్ జయంతి, డాక్టర్ జుబేర్ అహ్మద్

ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి నగరం

మహిళల ఆరోగ్యం కోసం కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న స్వస్థ్ నారీ సశక్త్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా టీటీడీకి చెందిన తిరుపతి శ్రీ వెంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ ఆధ్వర్యంలో సోమవారం తిరుపతి రూరల్ మండలంలోని మంగళం పిహెచ్సీలో పేరూరులోని ఎంపిపి పాఠశాల, రేణిగుంట మండలంలోని తారకరామానగర్ పిహెచ్సీ పరిధిలో గల గురవరాజువల్లి సచివాలయంలో ఉచిత మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించినట్టు వైద్యాధికారులు డాక్టర్ జయంతి, డాక్టర్ జుబేర్ అహ్మద్ తెలిపారు. ముందుగా క్యాన్సర్ వ్యాధి లక్షణాలు, ముందస్తు నివారణ చర్యల పై అవగాహన కల్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ సహకారంతో తిరుపతి జిల్లాలో పింక్ బస్సు




ద్వారా క్యాన్సర్ పై అవగాహన కార్యక్రమాలు, మొబైల్ క్యాన్సర్ స్క్రీనింగ్ వేగవంతంగా జరుగుతున్నాయి. బిపి, షుగరు పరీక్షలతో పాటు పింక్ బస్సులో మహిళలు, పురుషులకు నోటి క్యాన్సర్ పరీక్షలు, మహిళలకు రొమ్ము క్యాన్సర్ నిర్ధారణకు మామోగ్రామ్, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నిర్ధారణ కోసం పాప్ స్మియర్ పరీక్షలను ఉచితంగా నిర్వహించారు. మహిళలు, పురుషులు విశేషంగా విచ్చేసి క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకున్నారు. స్విమ్స్ డైరెక్టర్ కమ్ వైస్ చాన్సలర్ డాక్టర్ ఆర్వీ కుమార్ ఆదేశాల మేరకు కమ్యూనిటి మెడిసిన్ విభాగాధిపతి డాక్టర్ కె.నాగరాజ్, నోడల్ ఆఫీసర్లు డాక్టర్ టివిడి.ప్రత్యూష, డాక్టర్ ఎం.లలిత్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమాల్లో ఎంపిపి ఎం.చంద్రమోహన్ రెడ్డి, మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ శ్రీలక్ష్మీ, డాక్టర్ సాయి హరిణి, స్విమ్స్ మెడికల్ ఆఫీసర్లు డాక్టర్ పద్మావతి, డాక్టర్ చైతన్య భాను, సర్పంచ్ షెహనాజ్బి, స్థానిక నాయకుడు మునికృష్ణ, ఎంపిహెచ్ఈఓలు నాగరాజు, మురళి, పిహెచ్ఎన్ బేబిరాణి, సూపర్ వైజర్లు పుష్పలత, శివశంకర్, సిహెచ్ఓలు సాయిశైలజ, ఎం.సంజన, ఏఎన్ఎంలు లీలావతి, మంజుల, సుశీల, పీహెచ్సీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు...

## మహిళలకు గొప్ప వరం స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ పథకం

### -కురుగొండ పీఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దారా అంకయ్య

ప్రజాభూమి – ప్రతినిధి ఓజిలి

కేంద్ర ప్రభుత్వం ప్రధాని మోడీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రవేశపెట్టిన స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ పేరిట నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమాలను మహిళలు వినియోగించుకోవాలని టీడీపీ సీనియర్ నాయకులు, కురుగొండ పీఏసిఎస్ చైర్మన్ డాక్టర్ దారా అంకయ్య కోరారు. సోమవారం కురుగొండలో ప్రధాన మంత్రి మాతృ వందన యోజన కార్యక్రమంలో భాగంగా స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ పథకం మహిళలకు అవగాహన కల్పించి అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ.. స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ పథకంలో భాగంగా ఆరోగ్య కేంద్రాల్లో పెద్ద ఎత్తున ఆరోగ్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మహి ళలకు బీపీ, షుగర్ , స్క్రీనింగ్, నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తారని, యువతులకు, మహిళలకు అనీమియా పరీక్షలు నిర్వహించడంతో పాటు తగిన కౌన్సెలింగ్ అందిస్తారని పేర్కొన్నారు. క్షయ పరీక్షలతో పాటు గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ వ్యాధి స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించడమే కాకుండా ఈ శిబిరాల్లో గైనకాలజిస్టులు, నేత్ర వైద్యులు, చర్మ వైద్యులు, మానసిక వైద్యులు, డెంటల్ డాక్టర్లు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. మహిళలంతా ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ప్రధాన మంత్రి మాతృ వందన యోజనలో భాగంగా ఇప్పటి వరకు తల్లులకు కేంద్రం లబ్ధి చేకూర్చిందన్నారు. ఈ పథకం మహిళల ఆరోగ్యం కోసమని తెలిపారు. సంపూర్ణ ఆరోగ్యం దేశ సౌభాగ్యమని, ఇందు కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక కార్యక్రమాలు ప్రవేశపెట్టాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కురుగొండ సర్పంచ్ శ్రీలక్ష్మి, ఓజిలి మెడికల్ ఆఫీసర్ హిమజ, ఆయుర్వేద మెడికల్ ఆఫీసర్ శేఖర్, సిహెచ్ఓ సుబ్బారామయ్య, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీలు, చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు...





## మహిళల ఆరోగ్య రక్షణకు స్వస్థ్ నారి సశక్త్ పరివారి అభియాన్ పథకం

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా కోట మండలంలోని శ్యామసుందరపురం కాలనీ ప్రాథమిక పాఠశాల ఆవరణంలో సోమవారం మహిళల ఆరోగ్య రక్షణకు స్వస్థ్ నారి సశక్త్ పరివారి అభియాన్ పథకం కార్యక్రమము తిరుపతి జిల్లా మైనార్టీ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన టిడిపి నాయకులు నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, షేక్ జలీల్ అహ్మద్, ఎంపీటీసీలు దారా సురేష్, షేక్ శంషుద్దీన్, తిరుమలశెట్టి కోటేశ్వరావులకు వైద్య సిబ్బంది, అంగన్వాడీ సిబ్బంది శాలువాలతో సత్కరించి, మొక్కలను అందించి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో కోట సచివాలయం 3 పరిధిలోని మహిళలు, గర్భిణీలు, బాలింతలు పాల్గొని డాక్టర్ నాగరాజు పర్యవేక్షణలో వైద్య పరీక్షలు చేయించుకుని మందులు తీసుకున్నారు. అంగన్వాడి కార్యకర్తలు, వర్కర్లు, సూపర్వైజర్లు గర్భిణీలకు, బాలింతలకు అందించే పౌష్టిక ఆహారాన్ని తయారు చేసి స్టాల్ రూపంలో ప్రదర్శించారు. ఈ సందర్భంగా షేక్ జలీల్ అహ్మద్ మాట్లాడుతూ..సెప్టెంబర్ 17వ తేదీ నుండి అక్టోబర్ 2 వరకు ప్రతి గ్రామంలో నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని మహిళల ఆరోగ్య రక్షణకు స్వస్థ నారి సశక్త్ పరివారి అభియాన్ పథకం కార్యక్రమాన్ని ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో వైద్య శిబిరాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రతి కుటుంబంలో స్త్రీ ఆరోగ్యంగా ఉంటే ఆ కుటుంబం మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని ప్రతి కుటుంబం ఆరోగ్యంగా ఉంటే ఊరు మొత్తం ఆరోగ్యంగా ఉంటుందని ప్రతి ఒక్కరు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి మంచి పౌష్టి కాహారంతో పాటు తమ నిత్య జీవితంలో యోగాను కూడా భాగస్వామ్యం చేసుకోవాలని అన్నారు. ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఏఎన్ఎంలు, గర్భిణీలు, బాలింతలు తదితరులు పాల్గొన్నారు...



ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 11

మంగళవారం 23, సెప్టెంబర్ 2025

# పి హెచ్ సి వైద్యులు సమ్మెకు సన్నద్ధం

## ప్రధాన డిమాండ్ల పై జిల్లా కలెక్టర్ కి, జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారి కి వినతి

## ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియేషన్



ప్రజాభూమి ప్రతినిధి – తిరుపతి కలెక్టరేట్:

ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల (పి హెచ్ సి) ప్రభుత్వ వైద్యుల ప్రధాన డిమాండ్ల పై సమ్మెకు సన్నద్ధం అయ్యామని ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు సోమవారం జిల్లా కలెక్టర్, జిల్లా వైద్యఆరోగ్యశాఖాధికారికి సమ్మె పై అలానే డిమాం డిమాండ్ల పై వినతిపత్రం ఇవ్వటం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ప్రైమరీ హెల్త్ సెంటర్ డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు మాట్లాడుతూ ప్రధాన డిమాండ్లు ఇన్-సర్వీస్ కోటాను పునరుద్ధరించడం, టైమ్-బౌండ్ ప్రమోషన్లు అమలు చేయడం, గిరిజన ప్రాంతాల్లో పనిచేసే వారికి బేసిక్ పే 50% ట్రైబల్ అలవెన్స్ మంజూరు, నోషనల్ ఇన్‌క్రిమెంట్స్ మంజూరు, చంద్రన్న సంచార చికిత్స ప్రోగ్రామ్ కింద వైద్యులకు ?5000 అలవెన్స్ ఇవ్వాలన్నారు. అదనంగా, తక్షణమే పరిష్కరించాల్సిన సమస్యలు పి హెచ్ సి వైద్యులకు ఖచ్చితమైన పని గంటలు, స్థిరమైన వారాంతపు సెలవు ఇవ్వాలన్నారు. వైద్యుల జాబ్ చార్ట్ ఇవ్వాలన్నారు. విషపూరితమైన పని వాతావరణాలు తగ్గించేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనధికారిక వ్యక్తులు (ఉదా: నాన్ మెడికల్, శాఖకు సంబంధం లేనివారు) పి హెచ్ సి లను విచ్చలవిడిగా ఇన్స్పెక్ట్ చేయకుండా స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలన్నారు. తగినంత స్టాఫ్ నర్సులు లేకపోయినా పి హెచ్ సి లను మేము నడిపిస్తున్న కఠిన పరిస్థితులను ప్రభుత్వం గమనించాలన్నారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న డిమాండ్లు ఎన్నిసార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినా ఇంతవరకు పరిష్కారం కాలేదన్నారు. దీంతో మేము నిరసనకు దిగక తప్పని పరిస్థితి ఏర్పడిందన్నారు. ప్రజలందరూ మా నిరసన ప్రజలపై కాదు, ప్రభుత్వ నిర్లక్ష్యం పై మాత్రమే అని గమనించాలన్నారు. కరోనా వంటి అత్యవసర పరిస్థితుల్లో కూడా మేము ప్రజాసేవలో వెనుకడుగు వేయలేదన్నారు. అయినప్పటికీ, మా న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం మరుగునపరుస్తూనే ఉందన్నారు.అందువల్ల, ఇక మాకు మిగిలింది సమ్మె ద్వారానే మా గళం వినిపించడం. తక్షణమే చర్యలు తీసుకుని సమస్యలను పరిష్కరించకపోతే, గురువారం సమ్మె కార్యాచరణ ప్రకటించి నిరవధిక సమ్మెకు దిగుతామన్నారు. వైద్య సేవల్లో అంతరాయం కలగడంపై పూర్తి బాధ్యత ప్రభుత్వానిదే అన్నారు.

# ప్రతి అర్జీని గడువులోగా పరిష్కరించాలి

- రీ ఓపెన్ కి తావు లేకుండా ఆర్జీలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలి.
- పౌరులకు నాణ్యమైన పౌర సేవలు అందించాలి
- కార్యాలయాలలో ఈ ఆఫీస్ ద్వారా ఉత్తర ప్రత్యుత్తరాలు నిర్వహించాలి
- రైతుల సమస్యలను ముందుగా గుర్తించి పరిష్కరించాలి
- ఈ -పంట ఈ- కేవైసీ నమోదు నూరు శాతం పూర్తి చేయాలి
- ప్రగతి లక్ష్యసాధన కొరకు కృషి చేయాలి
- మామిడికాయ రైతులకు 157 కోట్ల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీ రూపంలో విడుదల చేయనున్నది : జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



ప్రజాభూమి ప్రతినిధి, చిత్తూరు

ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వచ్చే ప్రతి అర్జీని నిర్ణీత గడువులోగా రీ ఓపెన్ కి ఆస్కారం లేకుండా నాణ్యతతో పరిష్కారం చూపేలా సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ అధికారులను ఆదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు జిల్లా అధికారులతో ప్రత్యక్షంగా, ,మునిసిపల్ కమీషనర్లు,తాహసిల్దార్లు,మండల ఎంపీడీవోలతో, వ్యవసాయ, ఆర్టికల్చర్, సెరికల్చర్, మండల సర్వేయర్లు,తదితర అధికారులతో వర్చువల్ గా ప్రజా సమస్యల పరిష్కార వేదిక అర్జీలు పరిష్కారంపై,ఈ క్రాప్, స్వమిత్వ, ఈ ఆఫీస్ ఫైల్స్ ల పెండెన్సీ, ఈ పి టి సి మరియు ఇతర విషయాలపై మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, పలు అంశాలపై జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, జాయింట్ కలెక్టర్ జి విద్యాధరి మరియుడిఆర్ఓ మోహన్ కుమార్ తో కలిసి సమీక్ష నిర్వహించారు. ఈ సంధర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంకు అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. వచ్చిన అర్జీలను నాణ్యతతో గడువులోగా పరిష్కారం చూపాలని, ఎలాంటి అలసత్వం ఉండరాదని తెలిపారు. పరిష్కారం చూపలేని అర్జీదారునికి స్పష్టంగా ఎండార్స్మెంట్ చేసి తెలపాలని ఆదేశించారు. రీ ఓపెన్ కి తావు లేకుండా పరిష్కారం చూపాలని అన్నారు. అర్జీదారులు వారి సమస్యల పరిష్కారం కొరకు పీజీఆర్ఎస్ కు రావడం జరుగుతుందని సంబంధిత అధికారులు అర్జీ దారునితో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను సావధానంగా విని సంతృప్త స్థాయిలో పరిష్కారం చూపాలన్నారు. ప్రతివారం నిర్వహించే పిజిఆర్ఎస్ కార్యక్రమంలో సుమారు 200 నుంచి300 అర్జీలలో అందుతున్నాయి దాదాపు 30 శాతం వినతులు మండల స్థాయిలో పరిష్కారం అయ్యేవేనని, వీటి పరిష్కారానికి మండల స్థాయి అధికారులు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పోలీసు, సర్వే, ఆర్ డబ్ల్యూ ఎస్ శాఖలో వినతులు ఎక్కువ ఉన్నాయని, వీటితో పాటు అన్ని శాఖలలో బియాండ్ ఎస్ ఎల్ ఓ అర్జీల సంఖ్య తగ్గాలని, వీటికి వెంటనే అర్థవంతమైన పరిష్కారం చూపాలన్నారు. అర్జీల పరిష్కారం అనంతరం వినతులను ఆడిట్ చేయడం జరుగుతుందని తెలిపారు . జిల్లా స్థాయి అధికారులు తమ కింది స్థాయి అధికారులకు వినతులను పంపిన తరువాత అవి పరిష్కరింపబడ్డాయా లేదా అని తెలుసుకోవలసిన భాధ్యత ఉంటుందన్నారు. అవసరమైన అర్జీలకు ఎండార్స్మెంట్ వేయాలని, సమస్యల పరిష్కారానికి క్షేత్ర స్థాయిలో పరిశీలన జరగాలన్నారు.జి ఆర్ ఎ స్వయంగా ఎండార్స్మెంట్ చేసి ఇవ్వాలి. ప్రభుత్వం ఏర్పాటు నుండి 15.6.24 నుండి 21.9.25 తేదీ వరకు జిల్లాలో 63063 వినతల స్వీకరించడం జరిగిందని తెలిపారు. ప్రజల నుండి అందుకున్న పి జె ఎస్ కార్యక్రమంలో అర్జీలను ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా పరిశీలించి ఇదివరకే వరకు సూచించిన విధంగా సజావుగా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రతిరోజు ఉదయ సమయంలో వచ్చిన అర్జీలను పరిశీలించరా లేదా సమీక్షించుకోవాలని ఆదేశించారుజిల్లాలోని అన్ని శాఖలు హెచ్వోడీలు కచ్చితంగా ఉత్తర ప్రత్యుత్తల కొరకు కార్యాలయాలలో ఈ ఆఫీస్ ద్వారా ఫైల్ నిర్వహించాలని ఆదేశించారుప్రతికార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ ఫైల్ ఎన్ని పరిష్కరించాడు ఎన్ని ఫైల్ పెండింగ్ లో ఉన్నాయో, సీనియర్ అసిస్టెంట్ దగ్గర ఫైల్స్ ఎన్ని ఉన్నాయి, పెండింగ్ ఫైల్స్ ఎన్నిఉన్నాయిపరిశీలించుకోవాలని ఆదేశించారు, ఇంకా జిల్లాలో ప్రతి శాఖ జిల్లా అధికారులు మరియు మండల స్థాయి అధికారులు అన్ని ఫైల్స్ ను ఈ ఆఫీస్ ద్వారానే కలెక్టర్ కార్యాలయానికి ఉత్తర ప్రత్యుత్తరాలు నిర్వహించాలి

రైతు సమస్యలను ముందుగా గుర్తించి పరిష్కరించాలని అందుకు మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో రైతుల ఈ పంట నమోదు ప్రక్రియ 100% నిర్వహించాలని ఆదేశించారు, వ్యవసాయ, ఉద్యానవన శాఖ, సెరికల్చర్ అధికారులు, ప్రతిరోజు నిర్వహించే టూర్ డైరీ సంబంధిత జిల్లా అధికారులకు అందజేయాలని ఆదేశించారు, జిల్లాలో మామిడి పంట పండిన రైతులకు ప్రభుత్వం సబ్సిడీ రూపంలో 157 కోట్ల రూపాయలు జిల్లాకు అందజేయుచున్నదని తెలిపారు, పథకం గురించి మాట్లాడుతూ ఇది కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన పథకం.గ్రామాల్లోని అభివృద్ధి ప్రాంతాలు, ఇళ్ళు, స్థలాలపై హక్కులను స్పష్టంగా గుర్తించడం.గ్రామీణ ప్రాంత భూసర్వే చేసి ప్రావర్టీయుజమాన్య హక్కులను లీగల్ డాక్యుమెంట్ల రూపంలో ఇవ్వడం. జరుగుతుంది ఇందుకుగాను జిల్లాలో మండల సర్వేలు పై కార్యక్రమాలలో బాధ్యతగా పనిచేయాలని ఆదేశించారు దీని ద్వారా ప్రజలు తమ గ్రామ ప్రాపర్టీని అధికారిక రికార్డుల్లో నమోదు చేయించుకొని, తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని అధికారులు, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాను మన మంచి కోసం వాడుదాం

### -ఫేక్ వార్తలు పోస్ట్ చేస్తే కఠిన చర్యలు: సి ఐ మురళీనాయుడు



ప్రజాభూమి ప్రతినిధి – సత్యవేడు:

సోషల్ మీడియాను మన మంచి కోసం వాడుదాం అని సత్యవేడు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళీ నాయుడు ప్రజలను కోరారు. సోమవారం సి ఐ మురళీనాయుడు ఒక ముఖ్యమైన ప్రకటనలో వివరాలు తెలుపుతూ తిరుపతి జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఎల్ సుబ్బరాయుడు ఆదేశాల మేరకు ప్రతి ఒక్కరు సమాజానికి మేలు చేసేటట్టువంటివి, సరైన సమాచారం తెలిపే పోస్ట్ లను సోషల్ మీడియా పోస్ట్ చేయాలన్నారు. నిజం కాని వార్తలు పోస్ట్ చేయవద్దు, షేర్ చేయడానికి ముందు నిజమో కాదో చెక్ చేయాలి, తప్పుడు సమాచారం వల్ల సమాజంలో గందరగోళం వస్తుంది, నకిలీ వార్తలు చట్టపరమైన సమస్యలు దారితీస్తాయి, నిజమైన ధ్రువీకరించిన సమాచారం మాత్రమే షేర్ చేయాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం అండతో అబద్దానికి అందమైన ముసుగు తొడిగి సామాజిక మద్యమాల్లో వైరల్ చేస్తున్న తప్పుడు సమాచారం పై దాని దృష్టి సారించి పోలీస్ శాఖ ఇకపై మరింత కఠిన చర్యలు తీసుకోనుందన్నారు. వాస్తవానికి సామాజిక మద్యమాల్లో ఏఐ వచ్చాక దుష్ప్రచారం ప్రమాదకర స్థాయికి చేరుకుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని అడ్డం పెట్టుకొని ఎవరికి వారు తామ వాదాన్ని ప్రచారంలోకి తెచ్చుకుంటున్నారన్నారు. కొందరైతే అసభ్య పదాలను మాట్లాడుతున్నారన్నారు. ప్రజలకు సరైన అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.

# శ్రీవారి బ్రహ్మోత్సవాల దర్భ చాప, తాడు ఊరేగింపు





ప్రజాభూమిప్రతినిధి – తిరుమల

శ్రీవారి సాలకట్ల బ్రహ్మోత్సవాలలో ధ్వజారోహణానికి ఉపయోగించే దర్భ చాప, తాడును టిటిడి అటవీ విభాగం కార్యాలయం నుండి సోమవారం డిఎఫ్వో ఫణి కుమార్ నాయుడు, సిబ్బంది ఊరేగింపుగా శ్రీవారి ఆలయానికి తీసుకొచ్చారు. అనంతరం శ్రీవారి ఆలయం రంగనాయకుల మండపంలోని శేషవాహనంపై దర్భతో తయారుచేసిన చాప, తాడును ఉంచారు. ఈ నెల 24వ తేదీన సాయంత్రం 5.43 నుండి 6.15 గంటల వరకు మీనలగ్నంలో నిర్వహించే ధ్వజారోహణంలో వీటిని ఉపయోగిస్తారు.

### ధ్వజారోహణానికి దర్భ చాప, తాడు కీలకం

బ్రహ్మోత్సవాల ఆరంభానికి సూచికగా ధ్వజారోహణం నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ధ్వజస్తంభంపైకి గరుడ పతాకం ఎగురవేసి ముక్కోటి దేవతలను బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తారు. రుత్వికులు వేద మంత్రాలతో దర్భ చాపను ధ్వజస్తంభంచుట్టూ చుడతారు. దర్భతో పేనిన తాడును ధ్వజస్తంభంపై వరకుచుడతారు. వీటి తయారీ కోసంటిటిడి అటవీ శాఖ 10 రోజుల ముందునుంచే కసరత్తు చేస్తుంది. దర్భలో శివ దర్భ, విష్ణు దర్భ అనే రెండు రకాలుఉండగా, తిరుమలలో విష్ణు దర్భను ఉపయోగిస్తారు. ఇందుకోసం ఏర్పేడు మండలం చెల్లూరు గ్రామంలో విష్ణుదర్భను టిటిడి అటవీ సిబ్బంది సేకరించారు. దీన్ని తిరుమలకు తెచ్చి తక్కువ ఎండలో వారం రోజులు ఎండబెట్టి బాగా శుభ్రపరచి, చాప, తాడు తయారు చేశారు. 22 అడుగుల పొడవు, ఏడున్నర అడుగుల వెడల్పుతో 60 కిలోల బరువైన దర్భ చాప, 255 మీటర్ల పొడవైన 106 కిలోల తాడు సిద్ధం చేశారు.

# శ్రీకాళహస్తీశ్వరాలయంలో దసరా ఉత్సవాల ప్రారంభం




ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

శ్రీకాళహస్తి పట్టణంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో సోమవారం దసరా ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తొలిరోజు శ్రీ జ్ఞాన ప్రసూనాంబ అమ్మవారిని ఆలయ ఆవరణంలో బొమ్మల కొలువులో ప్రతిష్టించి, శైలపుత్రి దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణం భక్తుల నినాదాలతో మార్మోగింది. కార్యక్రమంలో దేవస్థానం ప్రధాన అర్చకులు కరుణా గురుకుల్ పూజా కార్యక్రమాలు నిర్వహించగా, ఆలయ ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, సూపరింటెండెంట్ నాగభూషణం, టెంపుల్ ఇన్స్పెక్టర్ వెంకటస్వామి, దేవస్థానం సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.


# జనసేన పర్యటనలో ఎస్టీ కాలనీలో ఇళ్ల సమస్యల పరిష్కారం



ప్రజాభూమి ప్రతినిధి – తొట్టంబేడు :

మండలంలోని పొయ్య పంచాయతీ ఎస్టీ కాలనీలో జనసేన పర్యటన సందర్భంగా చాలామందికి ఇల్లు లేకపోవడం, కొంతమంది కుటుంబాలకు ఇంటికే విద్యుత్ సౌకర్యం లేకపోవడం వల్ల సంవత్సరాలుగా చీకట్లోనే జీవనం సాగిస్తున్నామని విన్నవించారు. ఈ విషయాన్ని గమనించిన వెంటనే మూడు కుటుంబాలకు విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేశారు. అలాగే కాలనీలో ఇళ్ల సమస్యను గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ దృష్టికి, స్థానిక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి త్వరలోనే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పేట చంద్రశేఖర్, పేట చిరంజీవి, మనీ, గంధం శీను, పసల సురేష్, భాను ప్రకాష్, మహేష్, వెంకటేష్, గోపి, గురునాథం పాల్గొన్నారు.

# వైభవంగా ఆంజనేయ స్వామి జెండా మహోత్సవం



ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు రూరల్

తిరుపతి జిల్లా గూడూరు పట్టణంలో శ్రీ ఆంజనేయ స్వామి జెండా మహోత్సవం అత్యంత ఘనంగా భక్తి శ్రద్ధల మధ్య జరిగింది. పట్టణమంతా విద్యుత్ దీపాల కాంతులతో మెరిసి, కనుల పండువగా మారింది. ఆంజనేయ స్వామి జెండాను ట్రాక్టర్ పై ప్రత్యేక అలంకరణలతో శోభాయాత్రగా తీసుకువెళ్లగా భక్తిశ్రద్ధలతో భక్తులు విరివిగా పాల్గొన్నారు. జై హనుమాన్ నినాదాలతో గూడూరంతా మార్మోగింది. శోభాయాత్రలో భజన బృందాలు, మంగళ వాయిద్యాలు, హనుమాన్ సాహసాలను ప్రతిబింబించే చిత్రరథాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. మహోత్సవం సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక పూజలు, హోమాలు, సత్సంగాలు నిర్వహించగా భక్తులు స్వామి దివ్య దర్శనం పొందేందుకు తరలివచ్చారు. రెండు రోజుల పాటు పట్టణం పండుగ వాతావరణంలో మునిగిపోయి భక్తులకు ఆధ్యాత్మిక ఆనందాన్ని అందించింది. ఆలయ నిర్వాహకులు భక్తుల సహకారంతో మహోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించగా స్థానికులు ఈ వేడుకలను పండుగలా చేసుకున్నారు. అన్ని వయసుల వారు పాల్గొని భక్తి, భక్తి శ్రద్ధలతో గూడూరును ఆధ్యాత్మిక క్షేత్రంలా మార్చారు. ఈ వేడుకలు గూడూరు ప్రజల ఆధ్యాత్మిక ఐక్యతకు ప్రతీకగా నిలిచాయి...

# స్వచ్ఛ భారత్ ...మోడీ కల సాధనలో కోలా ఆనంద్ ముందడుగు



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :

దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా సేవా పక్షోత్సవాల్లో భాగంగా శ్రీకాళహస్తి పట్టణం తెలుగు గంగ కాలనీ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో స్వచ్ఛ భారత్ కార్యక్రమం నిర్వహించారు. రాష్ట్ర బీజేపీ ఉపాధ్యక్షులు కోలా ఆనంద్ నేతృత్వంలో కూటమి నాయకులు, పాఠశాల సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది కలిసి పాఠశాల పరిసరాలను శుభ్రపరిచారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఉమేష్ యాదవ్, మిన్నల్ రవి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కంద్రిగ ఉమ, జిల్లా ఉపాధ్యక్షులు మేళాగారం సుబ్రహ్మణ్యం రెడ్డి, జిల్లా ప్రతినిధి కొండేటి గోపాల్, పట్టణ అధ్యక్షులు రాఘవ కుప్పం హరీష్ రెడ్డి, సీనియర్లు గరికపాటి రమేష్ బాబు, కోనేటి అయ్యప్ప, నాగలాపురం గోవర్ధన్, యువ మోర్చా నాయకులు సజ్జా హరీష్, తానికొండ్ల భరత్ నాయుడు, చందు రాయల్, యతీష్, రవి రాయల్, తులసీరామ్, గిరిదర్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# ఓటు చోర్ గద్దీ చోడ్ కార్యక్రమం...

### - సూళ్లూరుపేటలో కాంగ్రెస్ పోరాట పిలుపు

ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ :



లోక్‌సభ ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ పిలుపు మేరకు, పీసీసీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల ప్రకారం సూళ్లూరుపేట నియోజకవర్గంలో ఓటు చోర్ గద్దీ చోడ్ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబు అధ్యక్షత వహించగా, సమన్వయకర్త వెంకటాచలపతి ఆధ్వర్యం వహించారు. ఈ సందర్భంగా బాలగురవం బాబు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడికి లభించాల్సిన ఓటు హక్కును కూడా నేడు సామాన్యుడు వినియోగించుకోలేని స్థితి వచ్చిందని తీవ్ర విమర్శలు గుప్పించారు. రాజ్యాంగాన్ని తుంగలో తొక్కుతున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వానికి గట్టి బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ విజయం సాధించే దాకా ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషి చేయాలని ఆయన ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి, గూడూరు సమన్వయకర్త భాస్కర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కలిందర్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు బాలరాజు, ఎస్సీ సెల్ అధ్యక్షులు బాబు, జిల్లా ఉపాధ్యక్షులు దేవదానం, వేల్ రెడ్డి, శబరి రాజన్, అధికార ప్రతినిధి శ్రీను గౌడ్, తడ మండల అధ్యక్షులు భాస్కర్ రెడ్డి, శ్రీకాళహస్తి మండల అధ్యక్షులు సురేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

## తూర్పుగోదావరి 12

మంగళవారం , 23 సెప్టెంబర్, 2025


## హసన్ బాధ లో సర్పంచ్ సతీష్ రావు ఆధ్వర్యంలో స్వస్థ్ నారీ సశక్త్ పరివార్

### గ్రామంలో అవగాహన అనంతరం ర్యాలీ



ప్రజాభూమి, రామచంద్రపురం

రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో ప్రధాని మోదీ జన్మదినాన్నీ పురస్కరించుకొని సేవా పక్షోత్సవాలలో భాగంగా గ్రామ ఆయుస్మాన్ ఆరోగ్య మందిర్ వద్ద నిర్వహించనున్న స్వస్థ నారీ సశక్త్ పరివార్ అభియాన్ ఆరోగ్య శిబిరంలో ప్రతీ ఒక్కరూ ముఖ్యంగా మహిళలు పాల్గొనాలని అవగాహన కల్పిస్తూ ఆటో కేన్వాసింగ్ చేస్తూ ర్యాలీ నిర్వహించారు.సోమవవారం ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ జరుగు వైద్య శిబిరంలో బీపీ షుగర్,వంటి రక్త పరీక్షలతో పాటు,నోటి కేన్సర్,రొమ్ము, గర్భాశయ కేన్సర్ పరీక్షలు, వయోవృద్ధులు కౌమాల బాలికలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు ఇవ్వబడునవి కావున ప్రతీ ఒక్కరూ ఈ సదావకాశాన్ని ప్రతీ ఒక్కరూ వినియోగించుకోవాలని సర్పంచ్ గ్రామస్థులను కోరారు.అనంతరం మొక్కలను నాటారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ఆకేటి శ్రీ కృష్ణ, ఆరోగ్య సిబ్బంది, మహిళలు,గ్రామస్థులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన బిజెపి శ్రేణులు

ప్రజాభూమి,రామచంద్రపురం



ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పుట్టినరోజు పురస్కరించుకుని చేపట్టిన సేవా పక్వాడ కార్యక్రమంలో భాగంగా రామచంద్రపురం శివాలయం ఎదురుగా ఉన్న మునిసిపల్ పార్క్ లో (మా కా నామ్ పే ఏక్ పేడ్) బిజెపి శ్రేణులు మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు.ఈ కార్యక్రమానికి పట్టణ అధ్యక్షులు దునే శ్రీనివాసు ఆద్వర్యంలో నిర్వహించగా పట్టణ పూర్వ అధ్యక్షులు కేశవ రాఘువేంద్రరావు, రాష్ట్ర యువమోర్చా కార్యవర్గ సభ్యులు గానాల కళ్యాణ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కొట్టువాడ హరిబాబు,రాష్ట్ర స్వచ్ఛ్ భారత్ కన్వీనర్ సలాది సతీష్ నాయిడు, పట్టణ ఉపాధ్యక్షులు కులపాకుల వెంకటరమణ,కుప్పెల సూర్యనారాయణ, టౌన్ జనరల్ సెక్రటరీ మాధవభట్ల కృష్ణమూర్తి, బిజెపి శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.
సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 22 వేల మంది విద్యార్థులకు ఉచిత శిక్షణ ప్రోగ్రామ్స్ వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ మరియు నాందీ ఫౌండేషన్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. సోమవారం యూనివర్సిటీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో విసి ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య కె.వి స్వామి, నాందీ ఫౌండేషన్ రీజనల్ మేనేజర్ శ్రీలక్ష్మి ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేసి పత్రాలు మార్చుకున్నారు. దీనికి సంబంధించిన వివరాలు వీసీ తెలియజేస్తూ నాంది ఫౌండేషన్ మహీంద్రా ప్రైడ్ క్లాస్‌రూమ్ (ఎంపీసీ ) తరఫున భారతదేశంలోని అతిపెద్ద, వేగంగా ఎదుగుతున్న సామాజిక రంగ సంస్థల్లో ఒకటి అని తెలిపారు. ఇది పబ్లిక్ చారిటబుల్ ట్రస్ట్ స్థాపించబడి, ప్రస్తుతం 22 రాష్ట్రాలలో తన కార్యకలాపాలను మిలియన్ల సంఖ్యలో వెనుకబడిన వర్గాల జీవితాలను ప్రభావితం చేసిందన్నారు. 250 మందికి పైగా పూర్తి-కాల నిపుణులు, 6,000ం ఫ్రంట్‌లైన్ డెవలప్మెంట్ వర్కర్లు, మరియు స్థానికంగా శిక్షణ పొందిన బృందాల సహకారంతో యువత నైపుణ్యాభివృద్ధి, సుస్థిర వ్యవసాయం, బాలిక విద్య వంటి రంగాల్లో విస్తృతంగా పనిచేస్తుందని చెప్పారు. ఇది 36 గంటల నుండి 120 గంటల వరకు ఉండే శిక్షణా కార్యక్రమాల ద్వారా వెనుకబడిన వర్గాల యువతను ప్రధాన స్రవంతిలోకి తీసుకురావడాన్ని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దీనిలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తొలిసారిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో నాందీ ఫౌండేషన్ ఎంవోయూ కుదుర్చుకోవడం ఆనందంగా ఉందన్నారు. మహీంద్రా ప్రైడ్ క్లాస్‌రూమ్ (ఎంపీసీ ) అనేది మహీంద్రా అండ్ మహీంద్రా గ్రూప్ సి ఎస్ ఆర్ కార్యక్రమం కింద నాందీ ఫౌండేషన్ చేపట్టిన ప్రతిష్టాత్మక నైపుణ్యాభివృద్ధి ప్రాజెక్ట్ అని అన్నారు. ఈ ఎంవోయూ ద్వారా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం రాజమహేంద్రవరం, కాకినాడ, తాడేపల్లిగూడెం క్యాంపస్ లతో పాటు ఉమ్మడి గోదావరి జిల్లాల్లోని అనుబంధ కళాశాలల్లో విద్యార్థులకు ప్రయోజనం చేరుతుందన్నారు. విశ్వవిద్యాలయం, అనుబంధ కళాశాల్లోని సుమారు 22 వేల మంది విద్యార్థులకు ఉద్యోగావకాశాలకు అవసరమైన నైపుణ్య శిక్షణను ఉచితంగా అందిస్తారని తెలియజేశారు. కళాశాలలోని విద్యార్థులకు ఉచిత ఉపాధి డొమైన్ నైపుణ్య శిక్షణ కార్యక్రమం నిర్వహించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నారని చెప్పారు. సెల్ఫ్ అవేర్నెస్, మనీ మేనేజ్మెంట్, ప్రొఫెషనల్ కమ్యూనికేషన్, రెజ్యూమ్ ప్రిపరేషన్, గ్రూప్ డిస్కషన్, జాబ్ ఆపర్చునిటీస్, ఎఫెక్ట్ కమ్యూనికేషన్, పర్సనల్ గ్రోత్, ఇంటర్వ్యూ స్కిల్స్, పబ్లిక్ స్పీకింగ్ వంటి భవిష్యత్-ఆధారిత శిక్షణ అందిస్తారని చెప్పారు. విశ్వవిద్యాలయంతో పాటు అనుబంధ కళాశాలల్లోని విద్యార్థులందరికీ ఈ ఎంఓయూ ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందన్నారు. నాందీ ఫౌండేషన్ రీజనల్ మేనేజర్ శ్రీలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలోని విశ్వవిద్యాలయాల్లో తొలిసారిగా ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంతో ఎంవోయూ కుదుర్చుకోవాడం ఆనందంగా ఉందన్నారు. దీనిని విద్యార్థులంతా సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. విద్యార్థులకు ప్రయోజనకరంగా నాందీ ఫౌండేషన్ కు చక్కని అవకాశం కల్పించిన వీసీ ఆచార్య ఎస్ ప్రసన్నశ్రీ కి కృతజ్ఞతలు తెలిపారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.వి.స్వామి ఎంవోయూ ఫలితాలను విద్యార్థులు అందుకొని శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్, స్కిల్ డెవలప్మెంట్ కోఆర్డినేటర్ ఆచార్య బి. జగన్మోహనరెడ్డి, విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## సిఎం ఉపసిఎంల దృష్టికి గొల్లపాలెం- కుయ్యేరు రహదారి దుస్థితి

### పవన్ కళ్యాణ్ నికలిసిన మాజీమంత్రి చిక్కాల:21సంవత్సరాల నాటి రహదారే నేటికీ శరణ్యం



ప్రజాభూమి,కాజులూరు.

మండల కేంద్రమైన కాజులూరుకి ప్రధాన రహదారి అయిన గొల్లపాలెం - కుయ్యేరు రహదారి దుస్థితిని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల దృష్టికి మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు తీసుకువెళ్లారు. ఈ మేరకు సోమవారం ఆయన అమరావతిలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ని కలిసి స్వయంగా కలిసినట్లు మాజీ మంత్రి చిక్కాల ఆంధ్రప్రభ తెలియజేశారు. ఈ రహదారిపై గత నాలుగు సంవత్సరాలుగా జరుగుతున్న ఇక్కడ పరిణామాలపై ముచ్చటించారు.ఈ విషయంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ఒక వినతిపత్రాన్ని సైతం పంపించడం జరిగింది.అలాగే అదే వినతిపత్రాన్ని పవన్ కళ్యాణ్ కు చిక్కాల అందజేశారు. న్యూ డెవలప్‌మెంట్ బ్యాంక్ కింద మంజూరు చేసిన ఆర్ అండ్ బి గొల్లపాలెం-కుయ్యేరు రోడ్డును వెంటనే పూర్తి చేయాలని ఆభ్యర్థనలో పేర్కొన్నారు.దాదాపు నాలుగు సంవత్సరాలుగా ఈరహదారికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న సమస్యను చిక్కాల వినయంగా మీ దృష్టికి తీసుకువస్తున్నానని పేర్కొన్నారు.దురదృష్టవశాత్తు, ఈరహదారి నిర్మాణంపై పదే పదే హామీ ఇచ్చిన తర్వాత కూడా, పని ఇంకా పూర్తి కాలేదని రహదారి పూర్తిగా దెబ్బతిని ఉపయోగించలేని స్థితిలో ఉందని పేర్కొన్నారు. ఈ రోడ్డు అనేక గ్రామాలను కలుపుతూ, మండల ప్రధాన కార్యాలయ రహదారిగా పనిచేస్తున్నందున ఇది కీలకమైన జీవనాడి కావడంతో కానీ ప్రస్తుతం పరిస్థితి భయంకరంగా అసురక్షితంగా ఉందని, పాఠశాలకు వెళ్లే పిల్లలు, రైతులు, రోగులు , రోజువారీ ప్రయాణికులు సహా ప్రజలు నిత్యం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు .నిత్యావసర వస్తువుల రవాణా కూడా తీవ్రంగా ప్రభావితమైందని.చాలా కాలంగా నిర్లక్ష్యంగా వ్యవహరించడంతో రోడ్డు నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఇక్కడ ప్రజలు ధర్నాలు , వంటావార్పు వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్న పరిస్థితిని,ఈఅశాంతి ఈ ప్రాంత ప్రజలు ఎదుర్కొంటున్న బాధల తీవ్రతను ప్రతిబింబిస్తుందని చిక్కాల పేర్కొన్నారు.

21 సంవత్సరం క్రితం వేసిన రహదారే నేటికీ దర్శనం.

మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు హయాంలో గత 21 సంవత్సరాల క్రితం వేసిన రహదారిపై నేటికీ సరైన నిర్మాణం జరగకపోవడంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు నరకయా పడుతూ ప్రజలు ప్రయాణాలు కొనసాగిస్తున్నారు.ఈ రాదారికి అక్కడక్కడ మరమ్మత్తులు చేశారే తప్ప ఏకధాటిగా నాటి నుండి నేటివరకు రహదారి నిర్మాణం చేసిన దాఖలు లేకపోవడంతో ప్రజలు విసుగెత్తిపోతు

## ఘనంగా ఏపీ ఇంటర్ డిస్టిక్ మోడరన్ పెంటథలాన్ బయాథలాన్ ఛాంపియన్షిప్ పోటీలు

ప్రజాభూమి,రామచంద్రపురం




కాకినాడ డిస్ట్రిక్ట్ స్పోర్ట్స్ గ్రౌండ్ నందు ఏపీ ఇంటర్ డిస్టిక్ మోడరన్ పెంటాథలాన్ బయాథలాన్ ఛాంపియన్ షిప్ అట్టహాసంగా ప్రారంభమయ్యాయి .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా మోడరన్ పెంటాథలాన్ రాష్ట్ర చైర్మన్ డా. చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిధిగా డి.ఎస్.డి.ఓ శ్రీనివాస్ కుమార్ పాల్గొని క్రీడలను జండా ఊపి ప్రారంభించారు ఈ ఛాంపియన్ షిప్ లో ఉమ్మడి 13 జిల్లాల నుండి సుమారు 300 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. స్టేట్ కార్యదర్శి కె.కృష్ణ ప్లేయర్స్ ను సెలెక్ట్ చేయడం జరిగింది. సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ మదరం పెంటతలన్ అనేది ఒలింపిక్ గేమ్ అని ఈ క్రీడ ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుందని దీనిని స్టేట్ గవర్నమెంట్ కూడా గుర్తించి సాప్ లో భాగస్వామ్యం చేయడం జరిగిందని అన్నారు ఈ క్రీడలలో పాల్గొనే ప్లేయర్స్ చాలా దృఢంగా తయారవుతారని ఇక్కడ జరిగే ఈవెంట్లో మెడల్స్ సాధించినవారు త్వరలో ఇండోర్లో జరిగే జాతీయ స్థాయి పోటీలలో పాల్గొంటారని, అలాగే జాతీయస్థాయిలో మెడల్స్ పొందిన ప్లేయర్స్ డిసెంబర్ నెలలో సౌత్ ఆఫ్రికాలో జరిగే అంతర్జాతీయ క్రీడాలో పాల్గొంటారని అన్నారు. డి.ఎస్.డి.ఓ శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఈ గేమ్ ఈ గ్రౌండ్ లో నిర్వహిస్తున్నారని ఈ అవకాశాన్ని ప్రతిఒక్క ప్లేయర్ ఉపయోగించుకుని జాతీయ అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు సాధించాలని డా. చప్పిడి వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏంతో చక్కగా ఈ గేమ్ నిర్వహిస్తున్నారని అన్నారు. గౌరవ అధ్యక్షులు ఆర్ హరిబాబు మాట్లాడుతూ గ్రామీణ స్థాయిలో ప్రతిఒక్కరికి ఈ క్రీడ చాలా ఉపయోగపడుతుందని అలాగే ఈ క్రీడాలో చాలా సులభంగా జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనే అవకాశం ఉందని ఈ అవకాశాన్ని గ్రామీణ యువతి యువకులు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బి.ఎస్.ఎస్ కుమారి, జిల్లా కోచ్ కట్టా జగన్ మోహన్ కిషోర్, అలయన్స్ సౌత్ మల్టీపుల్ ట్రెజరర్ వనుం శ్రీనివాస్, ఏ.వి.వి సత్యనారాయణ డిస్ట్రిక్ట్ ఆడిట్ ఆఫీస్,జి. శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ ఎంప్లాయిమెంట్ ఆఫీస్, వి. మాచరరావు డిస్ట్రిక్ట్ పి.ఇ. టి అసోసియేషన్ సెక్రటరీ, కె. శ్రీనివాసరావు డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ సెక్రటరీ, బి. ఎన్. వి. ఎస్. ఎస్ ప్రసాద్, వనుం ఉపేంద్రనాథ్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## స్వస్థ్ నారి శసక్తి పరివర్లో మోడీ సుపరిపాలనపై అవగాహన

### హసన్ బాధలో ఆరోగ్య శిబిరం ప్రారంభం.బిజెపి శ్రేణులు సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ.

ప్రజాభూమి,రామచంద్రపురం .





రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సేవా పక్షోత్సవాలలో భాగంగా మండల బిజెపి సేవా పక్వాడ కన్వీనర్,సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో స్వస్థ నారీ సశక్త్ పరి వార్ అభియాన్ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు.బిజెపి సీనియర్ నాయకులు అనకాపల్లి బిజెపి ఇంచార్జి కర్రి చిట్టిబాబు, డా బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శి సలాది వీరబాబు,మండల బిజెపి అధ్యక్షుడు ఆకేటి శ్రీకృష్ణ, జిల్లా బిజెపి కార్యవర్గ సభ్యులు వాడ్రేవు వెంకటరావు,మండల బిజెపి సేవా పక్వాడ కో కన్వీనర్ తోలేటి సూర్యలతో కలిసి సర్పంచ్ ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించి సిబ్బందితో కలిసి ప్రతిజ్ఞ చేశారు.ప్రధాని మోదీ తలపెట్టిన ఈ వైద్య పరీక్షల ముఖ్యోదేశం గురించి బిజెపి నాయకులు వివరిస్తూ మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన అభివృద్ధి గురించి గ్రామస్థులకు తెలియజేశారు.మండల పి.ఎచ్.సి.అధికారి డాక్టర్ సందీప్ నాయుడు ఆధ్వర్యంలో గ్రాస్థులకు బీపీ షుగర్ వంటి రక్త పరీక్షలతో పాటు క్షయ, నోటి కేన్సర్, రొమ్ము గర్భాశయ కేన్సర్ పరీక్షలు నిర్వహించారు. కౌమాల బాలికలకు వయో వృద్ధులకు వైద్య పరీక్షలు నిర్వహించారు.అంగన్వాడీ టీచర్స్ పోషకాహార స్టాల్ ఏర్పాటు చేసారు.ఈ శిబిరంలో 185 మందికి పరీక్షలు నిర్వహించి వైద్య సేవలు అందించినట్లు డాక్టర్ సందీప్ నాయుడు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశిష్ట సేవలు అందించిన ఆరోగ్య సిబ్బందిని సర్పంచ్ సత్కరించారు. అనంతరం బిజెపి నాయకులు మొక్కలు నాటి నేటి నుండి తగ్గిన జీఎస్టీ అమలోలులోకి వచ్చిన సందర్భంగా ప్రధాని మోడీకి, దేశ ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ కు పాలాభిషేకం చేసారు..

## ర్యాలి జగన్మోహని కేశవ స్వామి ఆలయ చైర్మన్‌గా మెర్ల నాగేశ్వరావు

### చైర్మన్ హెూదాలో తొలిసారి ఆలయ దర్శనం

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి



ఆత్రేయపురం ర్యాలి గ్రామంలో స్వయంబు వెలసిన ప్రఖ్యాత శ్రీ జగన్మోహిని కేశవస్వామి ఆలయ నూతన పాలకమండలి చైర్మన్‌గా నియమితులైన మెర్ల నాగేశ్వరరావు సోమవారం ఉదయం ఆలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చక బృందం ఆయనకు సాదర ఆహ్వానం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి చైర్మన్ దంపతులకు తీర్థప్రసాదం అందజేశారు.పూజా కార్యక్రమాల అనంతరం చైర్మన్ నాగేశ్వరరావు మాట్లాడుతూ, జగన్మోహిని కేశవస్వామి ఆలయం ఎంతో మంది భక్తుల విశ్వాసానికి ప్రతీక. ఆలయ ప్రాంగణంలో తక్షణం చేపట్టబోయే పనుల్లో శుభ్రత, భక్తుల కోసం తాగునీటి సదుపాయం, హుండీ లెక్కల పారదర్శకత, సాంస్కృతిక కార్యక్రమాలకు ప్రోత్సాహం వంటి అంశాలను ప్రాధాన్యంగా అమలు చేస్తామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు, అర్చకులు, గ్రామస్తులు, పెద్దలు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, సిబ్బంది, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## ఆదిరెడ్డి ఈవెంట్స్‌కు టైమ్స్ బిజినెస్ అవార్డు

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి



రావులపాలెం - అంబేద్కర్ కోనసీమ జిల్లా రావులపాలెం గ్రామానికి చెందిన ఆదిరెడ్డి ఈవెంట్స్ అండ్ ఫెసిలిటేటర్స్ సంస్థ విశిష్ట గౌరవాన్ని దక్కించుకుంది. ప్రతిష్టాత్మక టైమ్స్ బిజినెస్ అవార్డ్స్ కార్యక్రమంలో ఈవెంట్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో 'యంగ్ అచీవర్' పురస్కారాన్ని ఈ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ జి. అనిల్ రెడ్డి అందుకున్నారు. ఎస్.ఎల్.వి గ్రూప్, టైమ్స్ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవాడ ఎ ప్లస్ కన్వెన్షన్ లో నిర్వహించిన ఈ వేడుకలో వివిధ రంగాల్లో కృషి చేసిన యువ పారిశ్రామిక వేత్తలకు అవార్డులు ప్రదానం చేశారు. ఇందులో భాగంగా కార్పొరేట్ ఈవెంట్స్, వివాహాలు, సామాజిక కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహిస్తూ, సృజనాత్మక ఆలోచనలతో వినూత్న ఈవెంట్ మేనేజ్‌మెంట్‌కు మార్గదర్శకులుగా నిలుస్తున్న అనిల్ రెడ్డికి ఈ పురస్కారం అందజేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ప్రముఖ సినీ నటి రాశీఖన్నా చేతుల మీదుగా అనిల్ రెడ్డికి ఈ అవార్డును అందజేసారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తదితర ప్రముఖులు హాజరయ్యారు.

## ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) కి శుభాకాంక్షలు తెలిపిన బుల్లియరేవు టీడీపీనాయకులు



ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

ఆత్రేయపురం - కోనసీమ తిరుమల గా ప్రసిద్ధి గాంచిన వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం పాలక మండలి చైర్మన్ గా ఆత్రేయపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ మండల మాజీ అధ్యక్షుడు ముదునూరి వెంకటరాజు (గబ్బర్ సింగ్) నియమితులైన సందర్భంగా, ర్యాలి గ్రామచివారు బుల్లియరేవు తెలుగుదేశం పార్టీ నాయకులు సెట్టిబలిజ నాయకులు కుడిపూడి ఏడుకొండలు ఆధ్వర్యంలో ఆత్రేయపురం గ్రామంలో వెంకటరాజును కలిసి దుస్సాలువ కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యాక్రమంలో కె.ఏడుకొండలు, సిహెచ్ రామస్వామి, డి.సుబ్బారావు, డి.వెంకటేశ్వరరావు, కె.దుర్గాప్రసాద్, వి.ప్రకాష్, సిహెచ్. వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ప్రారంభమైన శరన్నవరాత్రి ఉత్సవాలు

ప్రజాభూమి, కాజులూరు.





రామచంద్రపురం నియోజకవర్గంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి . సోమవారం వేకువ జామున నుండి శ్రీ కనకదుర్గ అమ్మవారి ఆలయాల వద్ద శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి ఈరోజు అమ్మవారు శ్రీ బాల త్రిపురసుందరి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా చోట్ల అమ్మవారి ఆలయల వద్ద అధిక సంఖ్యలో మహిళలు అమ్మవారి ఆలయానికి చేరుకుని అమ్మవారిని దర్శించుకున్నారు. శరన్నవరాత్రి పురస్కరించుకుని ప్రత్యేకంగా భవాని మాలలు ధరించి అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఉత్సవ విగ్రహానికి పాలతతో అభిషేకాలు చేశారు. అమ్మవారి దర్శనం చేసుకొని అమ్మవారి ఆశీస్సులు తమకు కలుగజేయాలని కోరుకున్నారు.రామచంద్రపురం పట్టణం శివాలయం పార్కు వద్ద, కనకదుర్గమ్మ అమ్మవారు శరన్నవ రాత్రుల్లో తొలి రోజు బాలా త్రిపుర సుందరి దేవి అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు. కాజులూరు మండలం కోలంకలో శ్రీ బాలాత్రిపురసుందరిదేవి అలంకారంలో దుర్గ అమ్మవారు భక్తులకు దర్శనం ఇచ్చారు.

## ఆదిత్య లో ఘనంగా ప్రారంభమైన దసరా ఉత్సవాలు

ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి మండలం సూరంపాలెం ఆదిత్య యూనివర్సిటీ: 22-09-2025. ఉదయం 7 గం 58 నిమిషాలకు కలశ స్థాపన తో నవరాత్రి ఉత్సవాలు ఘనంగా ప్రారంభం అయ్యాయి. పూజా కార్యక్రమంలో ఆదిత్య అధినేతలు శ్రీమతి లక్ష్మీ రాజ్యం శ్రీ శేషారెడ్డి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ ఉత్సవాలు సందర్భంగా ది.29-09-2025 మూలా నక్షత్రం , అమ్మవారి జన్మ నక్షత్రం సందర్భంగా సరస్వతీ అవతారం, మూలపూజ.ది 30-09-2025 దుర్గాష్టమి,దుర్గ హెూమం.ది 01-10-2025 మహర్నవమి, విశేష పూజలు.ది.02-10-2025 విజయదశమి, విశేష అభిషేకాలు,అర్చనలు నిర్వహించబడతాయి అని ఆలయ అర్చకులు శ్రీరామ్ శర్మ తెలిపారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించి అమ్మ కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆదిత్య అధినేతల కుటుంబ సభ్యులతో ఆదిత్య సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు. .




Printed by Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at and published at DOOR NO. 19-4-378, S T V NAGAR, NEAR OLD TVS SHOW ROOM, OPPOSITE TIRUPATHI (URBAN) editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY .PRGINo APTEL/25/A2316,,. Cell : 9502116677